ఆంధ్రపత్రికా వారి
కలిపపాలు
3 సీరియల్స్ వుంటాయి
4 కథలదాకా వుంటాయి
ఇవిగాక వనితలకు కావల్సిన
అన్ని రకాల శీర్షికలూ
ప్రత్యేకం వంటలు క్రీడలు
సంఘజీవితంలో మహిళల పాత్ర
ఒకటేమిటి? అన్ని వయసుల స్త్రీలకు
కావాల్సిన అందం ఆనందం కాలక్షేపం
కలువబాల మీకు అందిస్తుంది!
నవమనోహర పక్షపత్రిక

ANDHRA PATRIKA
Regd No H/HD 231
ఉదయం

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD & VIJAYAWADA

బాలరంజని
పిల్లల సచిత్ర మాస పత్రిక
వినోదాత్మక కథలు
సీరియల్సు విజ్ఞాన నిధి
వివిధ శీర్షికలు, ప్రతి
పేజీలో రంగుల బొమ్మలు
పిల్లలను పెద్దలనురంజింప
చేసే బాలరంజని
తప్పక చదవండి

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

సంపుటం: 76 సంచిక: 309 | హైదరాబాదు శనివారం 10-2-90 | పుటలు: 8 వెల: 1-30 పైసలు (విజయవాడ్వారా సర్కార్తి పది పైసలు అదనం)

1365కోట్లతో రాష్ట్ర ప్రణాళిక ఖరారు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:

1990-91 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రణాళికకు పెట్టుబడి రూ. 1365 కోట్లు వుండాలని నిర్ణయించారు. 1989-90 సంవత్సరంతో పోలిస్తే ఇది 65 కోట్లు ఎక్కువ.

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణ హెగ్డే, ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డిల మధ్య శుక్రవారం ఇక్కడ జరిగిన సమావేశంలో ఈ మేరకు ఒక ఒప్పందం కుదిరింది.

ప్రాధాన్యతారంగాలు, అభివృద్ధిపథకాల విషయంలో కేంద్రంలోని క్రొత్తప్రభుత్వం అనుసరించే వ్యూహానికి అనుగుణంగా 8వ ప్రణాళిక పీఠికను రూపొందించినట్లు శ్రీ హెగ్డే తన పరిచయప్రసంగంలో తెలియచేశారు.

ఎనిమిదవ ప్రణాళిక ఈ ఏడాదినుంచే మొదలవుతుంది. అన్ని రాష్ట్రాలకు వార్షిక ప్రణాళిక పెట్టుబడులనుకూడా నిర్ణయించే పని మొదలయిందని శ్రీ హెగ్డే చెప్పారు. ఉపాధి కల్పనకు వీటిలో ఎక్కువ ప్రాధాన్యతనిచ్చినట్లు, ప్రజల కనీసావసరాలకుకూడా తగిన ప్రాముఖ్యతనిచ్చినట్లు ఆయన వివరించారు.

ప్రణాళిక రూపకల్పనలోనూ, ఆచరణలోనూ ప్రజలుకూడా తమ వంతు పాత్ర నిర్వహించడానికి వీలుగా పంచాయత్‌రాజ్ వ్యవస్థను పటిష్ఠంచేయాల్సిన అవసరం వుందని ఆయన తెలియచేశారు.

నీటిపారుదల, విద్యుచ్ఛక్తి రంగాలలో ఆంధ్రప్రదేశ్ కృషిని ఆయన మెచ్చుకున్నారు.

తూర్పుకనుమలుకూడా

రాష్ట్రంలో పలు అభివృద్ధిపథకాలు సజావుగా అమలుజరుగుతున్నాయని శ్రీ చెన్నారెడ్డి చెప్పారు. స్వయం ఉపాధి పథకాలుకూడా శ్రీ రెడ్డి ప్రముఖంగా ప్రస్తావించారు.

పశ్చిమకనుమలను అభివృద్ధిచేసినట్లుగానే తూర్పుకనుమలనుకూడా అభివృద్ధిపరచాలని ఆయన సూచించారు.

మన్యాలపైకన్ను

తీవ్రవాద కార్యకలాపాలు ఎక్కువగా ఉండే ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికికూడా ఈ సమావేశం చర్చించింది. రాష్ట్రం ఈ దిశగా ప్రారంభించిన కృషిని కొనసాగించాలన్న అభిప్రాయంతో శ్రీ హెగ్డే ఏకీభవించారు.

ఈ ప్రాంతాల అభివృద్ధికి రూ. 45 కోట్లు కేటాయించారు.

ఈ సమావేశానికి ప్రణాళికాసంఘం సభ్యులతోపాటు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళికశాఖ మంత్రి శ్రీ కె. రోశయ్యకూడా హాజరయ్యారు.

చేనేత కార్మికుల పరిస్థితి మెరుగుదల, మైనర్ ఇరిగేషన్ పథకాలు, నిరక్షరాస్యత నిర్మూలనవంటి విషయాలలో తీసుకురావలసిన చర్యలనుకూడా ఈ సమావేశం చర్చించింది.

కాగ్ పరిశీలనకు బోఫోర్స్ ఫైళ్ళు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:

బోఫోర్స్ తుపాకుల ఒప్పందానికి సంబంధించి వివరాలుగల వివిధ ఫైళ్లను పునఃపరిశీలన నిమిత్తం కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌కు తిరిగిసమర్పించవలసిందిగా ప్రధాని శ్రీ వి.పి. సింగ్ రక్షణమంత్రిత్వశాఖను శుక్రవారం ఆదేశించారు. రక్షణమంత్రి హోదాలో శ్రీ వి.పి. సింగ్ ఈ ఆదేశం జారీచేసినట్లు అధికారప్రతినిధి ఒకరు చెప్పారు.

సమీక్షకోసం సిఎజి(కాగ్)ఈ ఫైళ్ళను 1989 సెప్టెంబర్‌లో ఫైళ్ళు పంపవలసిందిగా కోరిందని అధికారప్రతినిధి వివరించారు.

సి.ఎ.జి. ఫైళ్లను ఒకసారి పరిశీలించిందని, దాని ఆధారంగానే పార్లమెంట్‌లో నివేదిక సమర్పించడం జరిగిందని గతప్రభుత్వం చెప్పించింది. అందువల్ల సిఎజి అభ్యర్థనను మన్నించనవసరంలేదని ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికార ప్రతినిధి వివరించారు.

కేసు విషయాన్నిబట్టి పరిస్థితిని సమీక్షించాలంటూ శ్రీ వి.పి. సింగ్ మంత్రిత్వశాఖ నిర్ణయాన్ని మార్చివేశారు. ఒక ప్రత్యేక కేసుగా భావించి సి.ఎ.జి. అభ్యర్థిస్తే ఫైళ్ళను కాగ్‌కు చూపించాలని ఆయన అభిప్రాయపడ్డారు.

70మంది శ్రీలంకతమిళులమృతి

మద్రాసు ఫిబ్రవరి 9:

తమిళ తీవ్రవాద బృందం ఒకటి చేసిన దాడివల్ల 70 మంది శ్రీలంక తమిళులు సముద్రంలో మునిగి చనిపోయివుంటారని అనుమానిస్తున్నారు. తంజావూరు జిల్లా కేదారణ్యం తీరంవద్ద గురువారం రాత్రి ఈ దుర్ఘటన జరిగినట్లు తెలుస్తోంది.

155 మంది శరణార్థులతో బయలుదేరిన పడవలపై ప్రత్యర్థులని అనుమానించి తమిళ తీవ్రవాద బృందాలు కాల్పు జరిపాయని భావిస్తున్నారు.

రామాలయ నిర్మాణం వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:

విశ్వహిందూపరిషత్ అయోధ్యలో రామదేవాలయ నిర్మాణ కార్యక్రమాన్ని నాలుగునెలలపాటు వాయిదా వేసింది. విశ్వహిందూపరిషత్ 11 మంది సభ్యుల తొన్నత స్థాయి నిర్ణాయక సంఘం శుక్రవారం జరిపిన ప్రత్యేకసమావేశంలో ఈ మేరకు ఒకనిర్ణయం తీసుకొంది.

కార్యాచరణ సంఘం ఫిబ్రవరి 15న తిరిగి అయోధ్యలో సమావేశమవుతుంది. ఈ నెల 14 న దేవాలయ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించదలచిన పరిషత్ ప్రధాని శ్రీ వి.పి. సింగ్ అభ్యర్థన మేరకు దానిని వాయిదా వేసింది.

నిర్ణయం వెనుక రాజకీయ ఉద్దేశ్యాలేవీ లేవంటూ సమావేశంలో కాశ్మీర్ సమస్యకాని, ఎన్నికల విషయంకాని చోటు చేసుకోలేదని చెప్పారు.

అయోధ్యలో రామాలయ నిర్మాణం తమ తుదిలక్ష్యమనీ, దానిసాధించకపోతే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని పరిషత్ నాయకత్వం పేర్కొంది.

రామజన్మభూమి-బాబరీమసీద్ వివాదం చర్చలద్వారా మాత్రమే పరిష్కరించడం సాధ్యమని మాజీరాష్ట్రపతి శ్రీ జ్ఞాని జైల్ సింగ్ అన్నారు. హజరత్ అలీ బోధనలపై ఢిల్లీలో ఏర్పాటుచేసిన ఒకఅంతర్జాతీయ సదస్సులో శుక్రవారం అధ్యక్ష ప్రసంగం చేస్తూ దేశంలో మతసామరస్యం పెంచడానికి కృషిచేయాలని శ్రీ జైల్‌సింగ్ మతనాయకులను కోరారు.

విశ్వహిందూపరిషత్ నాయకులు, రామజన్మభూమి ముక్తి యజ్ఞసమితి సభ్యులు కలసి ఈ నిర్ణయం తీసుకొన్నారు.

రామజన్మభూమి- బాబరీమసీదు వివాదానికి నాలుగునెలల లోపులో పరిష్కారం కనుగొనవచ్చని ప్రధాని శ్రీ వి.పి. సింగ్ పోటీని అంగీకరించి ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పార్లమెంటు సభ్యుడు శ్రీ మహంత్ అవైద్యనాథ్ విక్కట్టించిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

క్రొత్తప్రభుత్వానికి తగినంత సమయం ఇచ్చి సమస్య పరిష్కారానికి అవకాశమివ్వవలసినట్లు ఆయన చెప్పారు.

విశ్వహిందూపరిషత్ తీసుకొన్న ఈ నిర్ణయం ఎంతో ఉపశమనం కలిగించిందని పలువురు చెప్పారు. 14న రామాలయ నిర్మాణం ప్రారంభించాలన్న నిర్ణయానికే పరిషత్ కట్టుబడివుంటే మత పరమైన అల్లర్లు చెలరేగి ఉండేవని అభిప్రాయపడ్డారు.

సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం సరైన మార్గంలో పయనిస్తే దానికి మరింత సమయమిస్తామని విశ్వహిందూ పరిషత్ ప్రధానకార్యదర్శి శ్రీ అశోక్ సింఘాల్ చెప్పారు. అఖిల పార్టీల ప్రతినిధి బృందంకాక కేవలం ప్రభుత్వం, సంఘం మాత్రమే సంబంధిత పక్షాలను కలుసుకొని తీసుకోవలసిన చర్యలను సూచించాలని ఆయన అన్నారు. ఈ

సగానికి సగం ఆయుధకోత

మాస్కో, ఫిబ్రవరి 9:

కీలక నిర్వహణకు ఆయుధాలను యాభై శాతం తగ్గించే ఒప్పందాన్ని ఖరారు చెయ్యటానికే ఈ ఏడాది అధికప్రాముఖ్యతనివ్వాలని అమెరికా, రష్యాలు నిర్ణయించుకున్నాయి.

అమెరికా విదేశాంగమంత్రి జేమ్స్ బెకర్, రష్యా విదేశాంగమంత్రి ఎడ్వర్డ్ షెవర్డ్‌నాడ్జేలు గురువారం- నాడిక్కడ జరిపిన సమావేశంలో ఈ మేరకు అమెరికా-రష్యా ఒప్పందాన్ని రూపొందించాలని నిర్ణయించుకున్నట్లు సోవియట్ విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపారు.

సోవియట్ వార్తాసంస్థ టాస్ ఈ విషయాన్ని తెలియచేస్తూ, గోర్బచెవ్, బుష్‌లు మాల్టాలో జరిపిన సంభాషణల్లో వెల్లడైన ఏకాభిప్రాయాలనే ఈ సమావేశంలోకూడా రెండు దేశాలు వ్యక్తం చేసినట్టు పేర్కొంది. సాంప్రదాయ, అణు, రసాయనిక ఆయుధాలపై ఒప్పందాలను కుదుర్చుకునే అంశాన్ని పరిశీలించాలని గోర్బచెవ్, బుష్‌లు మాల్టాలో సూచించారని. ఈ రెండు దేశాలమధ్య ఇంకా విరాభిప్రాయం మిగిలివుందని అంశాలపై జేమ్స్ బెకర్ ప్రత్యేక ప్రతిపాదనలను ఈ సమావేశం ముందుంచారు.

అయితే ఇవన్నీ కేవలం సాంకేతిక ప్రతిపాదనలేనని, జూన్‌లో జరగనున్న రష్యా-అమెరికా శిఖరాగ్ర సమావేశానికి చట్టపరంగా ఒప్పందానికి తుదిరూపం ఇవ్వటానికి రెండు దేశాలు సమన్వయంతో వ్యవహరించాలని రష్యా ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు.

సారాసీసాయణంపై సమగ్రనివేదిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 9:

ఎక్సైజ్ కాంట్రాక్టర్ పురుషోత్తం నుంచి లంచం తీసుకొని గత ప్రభుత్వ హయాంలో సారాసీసాల యూనిట్ల స్థాపనకు నిర్ణయం తీసుకొన్నారని వచ్చిన ఆరోపణలపై తగిన చర్యకోసం ముఖ్యమంత్రికి నివేదిక సమర్పిస్తామని ఎక్సైజ్ మంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం తెలిపారు.

ఈ యూనిట్లను స్థాపించడంవల్ల రాష్ట్రప్రభుత్వంపై ఎక్కువ భారం పడిందని మంగళవారంనాడు ఆయన విలేఖరులతో చెప్పారు. ముద్రాస్‌కు చెందిన ఈ కాంట్రాక్టర్‌నుంచి డబ్బు తీసుకొని సారా సీసాల యూనిట్లను పెట్టలోకున్నారని ఆ విషయంలో జాగ్రత్తగా వుండాలని అప్పట్లో ఎక్సైజ్ మంత్రిగా వున్న తనను, ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఉన్న శ్రీ ఉపేంద్ర ముందుగా హెచ్చరించారని ఆయన తెలిపారు.

"డ్రైనేజి బోర్డు అధ్యక్షపదవికి రాజీనామా చేసినందుకు నీపై కక్షతో వున్నారు. సారాసీసాల యూనిట్ల వ్యవహారంలో ఇరికించేందుకు ప్రయత్నిస్తారు" జాగ్రత్తగా వుండాలని శ్రీ ఉపేంద్ర తమతో అన్నారని పలుప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన చెప్పారు.

సారాసీసాల యూనిట్ల నిర్ణయాన్ని శ్రీ ఎన్.టి.రామారావు స్వయంగా తీసుకొని వాటిని ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించాలని ప్రతిపాదన చేశారని శ్రీ ఉపేంద్ర ముందుగా చెప్పినందువల్ల తాను ఆ ప్రతిపాదనను వ్యతిరేకించి ప్రభుత్వం నడపాలని చెప్పానని మంత్రి వివరించారు.

1984 పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఈ డబ్బు చేతులు మారిందని శ్రీ ఉపేంద్ర తనతో చెప్పారని ఆయన తెలిపారు. ప్రభుత్వమే ఈ యూనిట్లను నడుపుతున్నందువల్ల శ్రీ పురుషోత్తంకు లాభం కలుగలేదుకదా అని విలేఖరులు అనగా, పురుషోత్తంకు సహాయంచేయాలనే యి[illegible]న నిర్ణయం తీసుకున్నారని, దానివల్ల ప్రభుత్వంపై భారం పడిందని శ్రీ పద్మనాభం చెప్పారు. 1989-90లో వచ్చే మార్కిట్లల్లా రాష్ట్రానికి 637 కోట్ల రూపాయల ఆదాయం

(మిగతా 2 వ పేజీలో)

యోధుడు మల్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 9:

పి.సి.సి. అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ మల్లు అనంతరాములు ఆకస్మికంగా మృతి చెందడంపట్ల శుక్రవారం నాడు జరిగిన కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. కాంగ్రెస్ పార్టీకి శ్రీమల్లు పెట్టనికోటగా నిలిచారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పటిష్ఠతకు అహర్నిశలు కృషి చేసిన శ్రీ మల్లు అకాలమరణం సంస్థకు తీరనిలోటని సమావేశం నివాళులు అర్పించింది.

1980 లో పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైన శ్రీ మల్లు అతికొద్దికాలంలోనే జాతీయస్థాయికి చేరుకొని ఎన్నో పదవులు నిర్వహించి వాటికి న్యాయం చేకూర్చారని సమావేశంలో పలువురు వక్తలు అన్నారు. పి.సి.సి. ఉపాధ్యక్షుడు శ్రీ కోట పున్నయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పి.సి.సి. అధ్యక్షులు వచ్చేవారం గాంధి భవన్‌లోని ప్రకాశంహాలులో శ్రీ మల్లు సంతాపసభ జరపాలని నిర్ణయించారు.

రెడ్డివచ్చాడు: ఆటమళ్ళీ మొదటికొచ్చినట్లుంది

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 9:

జంట నగరాలకు మంచి నీరు అందించే విషయమై గత ప్రభుత్వం నిర్ణయాలను, ప్రణాళికలను కాదని చెన్నారెడ్డి ప్రభుత్వం మళ్ళీ పేరొక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయాలనుకోవటం "రెడ్డొచ్చే మొదలాట" అన్న సామెతను గుర్తుచేస్తోందని శాసనసభ్యుడు, బి.జె.పి. నగర అధ్యక్షుడు శ్రీ బద్దం బాల్‌రెడ్డి అన్నారు.

గత ప్రభుత్వం కృష్ణానది నీటిని జంట నగరాలకు సరఫరా చేయాలని నిర్ణయించి, అందుకుగాను మూడు విడతల కార్యక్రమాన్ని రూపొందించిందని, చెన్నారెడ్డి అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం నిర్ణయించిన కార్యక్రమంలోని మొదటి దశ పనులను పూర్తి చేస్తామని ఒప్పుకొన్నారనీ, ఇప్పుడు మళ్ళీ నిపుణుల సంఘాన్ని నియమించటం వల్ల ప్రజలకు నీరు ఇప్పట్లో అందదని శ్రీ బాల్‌రెడ్డి విలేఖరుల సమావేశంలో అన్నారు.

మెజారిటీ శాసన సభ్యులు గోదావరి నీటినే కోరుతున్నా, తాము మాత్రం సకాలంలో ప్రజలకు నీరు అందే ఉద్దేశ్యంతో కృష్ణానది నీటినే కోరుతున్నామని ఆయన అన్నారు. జంట నగరాలకు 16 టి.ఎమ్.సి.ల నీరు అవసరమౌతుందనీ, ఈ విషయమై ఈ నెల 12 న ఒక మెమోరాండం ప్రభుత్వానికి సమర్పిస్తామని, అందులో అన్ని విషయాలు సవివరంగా పేర్కొంటామనీ ఆయన అన్నారు.

పైతులకు 18 గంటలు చెయ్యాల్సిన విద్యుత్ సరఫరాను 14 గంటలుకూడా సరిగ్గా ఇవ్వలేక పోతున్నారని, ఆయన అన్నారు.

గవర్నర్లకేసులో ప్రభుత్వానికి నోటీసులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:

వివిధరాష్ట్రాల గవర్నర్లను, లెఫ్టినెంట్ గవర్నర్లను రాజీనామా చేయవలసిందిగా కోరుతూరాష్ట్రపతి జారీచేసిన కమ్యూనికేషన్‌ను సవాల్‌చేస్తూ దాఖలైన రిట్‌పిటిషన్ ఆధారంగా కేంద్రప్రభుత్వానికి, రాష్ట్రపతి కార్యదర్శికి, అటార్నీ జనరల్‌కు సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసులు జారీచేసింది.

ప్రజాప్రయోజనాల వివాదం క్రింద రంజిత్ ధామస్ అనే న్యాయవాది దాఖలుచేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎ.ఎం. అహ్మద్, ఫాతిమా బీబీ ఈ నోటీసులు జారీచేశారు.

రాష్ట్రపతికి నోటీసు జారీచేస్తూ దానిని అభ్యర్థనా పత్రంగా పంపాలని కోర్టు సూచించింది. నోటీసులకు మూడు వారాలలోగా బదులుతివ్వాలని అంటూ దీనికివున్న ప్రాధాన్యత కారణంగా దీనిని కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందుంచాలని పేర్కొంది.

'ఆంధ్రా గోర్బచెవ్' ప్రవచనం

సామ్యవాదానికి స్వేచ్ఛే ఊపిరి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 9:

స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం లేకుండా సామ్యవాదానికి మనుగడలేదని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు స్పష్టం చేశారు.

ఆయన శుక్రవారం ఇక్కడ "మీట్ ది ప్రెస్" కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఏడేవాదాలకు ఇక తావులేదని అన్నారు. తూర్పుఐరోపా దేశాల పరిణామాలపై ఆయన సుమారు గంటన్నరసేపు దీర్ఘోపన్యాసం ఇస్తూ రానున్నది ఇక మంచి కాలమేనని అన్నారు.

పత్రికా స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం లేకుండా సామ్యవాదాన్ని ఇంకా ముందుకు తీసుకువెళ్లడం సాధ్యంకాదని శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

సంస్కరణల అమలులో గోర్బచెవ్ విఫలయి సాధించి తీరుతారన్న గట్టి విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. సామ్యవాదదేశాలలో పత్రికాస్వేచ్ఛవుండి ఉంటె పరిస్థితి మరోరకంగా ఉండేదని ఆయన అన్నారు. ఇప్పటి పరిణామాలను చాలాకాలం క్రితమే గమనించగలిగామని ఆయన చెప్పారు. అయితే పార్టీలోమాత్రం దర్పసాగుతూనే ఉండేదని, సామ్యవాద వ్యవస్థలోనూ కొన్నిబలహీనతలు ఉన్నాయని ఆయన అన్నారు.

తిరోగమనమనేది లేదని, సామ్యవాదం ముందుకే నడుస్తుందని, పెట్టుబడిదారీ వ్యవస్థకు ఆస్కారం ఉండదని శ్రీ రాజేశ్వరరావు చెప్పారు. ప్రజాస్వామ్యం ఈ దేశంలో వేళ్లూనుకుపోయిందని, ఇక దేవుడు వచ్చినా సరే పాపిజాన్ని ప్రవేశపెట్టలేడని ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నారు.



ప్రతిఅంశాన్ని జాతీయం చేయటం, ప్రభుత్వరంగంలో ఉండాలనుకోవటం సరికాదని, పరిమితమైన అంశాలను ప్రైవేట్ యాజమాన్యాలపరం చేయడం సమర్థనీయకమని శ్రీ రాజేశ్వరరావు నొక్కి

(మిగతా 2 వ పేజీలో)

చెన్నాదే బాధ్యత!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 9:

శాసనసభకు ఎన్నికలు జరిగినప్పటి నుంచి ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి కక్షసాధింపు చర్యలను అవలంభిస్తూ తన భర్తను వేధింపులకు గురిచేస్తున్నారని, తన భర్త ప్రాణానికి ఏమి హాని జరిగినా అందుకు బాధ్యత ముఖ్యమంత్రి మహేంద్రవలసి వుంటుందని తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా చేవెళ్ల శాసనసభ్యుడు శ్రీ పి.ఇంద్రారెడ్డి భార్య శ్రీమతి సుజిత హెచ్చరించారు.

ఇంద్రారెడ్డిభార్య హెచ్చరిక

శుక్రవారంనాడు ఆమె పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ గత రెండు నెలల నుండి కాంగ్రెస్(ఐ) ప్రభుత్వం తమ కుటుంబసభ్యులను మానసికంగా వేధిస్తున్నదని అన్నారు.

గత ఎన్నికల సందర్భంలో తన భర్త ఎన్నికల ప్రచారంలో వుండగా తన భర్తకు ప్రభుత్వం కల్పించిన సెక్యూరిటీ సిబ్బంది తన భర్తపైదాడికి వస్తున్నవారిపై కాల్పులు జరపగా ఆ కేసులో తన భర్తను పోలీసులు ఇరికించారని, కోర్టు తన భర్తకు బెయిల్ ఇచ్చి తరువాత రద్దుచేసిన అనంతరం తన భర్త కనిపించడంలేదని, గత మూడురోజులనుండి సి.ఐ.సి.ఐ.డి అధికారులు తన ఇంటికి వచ్చి వేధింపు చర్యలకు గురిచేస్తున్నారని ఆమె తెలిపారు.

నిన్నా మొన్న సి.ఐ.సి.ఐ.డి కి చెందిన

(మిగతా 2 వ పేజీలో)

కోనేరు ఫైళ్ళను సభముందుంచండి!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 9:

గృహనిర్మాణ, మున్సిపల్ పరిపాలన శాఖా మంత్రి శ్రీ కోనేరు రంగారావుకు 33 ఫైళ్లలో కోటిరూపాయలు ముడుపులు ముట్టాయని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ చేసిన సవాలు మంత్రి శ్రీ రంగారావు చేసిన ప్రతిసవాళ్ళ విషయంలో వాస్తవాలు ప్రజలకు తెలియడానికి ఇందుకు సంబంధించిన ఫైళ్ళను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా శాసనసభ స్పీకర్ ముందుంచాలని తెలుగుదేశం పార్టీనాయకులు డిమాండ్ చేశారు.

శాసనసభలో తెలుగుదేశం పార్టీ ఉపనాయకుడు శ్రీ ఎం. రఘుమారెడ్డి, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు, మాజీమంత్రులు శ్రీ వై. రామకృష్ణుడు, శ్రీ జి. రాజశంగాడ్ శుక్రవారం నాడు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ఈ 33 ఫైళ్ళు స్పీకర్ సమక్షంలో ఉందినట్లయితే శాసనసభలో వివిధ పార్టీల నాయకులు పరిశీలించడానికి అవకాశం ఉంటుందని ఆ తరువాత శాసనసభలో కూడా పెట్టాలని అన్నారు.

ఈ 33ఫైళ్ళు సహకార గృహనిర్మాణ సంఘాలకు చెందినవా, లేక వ్యక్తులకు సంబంధించినవా లేక గ్రూపులకు సంబంధించినవా లేక భూపరిమితి ఎత్తివేతకు సంబంధించినవా అనే విషయాన్ని వివరించవలసిన బాధ్యత మంత్రిపై ఉన్నదని వారు అన్నారు.

ఈ ఫైళ్ళ విషయంలో ప్రజలలోగల అనుమానాలను అపోహలను నివృత్తి చేయడానికి స్పీకర్ సమక్షంలో అన్నిపార్టీల నాయకులు చర్చించినట్లయితే వాస్తవాలు బయటపడతాయని వారు అన్నారు.

గృహనిర్మాణశాఖామంత్రి ఈ ఫైళ్ళ విషయంలో ఇచ్చిన వివరణ స్పష్టంగా లేదని వారు అన్నారు.

ముఖ్యమంత్రినుంచి నిర్దిష్టమైన అధికారాలు ఇవ్వకుండా గృహనిర్మాణశాఖా మంత్రి ఈ ఫైళ్ళపై ఎందుకు సంతకాలు పెట్టవలసి వచ్చిందని వారు ప్రశ్నించారు.

ఈ ఫైళ్ళు అలస్యం జరిగితే తారుమారు అయ్యేప్రమాదం ఉన్నదృష్ట్యా వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పీకర్‌కు పంపించాలని వారు డిమాండ్ చేసారు.

మంత్రి శ్రీ కోనేరు రంగారావు మాట మినహాయించుకునే మున్సిపల్ గృహనిర్మాణశాఖ కార్యదర్శి శ్రీ అర్జునరావును ముఖ్యమంత్రితో చెప్పించి బదిలీచేయించారని వారు ఆరోపించారు. రాష్ట్ర గవర్నర్‌గా రాజీనామాచేసిన శ్రీమతి కుముద్‌బెన్ జోషి హడావుడిగా రెండు ఆర్డినెన్సులపై సంతకాలు చేయడం రాజ్యాంగ విరుద్ధమనివారు అన్నారు.

కొత్తగా గవర్నర్ రాష్ట్రానికి వచ్చిన ప్పుడు ఆ ఆర్డినెన్సులను రాష్ట్రప్రభుత్వం అయినచే సంతకాలు తీసుకుని ఉండవచ్చుకదా ఎందుకంత తొందర కొత్త ప్రభుత్వానికి వచ్చిందని వారు ప్రశ్నించారు.

(మిగతా 2 వ పేజీలో)

ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక



కథలు: భూతం, మనిషిలోని మనసు, అన్యాయమూ! దిందాబాద్!, నాగరం (కథల కాణాచి కథ).
సీరియల్ నవలలు: ప్రయాగరామకృష్ణ-ద్రౌపది చల్లా సుబ్రహ్మణ్యం-లవ్‌గేమ్, శాతవాహన-వజ్రసంకల్పం, మన్నెం శారద-సూపర్‌హీరో, బల్లాదేవి-శత్రు సంహారం.
ఆత్మీయం ప్రత్యేకం: బి.ఆర్. ఛోప్రాతో ఇంటర్వ్యూ. ఉషారెక్కించే 'ఉషా'.
ఓహో వివాహం!, గడియారాల గమ్మత్తులు.

16-2-'90 సంచిక

'లిమ్కా' చెస్ డ్రా

(ఆంధ్రపత్రిక క్రీడా ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 9:

నగరంలో జరుగుతున్న రెండవ లిమ్కా భారత లిమ్కాచెస్ ఛాంపియన్‌షిప్‌పోటీలు శుక్రవారంనాడు అత్యంత ఉత్కంఠభరితంగా ఇరిగాయి.

ఆరవరౌండ్ పోటీలలో నేడు 10వ ర్యాంకు క్రీడాకారులు సి.ఎస్. ఉన్ని, ఒకటవ ర్యాంక్ ఆటగాడు డి.వి. ప్రసాద్‌తో అద్భుతమైన గేమ్ ప్రదర్శించి పోటీని డ్రా చేయగలిగాడు. ఎక్ దశలో ఉన్నికి విజయావకాశాలు కలి నప్పటికీ ప్రసాద్ చురుకైన ఆటవల ప్రదర్శించి ఎత్తులను విత్తువేయడంతో ఆట డ్రాగా ముగిసింది. ఉన్ని పక్కన సీనియర్ డిఫెన్స్ పద్ధతిని ప్రదర్శించాడు.

ఆసియా ఛాంపియన్ ఆటవమా అడియంకర్‌తో జాతీయ మాజీ ఛాంపియన్ తమిళనాడుకు చెందిన వి శరవణన్ అతిక్కించి ఆట ప్రదర్శించాడు. చివరిదైనదగ్గ జరుగుతున్నపోటీ వాయిదా పడింది. శరవణన్‌తో ఆటవమా అడియంకర్ కనుక గెలుపొందితే డి.ఎ.ప్రసాద్, సి.ఎస్ ఉన్నితోపాటు మొదటి శ్రేణికి చేరుకుంటుంది

మరోపోటీలో అడుక్కుడైన కొంతారాం కుర్రవాడైన రతిన్‌కుమార్‌పై సులభంగా విజయం సాధించాడు

ఆంధ్రప్రదేశ్ మొదటి ర్యాంక్ ఆటగాడు పి.ఎస్ రావ్‌నాథ్ పోటీ 40 వ ఎత్తులో కీలకమైన సమయంలో పెద్దత్త పడేయడంతో హెచ్.ఎ ఖాన్ చేతిలో పరాజయం పాలయ్యాడు మరో ఏ.పి. ఆటగాడు ఎం వై రాజుకూడా జి. శ్రీధర్ చేతిలో ఓటమిని చవిచూశాడు

స్టేట్ బ్యాంక్ సమాచార కమ్యూనికేషన్ సంస్థ ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 9:

నగరంలోని ఎంజారాహిల్స్‌లో ఏర్పాటుచేసిన స్టేట్ బ్యాంక్ సమాచార, కమ్యూనికేషన్ మేనేజ్‌మెంట్ సంస్థకు చైర్మన్ స్టేట్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎ ఎల్ ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ ఎల్ మంగళవారం సాయంత్రం ప్రారంభించబడుతున్న ఈ సంస్థ ఈ తరహా స్టాండర్డ్ పరిశ్రమలోనే మొట్టమొదటిది.

రష్యా,ఇరాన్ సరిహద్దు ఘర్షణల్లో ఒకరిమృతి

న్యూయార్క్, ఫిబ్రవరి 9:

సోవియట్, ఇరాన్ సరిహద్దు ప్రాంతంలో మంగళవారం సోవియట్లు, ఇరానీయుల మధ్య జరిగిన కాల్పుల్లో ఒక వ్యక్తి మరణించినట్టు ప్రభుత్వ వార్తాపత్రిక ఇజ్‌వెస్తియా తెలియజేసింది

సరిహద్దు ప్రాంతంలో జె.జి.బి. (రష్యా గుడవాశాఖ) స్టేట్ సెక్యూరిటీ మేజర్ జనరల్ లిక్ ఈ విషయాన్ని తెలియజేస్తూ దాదాపు 200మంది ఇరానీయ సైన్యం అక్రమంగా సరిహద్దు దాటుతోందని చెప్పారు

ఉద్యోగాలను క్రమబద్ధంచేయమని కోరుతూ శుక్రవారంనాడు సెక్రటేరియట్ వద్దకు ప్రదర్శన నిర్వహించిన పార్ట్ టైమ్ లెక్చరర్లు

'ఆంధ్రా గోర్బచెవ్' ప్రవచనం

(1వ పేజీ తరువాయి)

వారు.

మార్క్సిజం అనేది మార్గదర్శకమేగాని పిడివాదంకాదని, మహాయుగాలు దివ్యదృష్టితో అన్నీ చూడగలుగుతారన్నట్లు "మార్క్సిజం దుర్బిణి" తో అన్నీ చూడగలమని అనుకుంటూ వచ్చినట్టు శ్రీ రాజేశ్వరరావు వ్యాఖ్యానించారు.

ఇకముందు వచ్చేది నిజమైన స్వేచ్ఛా యుతమైన సామ్యవాదమని ఆయన పేర్కొన్నారు. సామ్యవాదంలో అవ లక్షణాలు పోవాలంటే స్వేచ్ఛ తప్పదని ఆయన స్పష్టం చేశారు.

పత్రికల తీరు గురించి మాట్లాడుతూ, ఇంగ్లీష్ పత్రికలు "చప్పగా" ఉంటున్నాయని, తెలుగుపత్రికలు రంగుల్లో కనపడ్తూ వస్తున్నవని ఆయన వ్యాఖ్యానించారు.

బి.జె.పి.కి హెచ్చరిక

భారతరాజకీయాలపై అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ రెండు భిన్నమైన దృక్పథాలుగల పక్షాలు ఫ్రంట్ ప్రభుత్వాన్ని చేరోవైపులలాగుతున్నాయని అన్నారు. బి. జె.పి. పొరపాట్లుచేయదని అనుకుంటున్నామనీ, పొరపాట్లు చేస్తే ఆ పార్టీకి వచ్చిమంచినీళ్లుకూడ పుట్టవని శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

దేశంలో 80 శతాం హిందూ జనాభా ఉండగా, ఆ పార్టీకి వచ్చినవి 11 శాతం ఓట్లు మాత్రమేనని, హిందువులందరి తరఫున గుత్తాధికారం తీసుకున్నామనుకుంటే అది సాధ్యంకాదని, 10 శాతం జనాభా "సెక్యులరిజం"కు అనుకూలంగా ఉందని ఆయన అన్నారు. దైనందిన సమస్యలపై పార్టీలమధ్య రాజీవుంటుందని ఆయన చెప్పారు. కేంద్రంలో ఫ్రంట్ ప్రభుత్వం కొనసాగాలనే బి.జె.పి. కోరుకుంటున్నదని, వివిదసమస్యలపై ఆ పార్టీలోనూ భేదాభిప్రాయాలు ఉన్నాయని ఆయన అన్నారు.

కాశ్మీర్, పంజాబ్, అయోధ్య ప్రధానమైన సమస్యలనీ, వీటి పరిష్కారంమీదనే ప్రభుత్వం మనుగడ ఆధారపడివుందని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రజాస్వామ్య సాంప్రదాయాలను కాపాడేవారిని వామపక్షాలు సమర్థిస్తాయని శ్రీ రాజేశ్వరరావు హామీ ఇచ్చారు. వి.పి. సింగ్ తెలివైనవారని, రాజీవ్ మాదిరి తెలివి తక్కువగా కిందపడబోరని ఆయన అన్నారు.

కాశ్మీర్‌లో ఫరూక్ ప్రభుత్వాన్ని తొలగించడం, జగ్‌మోహన్‌ను గవర్నర్‌గా నియమించడమూ, ఈ రెండు పొరపాట్లేనని శ్రీ రాజేశ్వరరావు విమర్శించారు.

సిమ్లా ఒప్పందం ప్రాతిపదికపై ద్వైపాక్షిక చర్చలద్వారానే సమస్యలు పరిష్కారంకావాలని ఆయన అన్నారు. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కొనసాగవలసిందేనని ఆయన స్పష్టం చేశారు. పంజాబ్‌కు అటువంటి ప్రతిపత్తి అవసరంలేదని, 42 శాతం హిందువులువున్న ఆ రాష్ట్రం పరిస్థితి వేరని శ్రీ రాజేశ్వరరావ్ చెప్పారు.

ఆక్రమిత కాశ్మీర్ తిరిగివస్తుందని, రావాలని చేసే వాదనల విషయం అలావుంచి, మిగిలిన కాశ్మీర్‌ను కాపాడుకుంటే చాలని ఆయన అన్నారు.

కమ్యూనిస్ట్‌పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యానికి కొదవలేదని, అయితే ఇంకా పెరగడంకూడా అవసరమేనని అన్నారు. మార్చి చివరలో జరిగే జాతీయసమితి సమావేశాలలో ఈ వ్యవహారాలు చర్చకు వస్తాయని శ్రీ రాజేశ్వరరావు తెలిపారు. సభకు శ్రీ సుబ్బారావు అధ్యక్షత వహించారు.

సారాసీసాయణం

(1వ పేజీ తరువాయి)

లభిస్తుందన్న మంత్రి చెప్పారు. ఇందుల్లో సారాయివల్ల రు.470 కోట్లు, కల్లువల్ల రు.39 కోట్ల 54 లక్షలు, బీర్‌వల్ల రు.30 కోట్లు, దేశంలో తయారుచేసే విదేశీ సారాయివల్ల రు.80 కోట్లు ఆదాయంగా లభిస్తుందని ఆయన చెప్పారు.

సారాయి దుకాణాలు ప్రస్తుత సంవత్సరంలో 16,423 వున్నాయని చెప్పారు. గీత పారిశ్రామిక సంఘాలు 5,757 కాగా గీసేవాడికే చెట్టు పథకంక్రింద పనిచేస్తున్న సంఘాలు 4,440 అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 88-89లో 10 కోట్ల 67 లక్షల లీటర్ల సారాయి, 4 కోట్ల 62 లక్షల లీటర్ల బీరు, కోటి 55 లక్షల లీటర్లు దేశంలో తయారైన విదేశీ మద్యాన్ని సేవించారని ఆయన వివరించారు. 1105 బార్లు, 4610 బ్రాందీషాపులు వున్నాయని, ఎక్సైజ్ ఆదాయంలో దేశంలో మనరాష్ట్రం ప్రథమ స్థానంలో వుందని చెప్పారు. ప్రభుత్వానికి రావలసిన ఎక్సైజ్ బకాయిలు మొత్తం రు.41 కోట్ల 65 లక్షల వరకు వుందని ఆయన తెలిపారు. కృష్ణా జిల్లాలోతప్ప మిగతా అన్ని జిల్లాల్లో సారా సీసాల యూనిట్లు పని చేస్తున్నాయని ఆయన చెప్పారు.

కె.ఇ.కృష్ణమూర్తికి సంబంధంలేదు

కర్నూలు ఎట్టణంలో పోలీసులు ఇటీవల కల్తీకల్లు పట్టుకున్న సంఘటనతో మాజీ మంత్రి శ్రీ కె.ఇ.కృష్ణమూర్తికిగాని, ఆయన బంధువులకుగాని ఎటువంటి సంబంధంలేదని శ్రీ పద్మనాభం తెలిపారు. ప్రభుత్వం రికార్డులు ప్రకారమే తాను ఈ సంగతి చెబుతున్నానని, ఈ విషయంలో జిల్లా ఎస్.పి శ్రీ దినేశ్‌రెడ్డి చెప్పింది పొరపాటనని విలేఖరుల ప్రశ్నలకు బదులుగా ఆయన చెప్పారు. 1989-90లో కర్నూలు పట్టణం కల్లు దుకాణాలను వేలంచేస్తే కాంచన పుల్లన్న, పి.బాలయ్య, కె.ఇ.పాండురంగడు, కె.శేఖర్‌గౌడ్, ఎం.రాజన్న పాటపాడి తీసుకున్నారని, శ్రీ కె.ఇ. కృష్ణమూర్తికిగానీ, ఆయన తండ్రికిగానీ దీనితో సంబంధంలేదని ఆయన చెప్పారు.

వాస్తవానికి గత ప్రభుత్వ హయాంలో ఈ దుకాణాలు శ్రీ కె.ఇ.కిగానీ, వారి బంధువులకుగానీ దక్కకూడదనే కీలక సమయాన్ని ఉదయం 11 గంటలకు నిర్ణయించికూడా 9 గంటలకే జరిపారని మంత్రి తెలిపారు. కల్తీకల్లు బాధ్యతలైసెన్సుదారులదని, వారిపై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

కడప, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలలో రైస్‌మిల్లర్లు కేంద్రం నిర్ణయించిన దరకు ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదనే పిర్యాదులు వస్తున్నాయని, అటువంటి చోట్లలో ఎఫ్.సి.ఐ కొనుగోలుకు సిద్ధంగా వుందని ఆయన చెప్పారు.

హైదరాబాద్‌లోమాత్రం కరెంటుంటే చాలా!!!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 9:

రోజులో విద్యుదుత్పత్తికాదనే రోశయ్యగారి వ్యాఖ్యతో తానూ ఏకీభవిస్తున్నానని, అయితే రాష్ట్రంలోని 12 జిల్లాలలో ప్రస్తుత పరిస్థితి గమనించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని రాష్ట్ర భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ వెంకయ్య నాయుడు అన్నారు ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జనవరి, ఫిబ్రవరి నెలలలో పరిస్థితి ఇలా వుంటే, రానున్న మార్చి, ఏప్రిల్ నెలలలో రైతుల పరిస్థితి ఘోరంగా ఉంటుందనీ, ప్రభుత్వం జంట నగరాలపై దృష్టి కేంద్రీకరించి, గ్రామాలనూ, వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయటం క్షమించరాదనీ ఆయన అన్నారు పట్టణాలలో విద్యుత్ సరఫరా రోజంతా ఉండటంలేదు కొన్నిగ్రామాలలో ఎనిమిది, రెండుకోసారికూడా విద్యుత్ సరఫరాకావటంలేదని ఆయన తెలిపారు.

ప్రభుత్వం చెప్పినంతకాలంపాటు కరెంటు సప్లై చేస్తే చాలనీ, అయితే మధ్య మధ్య అంతరాయం జరుగుతున్నందువల్ల రైతులు చాలా నష్టపోతున్నారనీ ఆయన తెలిపారు. అన్ని రాజకీయపక్షాలతో ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖమంత్రి చర్చించి నిర్ణయాలను తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రజలు సబ్‌సిడీ సప్లిపై దాడిచేయటం ప్రభుత్వపైసల్యానికి విదర్శనమనీ, చిత్తూరులో రైతులు బస్సులను తగులబెట్టటాన్ని శాంతిభద్రతల సమస్యగా భావించరాదని, వారిపై కేసులు పెట్టారాదనీ శ్రీ వెంకయ్య నాయుడు కోరారు.

కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే బాగుచేయించాలనీ, దీనికై ప్రత్యేక ఫండు ఏర్పాటుచేయాలనీ డిమాండ్ చేస్తూ ఆయన 'ఇది రాజకీయసమస్యకాదు ప్రజాసమస్య' అన్నారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో చాలాభాగం ఎండిపోయిందనీ, గతనవంబర్‌లో నెల్లూరు వరదతాకిడికికూడా గురైందనీ, అరవైవేల ఎకరాల ప్రత్తిపంట, నలభైవేల ఎకరాల వరిపంట నష్టమైందనీ ఆయన అన్నారు. గతప్రభుత్వం అమలుచేసిన 'సన్‌క్రాప్ కాంపెన్'ను అమలుచేస్తే బాగుంటుందని ప్రజలు భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేగాక భావుల్లోనూ, గుంటలలోనూ బోర్‌లు వేయడానికి ప్రభుత్వం సహకరించేయాలని ఆయన అన్నారు.

ఈ నెల 22 నుండి పొగాకు వేలం జరుగుతున్న దృష్ట్యా వేలంపాటలో కోజాలు తరబడి కాకుండా వెంటవెంటనే పూర్తి చేయాలనీ, అప్పుడే రైతులకు నష్టంకలగదనీ ఆయన అన్నారు. వ్యాపారులు ధర తగ్గించాలని రైతులకు మాయమాటలు చెప్పే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వమే వంట దిగుబడికి ముందు అవసరాన్నిబట్టి తగినధరను నిర్ణయించాలని ఆయన కోరారు.

బి.జె.పి., విశ్వహిందూపరిషత్‌లు దేశంలో మతతత్వాన్ని పెంచుతున్నాయని శ్రీ చంద్ర రాజేశ్వరరావు విమర్శించటాన్ని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్, కమ్యూనిస్టులే 370 ఆర్టికల్ ని సమర్థించి మైనారిటీ సంతృప్తీకరణ విధానాన్ని అవలంబిస్తున్నాయని ఆయన అన్నారు. అలాగే రామజన్మభూమి విషయంలోకూడా హిందువులకు మందిరాన్ని అప్పగించాలన్నదే తమనిర్ణయమనీ; కోర్టుతీర్పును గౌరవిస్తామనీ ఆయన అన్నారు. రాష్ట్రంలో నక్సలైట్ల సమస్య మరింత తీవ్రమైందనీ ఆయన గతకొన్నిరోజులుగా జరిగిన సంఘటనలను గుర్తుచేస్తూ అన్నారు.

మనసుకు ప్రశాంతి నాట్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 9:

నటరాజ నికేతన్ సాంస్కృతిక సంస్థ వడకొండవ వార్షికోత్సవాలు గురువారం సాయంత్రం చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో ఘనంగా జరిగాయి. సభాసామ్రాట్ శ్రీ కె.వి.భాస్కరరావు, శ్రీ నైవేద్యశర్మ ముఖ్యఅతిథులుగా, శ్రీ నటరాజారామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కుమారి పద్మ

ప్రతినిత్యం రకరకాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న మనసుకు ఒక ప్రశాంత వాతావరణాన్ని కావాలని కోరుకునే మన జీవన పరిస్థితులకు సరియైన మందు నృత్యం, గానం, సంగీతం వంటి కళలేనని శ్రీ భాస్కరరావు ఈ సందర్భంగా అన్నారు. ప్రతి తల్లీ, తండ్రీ అందరూ తమ పిల్లలను ఈ విషయంలో ప్రోత్సహించాలని,విద్యార్థులకు చదువుతోపాటు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు కూడా ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.

అంతకుముందు నటరాజనికేతన్ ఆధ్వర్యంలో శ్రీమతి లక్ష్మీమోహన్ శిక్షణలో నృత్యం అభ్యసిస్తున్న చిన్నారులు, శ్రీ అరవిందో ఆశ్రమ్‌కు చెందిన శ్రీమతి నందితాచటర్జీ బెంగాలీ మూలానికి అనువాదమైన తపస్య నృత్యనాటిక ప్రదర్శించారు.

ఇంద్రలోకంలో వర్తకుడిగా వున్న సౌరసేనుడు అహంకార గర్వితుడై శాపవశాన భూలోకాన 'శిల్పిగా జన్మించి అసంతృప్తుడై బ్రతుకుతూ చిత్రలేఖ అనే నాట్యగత్తె సాహచర్యం వల్ల శృంగార, హాస్యకరుణాది నవరసానుభూతిని అనుభవించి, అన్ని కళలకు సారమైన రసరాజు పరమేశ్వరుడేనని గ్రహించి, పరిపూర్ణుడై మోక్షాన్ని పొందుతాడు.

ఈ నాటికలో పాత్రధారులందరూ తమ తమ అవధానననుసరించి చక్కగా నటించారు. నవరసాలు ఒక్కొక్కటిగా శిల్పికి అనుభూతిని కలించే సన్నివేశం హృద్యంగావుంది. శృంగారరస పాత్రధారి కుమారి పద్మ నటన, నర్తనం, హావభావ ప్రదర్శన ప్రశంసార్హంగా వుంది.

శ్రీమతి లక్ష్మీమోహన్ నట్టువాంగం, శ్రీమతి లక్ష్మీకృష్ణ, కుమారి మణి, శ్రీమతి సీతారమణీలు గాత్రం, దుర్గాకుమార్ మృదంగం నిర్వహించారు.

అనంతరం వీరు ప్రదర్శించిన అభినవ జనార్దనం కూడా మనోహరంగా సాగింది.

హడ్కో రుణానికి పూచీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 9:

బెంగుళూరు లోని హడ్కో సంస్థ రాష్ట్ర వైద్యఆరోగ్య హౌసింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు మంజూరుచేసిన 263.23 లక్షల రూపాయల రుణంకు రాష్ట్రప్రభుత్వం పూచీ ఇస్తున్నట్లు ప్రకటించింది. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వెలువడ్డ ప్రకటనలో మంజూరైన రుణం మొత్తంలో సిబ్బందికి 279 క్వార్టర్ల నిర్మాణంతోపాటు రాష్ట్రంలో 43 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల భవనాలు నిర్మించనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆ వార్తలో నిజంలేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 9:

ఉస్మానియా యూనివర్సిటీం వైస్ ఛాన్సలర్ శ్రీ నవనీతరావు హబ్సిగూడ ప్రాంతంలోని 290 సర్వేనంబర్‌గల వివాదాస్పదమైన భూమిలో జరిగిన ఒక భవన శంకుస్థాపనకు హాజరైనట్లు ప్రొఫెసర్ యాదగిరిరెడ్డి పత్రికలవారితో చెప్పినట్లు వచ్చిన వార్తలను విశ్వవిద్యాలయ పౌర సంబంధ అధికారి శ్రీ ఆర్.సూర్యనారాయణరెడ్డి ఖండించారు. శ్రీ నవనీతరావు ఆ భూమిలో పాదమైనా మోపలేదని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రొఫెసర్ యాదగిరిరెడ్డి చేసిన తప్పుడు ప్రకటనను విశ్వవిద్యాలయం తీవ్రంగా గర్హిస్తున్నదని ఆ ప్రకటనలో వివరించారు. యూనివర్సిటీపై బురద చల్లాలనే దురుద్దేశంతోనే ఆ ప్రకటన చేశారని ఆయన పేర్కొన్నారు.

'పర్యావరణ కాలుష్యం'పై నగరంలో చర్చాగోష్ఠి

హైదరాబాదు, ఫిబ్రవరి 9:

వారిత్రాత్మకమయిన నగరం హైదరాబాదుకు పర్యావరణ కలుష్యసమస్య తీవ్ర మవుతున్నందున బషీర్‌బాగ్‌లోని పోస్టుగ్రాడ్యుయేటు కళాశాలలో పెద్దఎత్తున ఒక చర్చా గోష్ఠిని 10వ తేదీఉదయం 10 గం. నుంచి సాయంత్రం 5గం. వరకు నిర్వహిస్తున్నారు.

"హైదరాబాదు: 400-2000 సం. నాటికి పర్యావరణ పరిస్థితి" అనే అంశంపై యీ చర్చాగోష్ఠి జరుగుతున్నది. కాలుష్యవ్యతిరేకం పౌరమండలి, డక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ సంయుక్తాధ్వర్యంలో యిది జరుగుతుంది. సుమారు 100 మంది పర్యావరణ విషయాల ప్రవీణులు జీడిమెట్ల, పటాంచెరు ప్రాంతాలరైతులు యింకా పలువురు న్యాయవాదులు, విద్యావేత్తలు, ప్రముఖులు పాల్గొంటారు. కొన్ని ముఖ్యమయిన సిఫార్సులను యీ గోష్ఠిలో చేస్తారు.

శ్రీ నరేంద్రలూథర్ యీ గోష్ఠికి ప్రారంభం చేస్తారు.

అర్చక కాంగ్రెస్ మహాసభలు

హైదరాబాదు, ఫిబ్రవరి: 9

ఆంధ్రప్రదేశ్ అర్చక కాంగ్రెస్ మహాసభలు హైదరాబాదులో ఆంధ్రప్రాంతీయ పరిషత్ భవనమునందు ఫిబ్రవరి 12వతేదీ ఉదయం 10గం.కు శ్రీ నత్తైనవల్లి వేదయ్యశాస్త్రి అధ్యక్షతన జరుగుతాయని రాష్ట్ర అర్చక కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీ బి. రామాచార్యులు ఒక పత్రికాప్రకటనలో తెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ యం. చెన్నారెడ్డి, దేవాదాయ శాఖామాత్యులు శ్రీ యం. రవీంద్రనాథ్ చౌదరి, అర్థికశాఖామాత్యులు శ్రీ రోశయ్య ఎండోమెంట్స్ కమిషనర్ శ్రీ ఆర్. పార్థసారథి, పలువురు శాసనసభ్యులు, ప్రముఖన్యాయవాదులు విచ్చేస్తారని శ్రీ రామాచార్యులు తెలియజేశారు.

హోటల్ కార్మికులకనీస వేతనాలతక్షణసవరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 9:

హోటల్ నాగార్జున సిబ్బంది సంఘం సమావేశం ఇటీవల శ్రీ ఎస్.కె.జమాల్ అధ్యక్షతన జరిగింది. హోటల్ కార్మికుల సమస్యలు చర్చించారు. కనీస వేతనాలు వెంటనే సవరించాలని, కనీస వేతనాల సలహామండలికి ఐ.ఎ.ఎస్. అధికారిని నియమించాలని జంటనగరాలకు అదనంగా సహాయ కార్మిక కమీషనర్‌ను నియమించాలని కోరుతూ తీర్మానాలు ఆమోదించారు.

కార్మికశాఖలో ఖాళీలు భర్తీ చేయాలని, జూబిలీహిల్స్, కృష్ణనగర్, యూసఫ్‌గూడా, గాయత్రిహిల్స్ పరిసరప్రాంతాలకు కలిపి విడిగా ఒక ఇ.ఎస్.ఐ అనుపత్రి ఏర్పాటు చేయాలని అర్థించారు.

జూనియరు లెక్చరర్ల వేతనాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 9:

జూనియరు కళాశాలల్లో పనిచేసే గ్రేడు-1 జూనియరు లెక్చరర్ల వేతన స్కేలు డిగ్రీ కళాశాలల లెక్చరర్ల స్కేలుతో సమానంగా వుండేటట్లు నిర్ణయించాలని శ్రీ కర్నాటిలింగయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 1982 ఫిబ్రవరి 15 జి.వో ప్రకారం అమలు జరిపి జూనియరు అధ్యాపకుల అసంతృప్తిని తొలగించాలని సూచించారు.

సి.ఐ.ఎ ఏజెంట్లకు మళ్ళీ స్వేచ్ఛ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:

తమ కార్యకలాపాలను తిరిగి ప్రారంభించారని మాజీ హోంమంత్రి శ్రీ బూటాసింగ్ ఆరోపించారు. గతంలోవారిని దేశం వదలివెళ్ళవలసిందిగా ఆదేశించినట్లుగా కూడా ఆయన తెలిపారు.

గతంలో భారతదేశంలో రాయబారులుగా పనిచేసిన ఆరుగురు అమెరికన్లు శ్రీ వి.పి.సింగ్ అధికారంలోకి రాగానే ఆయనను కలుసుకున్నారని శ్రీ బూటా అన్నారు. వివాదాస్పదమైన ఫెయిర్ ఫాక్స్ గూఢచారి సంస్థ అధిపతి మైకేల్ హెర్స్మన్ జనవరి 3వ వారంలో ఢిల్లీ వచ్చారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. జనవరి 23న ఈ వార్త పత్రికలలో వచ్చింది. దేశంలో గూఢచారి కార్యకలాపాల పునర్వ్యవస్థీకరణపై సలహాతీసుకునేందుకు శ్రీ వి.పి.సింగ్ ఆయనను ఆహ్వానించారని శ్రీ బూటా సింగ్ ఆరోపించారు.

విదేశీదూరక ద్రవ్య చట్టాలను ఉల్లంఘించారన్న ఆరోపణపై కొందరిపై ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ సభ్యులపై విచారణ జరిపేందుకు అప్పటి ఆర్థిక మంత్రి శ్రీ వి.పి.సింగ్ ఫెయిర్‌ఫాక్స్‌ను నియమించడంలో వివాదం తలెత్తింది.

ఆ సమయంలో హెర్స్మన్ సి.ఐ.ఏ ఏజంటనని అనుమానాలు వ్యక్తమయ్యాయి. దేశ భద్రతా సంబంధ పత్రాల పరిశీలన హెర్స్మన్‌వంటి వ్యక్తుల చేతుల్లో పెట్టినందుకు శ్రీ వి.పి.సింగ్ పార్టీసహచరులు తీవ్ర విమర్శలకు గురయ్యారని శ్రీ బూటాసింగ్ చెప్పారు.

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ప్రకటించిన "దాపరికాలులేని ప్రభుత్వం"ను ప్రస్తావిస్తూ, ఎన్నో ఏళ్ళుగా పటిష్టవంతంగా పనిచేస్తున్న గూఢచారి వ్యవస్థకు భంగం కలిగిస్తారా అని ఆయన ప్రశ్నించారు. దీనివల్ల భద్రతకు ప్రమాదమని ఆయన అన్నారు.

అసలు దాపరికాలులేని ప్రభుత్వం అంటే ఏమిటి? పరిశోధన, విశ్లేషణల విభాగం(రా) వివేదికలను వారికి సంబంధించిన పత్రికలో ప్రచురించటమూ అని ఆయన ప్రశ్నించారు. అన్ని అంశాలలోనూ దాపరికం అనేది ఉండకూడదు.

"బోఫోర్స్ గురించి గగ్గోలు పెట్టారు. ఇందులో రాజీవ్‌గాంధీ పాత్రలేదని నేను అధికారంగా చెప్పగలను. అయితే ఆయన సహచరుల సంగతి నాకు తెలియదు" అని శ్రీ బూటాసింగ్ చెప్పారు. అయితే అప్పుడు శ్రీ వి.పి.సింగ్ సహచరుల గురించి కూడా తనకు తెలియదని ఆయన అన్నారు.

"ఎవరిమీదనయినా ఆధారాలతో కేసు వుంటే, తెహ్ తుపాకుల కేసులో అరుణ్ నెహ్రూపైననే వుంది" అని ఆయన చెప్పారు.

హోంమంత్రిగా తాను పైళ్ళను పరిశీలించానని, తుపాకుల ఎంపికలో నిపుణుల అభిప్రాయాలు సంప్రదించలేదని ఆయన చెప్పారు. ఆయుధాలు కొనేముందు నిబంధనల ప్రకారం క్షణ విభాగ అధికారులను సంప్రదించాలని, ఈ కేసులో పోలీస్ డైరెక్టర్ జనరల్‌ను మాత్రమే సంప్రదించారని ఆయన తెలిపారు. డి.జి.పి ఎంపికలో మంచి నిపుణులు అయి వుంటారు. అయితే ఆయన వీటి పనితీరును చెప్పగల 'జడ్జి' కావాలనీ లేదు-అని శ్రీ సింగ్ అన్నారు.

ధరలో చాలా వ్యత్యాసాలున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇదే తుపాకిని అమెరికాకు సగంధరకు (129 డాలర్లకు) అమ్మగా, మనం 342 డాలర్లకు కొన్నాం. మనకు 22,000 తుపాకులు అవసరంకాగా, 55,000 కొన్నారు. మొదటి, రెండవ విడుదల తుపాకులు పరిశీలనలోనే పనిచేయలేదు. మూడవ విడత తుపాకులు మాత్రమే పనిచేశాయి అని శ్రీ బూటాసింగ్ పేర్కొన్నారు.

"కొనుగోలుకోసం అరుణ్ నెహ్రూ చేతి వ్రాతతో ఆర్డర్లు వెళ్ళాయి". ఇందులో అరుణ్ నెహ్రూ హస్తం వుందనడానికి ఇదే సాక్ష్యం అని ఆయన చెప్పారు.

వ్యవసాయకార్మికుల శ్రేయస్సుకు బిల్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఫిబ్రవరి 9:

వచ్చే పార్లమెంటు సమావేశాల్లో దేశంలోని వ్యవసాయ కార్మికులకు ప్రయోజనం చేకూర్చే ఒక బిల్లును ప్రవేశపెట్టేందుకు ప్రధానమంత్రి శ్రీ వి.పి.సింగ్‌తోపాటు కేంద్ర కార్మికమంత్రి అంగీకరించారని అఖిలభారత వ్యవసాయకార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీ గుజ్జుల యలమందారెడ్డి తెలిపారు. ఆయన నేడిక్కడ జరిగిన విలేఖరుల సమావేశంలో ప్రసంగించారు.

తమ సంఘం ప్రతినిధి బృందం ఇటీవల ప్రధానిని కలసి బిల్లును ప్రవేశపెట్టమని కోరగా, వెంటనే బిల్లును ప్రవేశపెడుతామని ప్రధాని హామీ ఇస్తూ, బిల్లు ప్రవేశపెట్టడానికి తగిన చర్యలు తీసుకోవల్సిందిగా కేంద్ర కార్మిక మంత్రిని ఆదేశించారని, ఆ తరువాత తమ ప్రతినిధి బృందం కేంద్రకార్మిక మంత్రిని కలసి ఒక సమూనా బిల్లును సమర్పించిందని శ్రీ రెడ్డి వివరించారు. ఈ బిల్లులో వ్యవసాయ కార్మిక సంఘానికి రేడ్‌యూనియన్ గుర్తింపు ఇవ్వడంతోపాటు కార్మికులకు ఉపాధిహామీ, వృద్ధాప్యపింఛను, స్త్రీ, పురుషులకు సమానవేతనాలు, వైద్య సదుపాయం కల్పించడంతోపాటు వ్యవసాయ కార్మికులకోసం ప్రత్యేక కార్మిక శాఖను కూడా ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ బిల్లును తయారుచేశామని, ఈ బిల్లు అరవైఆరు పేజీలతో వుందని ఆయన వివరించారు.

ఆరు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న బిల్లుకు మద్దతు తెలుపవలసిందిగా దేశవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించినట్లు శ్రీ యలమంద తెలిపారు.

ఈ కార్యక్రమంలో సి.పి.ఐ, సి.పి.ఎం, ఆల్.ఎస్.పి, ఫార్వర్డ్‌బ్లాక్, జనతాదల్, కాంగ్రెస్(ఎస్) పార్టీలకు అనుబంధంగా వున్న వ్యవసాయ కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయని, మార్చి 19న కొత్త ఢిల్లీలో ఒక ప్రతినిధుల మహాసభను కూడా ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు.

భూసంస్కరణల చట

పెరుమాళ్‌తో 'శాంతి' దళం మిలాఖత్!

కొలంబో, ఫిబ్రవరి 9: శ్రీలంక ఈశాన్యరాష్ట్ర ముఖ్యమంత్రి ఎ వరదరాజ పెరుమాళ్ అక్రమ భారతపర్యటనలకు తోడ్పడుతున్న భారత శాంతిపరిరక్షక దళంను శ్రీలంక విదేశాంగమంత్రి రంజన్ విజేరత్నే విమర్శించారు.

ఇందుకే భారత శాంతిపరిరక్షక దళం, వారి సహసంఘాలు ఇపిఆర్‌ఎల్‌ఎఫ్, తమిళ జాతీయ మండలి ఈ దేశ సార్వభౌమాధికారానికి భంగకరంగా ఉన్నాయని లక్ష్యపెడుతున్నారని విమర్శిస్తున్నారని అయన అన్నారు.

పెరుమాళ్ 26 రోజుల భారత పర్యటనపై వ్యాఖ్యానిస్తూ, పర్యటన చివరిలో ఇపిఆర్‌ఎల్‌ఎఫ్ నాయకుడొకరు ఈశాన్యరాష్ట్రానికి తిరిగివచ్చాడని అయన అన్నారు.

"ఐపికెఎఫ్ భారతపాత్రికేయులను వారి సొంతదిలా ఈ దేశానికి తీసుకొస్తున్నది. అందుకే వాళ్ళని వెళ్ళిపొమ్మంటున్నాము" అని విజేరత్నే విమర్శించారు.

"ఐపికెఎఫ్ హెలికాప్టర్లలో పెరుమాళ్ రాకపోకలు సాగించారు. కష్టమ్స్, ఇతర తనిఖీలకు అస్కారం ఇవ్వకుండా ఆయన ఈ రవాణాలను అతిక్రమించారు. ఆయన బంగారం, మాదకద్రవ్యాలు, ఆయుధాలు, కరెన్సీ తెచ్చినా ఆశ్చర్యపోనవసరంలేదు" అని ఆయన అన్నారు.

పెరుమాళ్‌ను అరెస్టుచేస్తారా అన్నప్రశ్నకు సమాధానంగా అరెస్టు చేయాలనుకుంటే చేస్తామని ఆయన చెప్పారు.

"ఆయన ఇష్టం వచ్చినట్లుగా రావడానికి, పోవడానికి వీల్లేదు" అని విజేరత్నే అన్నారు. ఆయన ఒక శ్రీలంక పౌరుడిగా ప్రవర్తించాలి అని ఆయన కోరారు. ఆయనంతగా భారత్‌ను కోరుకుంటే వెళ్ళి భారతదేశంలోనే ఉండాలి. ఈ దేశంలో ఉంటూ రెండుదేశాలతో ఎలా సంబంధాలు పెట్టుకుంటారు?" అని విజేరత్నే అన్నారు.

ఈశాన్య రాష్ట్రంలో సమన్వయ అధికారాల బదలాయింపుకాదని, శాంతి, భద్రతల పరిరక్షణ అని తమిళ జాతీయ మండలి తనకు చెప్పినట్లు అయన పేర్కొన్నారు.

సంజీవయ్య అంతటినేత మల్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 9: రాష్ట్రంలోనేకాకుండా దేశంలోకూడా కాంగ్రెస్(ఐ) పార్టీ అభివృద్ధికోసం ఎంతో సేవచేసిన శ్రీ మల్లు అనంతరాములు మన మధ్యలేకుండాపోవడం చాలాదురదృష్టకరమని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి తన విచారాన్ని వ్యక్తపర్చారు.

పి.సి.సి. అధ్యక్షునిగా రాష్ట్రంలో జిల్లాలవారిగా పర్యటించి కాంగ్రెస్(ఐ) పార్టీని పటిష్టంచేందుకు కృషిచేస్తున్న సమయంలో ఆయన మరణించడం దురదృష్టకరమని శ్రీ చెన్నారెడ్డి గద్గదస్వరంతో అన్నారు.

అంత్యక్రియలు అనంతరం అక్కడ చేరిన ప్రజలనుద్దేశించి కేంద్రమాజీమంత్రి శ్రీ బూటాసింగ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మాజీముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తర్వాత అంతటి నాయకుడు శ్రీ మల్లు అని ఆయన దేశభక్తిని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో పుట్టినప్పటికి జాతీయస్థాయిలో నాయకునిగా ఎదిగిన వ్యక్తి శ్రీ మల్లు అని ఆయన సేవలను కొనియాడారు. మాజీ కేంద్రమంత్రి శ్రీ పి.వి. నర్సింహారావు మాట్లాడుతూ శ్రీ మల్లు అనంతరాములు కాంగ్రెస్(ఐ) పార్టీలో ఎంతో సమర్థవంతంగా పనిచేసిన వ్యక్తి అని ఇలాంటి యువకుడు ఉత్సాహవంతుడు సమర్థవంతుడు తొందరగా మరణించడం మన దురదృష్టకరమని ఆయన అన్నారు.

రాష్ట్రంలోనేకాకుండా ఢిల్లీలోకూడా ఎ.ఐ.సి.సి.లో ఎనలేని సేవలుచేసిన వ్యక్తి శ్రీ మల్లు అని అలాంటి వ్యక్తి ఇకమనకులేకంటే చెప్పేందుకు మాటలురావడంలేదని ఆయన అన్నారు. శ్రీ మల్లు ఎంత సమర్థవంతంగా పనిచేశారంటే ఒక్కసంవత్సరంలోనే ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శిగా ఆయన సామర్థ్యాన్ని అందరు ఒప్పుకున్నారని, అలాంటి వ్యక్తి దేశానికి ఎంతోసేవచేస్తారని ఆశించే సమయంలో ఆయన హఠాన్మరణం మనలను దిగ్భ్రాంతిపర్చిందని ఆయన అన్నారు.

శ్రీ మల్లు అనంతరాములు చూపించిన దేశభక్తి, ఉత్సాహం సామర్థ్యాన్ని అలవర్చుకుని కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనకు ఆదర్శప్రాయంగా నిలవాలని ఆయన కార్యకర్తలను కోరారు.

'లిమ్కా' ఛెస్ ఛాంపియన్‌షిప్

ఐదవరౌండ్‌లో అనుపమవిజయం

(ఆంధ్రపత్రిక క్రీడాప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 9: నగరంలోని ద్వారకాహోటల్‌లో జరుగుతున్న రెండవ "లిమ్కా అఖిల భారత ఛెస్ ఛాంపియన్‌షిప్" పోటీలలో మొదటి ర్యాంక్ అటుగాళ్ళు డి.వి. ప్రసాద్, వాసంతి-ఉన్ని, అనుపమ అభయంకర్‌లు కీలకమైన ఐదవ రౌండ్‌పోటీలో విజయం సాధించారు.

పి.డి.ఎస్. గిరినాథ్, వి. శరవణన్, సి.ఎస్. ఉన్ని, జి. శ్రీకాంత్, వి. రవిచంద్రన్, మహ్మద్‌హుసన్, సి.ఎస్. భారతి, ఎం.వై. రాజులు కూడా తమ తమ పోటీలలో విజయం సాధించారు.

మొదటిర్యాంక్ అటుగాడు డి.వి. ప్రసాద్, కిరణ్ పండిట్‌రావ్‌పై సిసిలియన్ పద్ధతిలో అద్భుతంగా ఆడి విజయం పొందగా, ఆసియా ఛెస్ రాణి అనుపమ అభయంకర్ డి. గణేశ్‌పై కేవలం 39 ఎత్తులలో విజయం సాధించింది.

కాగా తమిళనాడుయువ ఆటగాడు టి.ఎన్. పరమేశ్వరన్ సి.ఎస్. ఉన్నిపై చక్కటిడి మిడిల్ గేమ్ ఎత్రదర్శించి సిసిలియన్ పద్ధతిలో సులభ విజయం సాధించాడు.

కాగా ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్ ర్యాంక్ ఆటగాడు పి.డి.ఎస్. గిరినాథ్ జి. విజయకుమార్‌పై, వి. శరవణన్ ఆర్. నాగేందర్‌పై, వి. రవిచంద్రన్ పి. సాంబమూర్తిపై, సి.ఎస్. భారతి సలీం మహమ్మద్‌పై, ఎం.వై. రాజు డి. వల్లభాచార్యులపై విజయం సాధించారు.

పోతారెడ్డిపేటవద్ద ఎక్స్‌ప్రెస్‌బస్సులను ఆపాలి!

సిద్దిపేట, ఫిబ్రవరి 9: (నవవార్త) సంగారెడ్డి, జహీరాబాద్‌డిపోల ఎక్స్‌ప్రెస్ బస్సులను పోతారెడ్డిపేట గ్రామం వద్ద ఆపాలని కోరుతూ ఆ గ్రామ సర్పంచ్ శ్రీ సాయిగౌడ్ నాయకత్వాన ప్రజలు గత మంగళవారం ఉదయం ఎక్స్‌ప్రెస్ బస్సులను నిలిపివేశారు. ధర్మాజీపేటవద్ద ఇటీవల జరిగిన ఘోరమైన లారీ ప్రమాదంలో మృతిచెందిన 14 మంది కూడా ఈ గ్రామానికి చెందినవారే. మృతుల కుటుంబాలను పరామర్శించడానికి వచ్చిన మంత్రి శ్రీమతి గీతారెడ్డి, ఇక్కడ ఎక్స్‌ప్రెస్ బస్సులను ఆపేటానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయినా, ఆ హామీ నెరవేరక పోవటంతో గ్రామస్థులు బస్సులను ఆపి ఆందోళన చేపట్టారు.

సిద్దిపేట డి.ఎస్.పి వచ్చి ఎక్స్‌ప్రెస్ బస్సులను నిలపటానికి కృషి చేయగలనని లిఖితపూర్వకంగా హామీ ఇవ్వటంతో వీరు తమ ఆందోళనను విరమించారు.

యుద్ధభయంలేదు

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 9: కాశ్మీర్ వివాదంకారణంగా భారత్-పాక్‌ల మధ్య యుద్ధం చెలరేగుతుందని తాను భావించడంలేదని పాకిస్తాన్ సైనికదళాల సంయుక్త సంఘం అధ్యక్షుడు ఎడ్మిరల్ ఇఫ్తెఖార్ సిరోహి చెప్పారు. అయితే పాకిస్తాన్ మాత్రం ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉందని షార్‌కోట్‌లో విలేకర్లతో మాట్లాడుతూ చెప్పారు.

యుద్ధానికివెళ్ళకుండానే ప్రమోజనాలను రక్షించుకోవాలన్నది తమ ఉద్దేశ్యమని ఆయన అన్నారు. పరిస్థితిని తరచు సమీక్షిస్తున్నందున విచారించవలసిన పనిలేదని సిరోహి వివరించారు.

పాకిస్తాన్ నౌకా, వైమానికదళాలు ఎటువంటి సవాల్‌నైనా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్నాయని అయా దళాల అధ్యక్షులు చెప్పారు.

ఉపాధ్యాయఖాళీలను పూరించాలి

నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల నియామకానికి గత సంవత్సరం మే నెలలో నిర్వహించి డి.ఎస్.సి వెయిటింగ్ లిస్టులో వున్న అభ్యర్థులందరికీ ఉద్యోగాలు వెంటనే ఇవ్వవలసిందిగా అభ్యర్థులు కోరుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం తమ ఆశల్ని నిరాశలు చేసిందని, కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైనా వెంటనే తెలుగు, హిందీ పండితులను వ్యాయామ ఉపాధ్యాయులను ఖాళీల్లో నియమించవలసిందిగా జిల్లాలోని అభ్యర్థులు కోరుతున్నారు.

దేవాలయాలకు శంకుస్థాపన

నల్లగొండ జిల్లా ధామరచెర్ల మండలం అడివిదేవులపల్లి గ్రామం సమీపంలోని క్రిష్ణానది ఒడ్డున శిథిలావస్థకు చేరుకున్న దేవాలయాల పునర్నిర్మాణానికి ఇటీవల పలువురు ప్రముఖులు శంకుస్థాపనలు చేశారు. పి.సి.సి సంయుక్త కార్యదర్శి శ్రీ రాగ్యానాయక్ ఆంజనేయస్వామి ఆలయానికి, మిర్యాలగూడ ఎం.పి. శ్రీ బి.ఎన్.రెడ్డి శివాలయానికి, నల్లగొండ ఎం.పి శ్రీ చకిలం శ్రీనివాసరావు చెన్నకేశవస్వామి గోపురనిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చలకుర్తి ఎం.ఎల్.ఎ శ్రీ కుందూరు జానారెడ్డి ప్రసంగిస్తూ, ఆలయాలకు కావలసిన నిధులు ప్రభుత్వం నుంచి సంపాదించగలమని హామీ ఇచ్చారు.

దినఫలం

10-2-1990శనివారం

గంటలపంచాంగం

శ్రీ శుక్లనామ సం. మాఘ మాసం, శు. పాడ్యమి, శనివారం.

1990వ సం. ఫిబ్రవరి 10, శనివారం, శని. బ. పాడ్యమి: రా. 12-46, మఘ: పూర్తి. వర్జ్యం: సా. 6-30 మొదలు 8-09 వరకు.

1990వ సం. ఫిబ్రవరి 11, ఆదివారం, ఆది. బ. విదియ: రా. 1-19, మఘ: ఉ. 6-52. వర్జ్యం: స. 3-17 మొదలు 4-58 వరకు.

మేషం: ఉద్యోగిస్తారా? జాగ్రత్త, దూరప్రాంతాలకు వెళ్లాలనుకొన్నారా? సాగించండి, సాహితీరంగాన పేరుతెచ్చి కోదలచారా? సాగించండి. ముద్రణాయంత్రాంగాన పనిచేయువారికి మేలే.

వృషభం : అభిమానులున్నారు. ఆదాయలోపంలేదు. బంధుమిత్రసమాగమం. ఉద్యోగవృద్ధి, కొందరకు నూతనోద్యోగ ప్రాప్తి, సుఖశాంతులున్నాయి, గ్రహించాలి.

మిధునం : 'గురుగ్రహం' అనుకూలుడుగాడు, వ్యాపార వ్యవహారాలందు ఎంతజాగరూకతతో మెలిగితే, అంత మేలు, అప్పులుంటే వసూలుకాగలవు, గ్రహించండి.

కర్కాటకం : ఆరోగ్యరీత్యా జాగ్రత్తవడండి. 'కేతువు' సామాన్యంగా వదలడు. వ్యాపారలోపంరాదు. విద్యావేత్త అనవాయమున్నది, గ్రహించాలి.

సింహం : అభిమానులున్నారు. ఆదాయవృద్ధి, యత్నకార్యసిద్ధి, కళాసాహితీరంగామనుకూలత, పదిమందిలో గౌవరం, వ్యాపారలోపం.

కన్య: దూరప్రాంతాలకు వెళ్లుటకు కొందరకు అస్కారం. వ్యవహారరీత్యా అనుకూలత, ఇష్టబంధు సమాగమం, గ్రహించాలి.

తుల: శుభదాయకం, ఆప్తమిత్రసమాగమం. భారీ వ్యాపారంచేసేవారికి అనుకూలం. రాజకీయ జీవితమందు అనుకూలత, వృత్తియందు వృద్ధి.

వృశ్చికం : శుభదాయకదినం. ఉత్తమ మిత్రులు చేరుతారు. కృషిలోపం చేయకండి, అనుకూలదాయకదినమే, గ్రహించాలి.

ధనుస్సు: శుభసమయం. ఆదాయమున్నది. కళాసాహిత్యరంగాన మేలున్నది. రచయితలకు, గాయకులకు అనుకూలం, నూతనమిత్రానుకూలం, గ్రహించండి.

మకరం: అభిమానించేవారున్నారు. అప్పులు, సమసిపోవుటకు అస్కారం. వ్యవహారరీత్యా మేలైనదినం. ఇష్టబంధు సమాగమం.

కుంభం: విదేశప్రయాణయోచన కొందరకున్నది. ఆదాయమందు వృద్ధియున్నది. ఇష్టబంధుసమాగమం.

మీనం: రాజకీయరంగాన మేలున్నది. ప్రతిభకు రాణింపు గుర్తింపుగలదు. వ్యవహారరీత్యా అనుకూలత. శుభదాయకదినం, గ్రహించండి.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

సంఘాలు - ఎన్నికలు

పాతసామాన్ల వర్తకుల సంఘం

భాగ్యనగర్ పాతసామాన్ల వర్తకుల సంఘం (బి.ఎం.ఎస్. అనుబంధం) కార్యవర్గం.

సలహాదారులు: బద్దం బాల్‌రెడ్డి సి.వి.ఎల్. నరసింహారావు, అధ్యక్షుడు: బి.జయరామిరెడ్డి, ఉపాధ్యక్షులు: బాలలింగం, బీరయ్య, బాలయ్య, ప్రధానకార్యదర్శి: ఎ.బి. ముత్యాలుగౌడ్, కార్యదర్శులు: ఎ. రామచందర్, యాదగిరి, పి. రామచందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు : యాదగిరి, వెంకటయ్య, ఐలయ్య, కోశాధికారి: నరసింహగౌడ్, కార్యవర్గసభ్యులు: వెంకటేశ్, శ్రీశోక్, లచ్చయ్య, వీరయ్య, కనకయ్య.

బాంకుఉద్యోగుల సాంస్కృతికసంఘం

అనంతపురం పట్టణంలోని బాంకు ఉద్యోగుల సాంస్కృతిక సంఘం కార్యవర్గం:

అధ్యక్షుడు : ఎ.ఎస్.పి. ప్రశాంతకుమార్, ఉపాధ్యక్షుడు : సి.కమలాకర్, కార్యదర్శి :డి.ఎం.దక్షిణామూర్తి, అర్థనైజింగ్ కార్యదర్శి: ఎం.నందగోపాల్, సహాయకార్యదర్శి : డి.కృష్ణమూర్తి, కోశాధికారి : ఎస్.అజయ్‌బాబు, మరో 8 మందిని కార్యవర్గసభ్యులుగా ఎన్నుకొన్నారు.

సిల్వర్‌జూబ్లీక్లబ్

మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి పట్టణంలోని సిల్వర్‌జూబ్లి క్లబ్ నూతన కార్యవర్గం:

అధ్యక్షుడు : జి.రామకృష్ణారావు, ఉపాధ్యక్షుడు : బి.లక్ష్మయ్య, కార్యదర్శి : జె.ముత్యాలప్ప, సంయుక్త కార్యదర్శి : బి.మదన్‌మోహన్, కోశాధికారి : జి.బుచ్చయ్య.

రాష్ట్రయోగసంఘం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యోగ సంఘం కార్యవర్గం:

చైర్మన్: ఎ. సీతారామయ్య, అధ్యక్షుడు: టి.ఎల్.కపాడియా, ఉపాధ్యక్షులు: సురేంద్రలూనియా, డి.ఎన్. రావు, కె.కిషన్‌రావు, దామోదర్‌రెడ్డి, గౌరవ కార్యదర్శి: ప్రవీణ కపాడియా, అర్గనైజింగ్ కార్యదర్శి: సూర్యకాంతటుంకుర్, సంయుక్త కార్యదర్శులు: ఎన్.రవికుమార్, బి.రామచందర్, సి.హెచ్.పోశెట్టి, జస్మత్‌పటేల్, కోశాధికారి: ఎం.నరోత్తమ్, సహాయకోశాధికారి: బ్రిజ్‌భూషణ్‌పురోహిత్.

నూతనకార్యవర్గం

హైదరాబాదు, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ ఉపాధ్యాయేతర సిబ్బంది అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. అధ్యక్షులుగా శ్రీ యస్. కృష్ణమాచార్యులు, ఉపాధ్యక్షుడు శ్రీ యం. చంద్రకాంత్ కార్యదర్శి- జి. పద్మారావు సంయుక్త కార్యదర్శి- శ్రీ యం.మల్లిక్ కోశాధికారి-శ్రీ అన్వర్‌ల ప్యాడ్‌లు ఎన్నికయ్యారు.

హిందీప్రేమీమండలి

హైదరాబాద్ హిందీ ప్రేమీ మండలి కార్యవర్గం:

అధ్యక్షుడు: నవాణుల నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు: బి.వి.వెట్టాలిరామ్, గోదా తిరుమలయ్య, కార్యదర్శి: జి.సీతారామయ్య, సంయుక్త కార్యదర్శులు: కె.చంద్రశేఖర్, కె.భాగ్యవరామ్, కోశాధ్యక్షుడు: కోసరామయ్య, సభ్యులు: సి.హెచ్.లక్ష్మీనారాయణ, వేమూరి కమలాకర్, జి.వెంకటరెడ్డి, జి.మహేశ్వరరావు, ఆర్.రాధాకృష్ణమూర్తి, వి.రామకృష్ణారావు, బి.శ్రీదేవి.

కాలేజి బోధనేతర సిబ్బంది సంఘం

ఆదోని అర్ట్సు, సైన్సు కాలేజి బోధనేతర సిబ్బంది సంఘానికి శ్రీ కె.హెచ్. త్రిస్వామి (ఎక్స్‌అఫీషియో), శ్రీ ఆర్. యం. పి. కాశింసాబ్ (అధ్యక్షులు), శ్రీ యం. చంద్రశేఖరయ్య (కార్యదర్శి), శ్రీ పి. ఓంకారమూర్తి (కోశాధికారి) గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. (కం)

STAFF SELECTION COMMISSION

SHORT NOTICE

RECRUITMENT OF TRANSMISSION EXECUTIVE (GENERAL AND PRODUCTION), 1990

F No 3/12/89-P&P. Staff Selection Commission will hold on **Sunday, the 27th May, 1990,** a combined competitive examination for recruitment to the post of Transmission Executive in various Stations of All India Radio.

PAY SCALE Rs. 1400-2600.

VACANCIES : Approximately 246 vacancies (UR-156, SC-35, ST 36 EXS 16 and PH-3 (Orthopaedically Handicapped only) are likely to be filled in various zones from the results of this examination The posts have All-India-Service Liability. Initial posting will be in the zone in which the centre selected by the candidates is located.

AGE LIMITS 18-30 years as on 1.1.1990. Upper age is relaxable for certain specified categories of persons as per Govt. orders in force Age concession is not admissible to 'Sons and daughters of Ex serviceman and to persons belonging to 'backward classes'

EDUCATIONAL QUALIFICATIONS : Essential Qualifications : Degree of a recognised University or equivalent qualification (ii) A record of Literary or dramatic or debating or musical activities or publications on literary or scientific subjects (iii) Knowledge of the regional language of the zone concerned. **DQ** : (i) Acquaintence with the culture, traditions and literature of the area concerned, and (ii) Knowledge of Indian and International affairs.

NOTE Candidates must have acquired the above educational qualifications as on 1.1.1990.

FEE Rs 28/ (Rupees twenty-eight only). No fee for Scheduled Caste Scheduled Tribe, Ex-servicemen and Physically Handicapped Fee concession is **not** admissible to 'sons and daughters of Ex-servicemen' and to persons belonging to 'backward classes'.

MODE OF PAYMENT : Fee can be paid in the form of Central Recruitment Fee Stamps/IPOs/Bank Drafts.

SCHEME OF SELECTION :

Part I	Proficiency Test	—	150 Marks
Part II	Interview	—	100 Marks

The Proficiency Test will consist of the following subjects. The questions will be of objective type.

Subjects	No. of Questions	Max. Marks	Time allowed
(i) General Intelligence	50 Questions	50 Marks	1½ hours 11.00 A.M to 12.30 P.M
(ii) General Awareness with special reference to cultural heritage of India	50 Questions	50 Marks	
(iii) Enghsh Language	50 Questions	50 Marks	

Only those candidates who secure in the Proficiency Test, the minimum qualifying marks, as may be fixed by the Commission in their discretion for each zone and for candidates in each of reserved category separately, will be eligible to appear at the INTERVIEW The Interview will be held at the Commission's Regional Offices only. Final Selection will be made on the basis of aggregate marks awarded to each candidates in the Proficiency Test and Interview.

CENTRES OF PROFICIENCY TEST : Shimla, Jammu, Srinagar, Delhi Chandigarh, Hissar, Patiala, Jaipur, Udaipur, Patna, Ranchi, Allahabad Dehradun, Kanpur, Bhopal, Gwalior, Raipur, Calcutta, Siliguri Port Blair, Cuttack, Sambalpur, Guwahati (Dispur), Imphal Shillong, Kohima, Agartala, Bombay, Kolhapur, Nagpur, Panaji Ahmedabad, Rajkot, Hyderabad, Vishakapatnam, Bangalore Dharwar, Cochin, Trivandrum, Madras and Madurai.

NOTE The Commission reserve the right to cancel any centre and ask the candidates of that centre to appear at the proficiency Test from another centre

SUBMISSION OF APPLICATIONS : Applicants who satisfy all eligibility conditions should submit their applications to the concerned Regional Office of the Staff Selection Commission by 12 3 1990 The prescribed form has been printed alongwith the detailed Notice for the examination in the issue of Employment News/Rozgar Samachar dated 10.2.1990 Before submitting applications candidates must read themselves carefully that they fulfil all the conditions of eligibility prescribed for the post of Transmission Executive.

CLOSING DATE : 12.3.1990 (26.3.1990 in case of candidates residing in Assam, Arunachal Pradesh, Mizoram, Manipur, Nagaland Tripura, Sikkim, Ladakh Division of Jammu & Kashmir State Lahaul & Spiti District & Pangi Sub-division of Chamba District of Himachal Pradesh, Andaman & Nicobar Islands or Lakshadweep and for candidates residing abroad). Applications received after the prescribed date will ***NOT*** be entertained.

SC/ST candidates called for Interview will be paid T.A. as per Govt orders No T A will be paid for Proficiency Test. Canvassing in any form will disqualify the candidate.

NOTE For further details and format of application form, candidates are advised to refer to the Detailed Notice for this examination which is being published in the Employment News/Rozgar Samachar Dated 10.2.1990.

davp 89/1043

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

హైదరాబాద్‌లోని డిఎంఎల్ వద్దగల జెఇసి తయారీ 2.5 ఎంవి 33/11 కెపాసిటీగల ట్రాన్స్‌ఫార్మర్‌కు ప్రత్యేక మరమ్మత్తులు మరియు మార్పులు చేయుటకై కొండర్లు జారీచేయుటకు ఆమోదిత మరియు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి దరఖాస్తులు 14-2-90 నాటికి స్యూపరింటెండింగ్ ఇంజనీర్(పి)(ఐ) ఆర్ &డి, కాంపస్‌బాగ్, హైదరాబాద్ - 500 258చే కోరబడుచున్నవి. అంచనాకిరీడు:రూ. 4.00 లక్షలు, ఎంఇసిసివద్ద శాశ్వత సెక్యూరిటీలేని కాంట్రాక్టర్లకు ధరావత్తుసొమ్ము రూ.8,000/-. ఇతర వివరాలకై ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 683(1842)89

సి.పి.డబ్ల్యు.డి. హైదరాబాద్.

ఈ క్రిందచూపిన పనిని చేయటానికై సి.పి.డబ్ల్యు.డి. కి చెందిన అర్హులైన కాంట్రాక్టర్లనుండి మరియు ఎం.ఇ.ఎస్ రైల్వేలు, పిఓటి, రాష్ట్ర పి.డబ్ల్యు.డి. యొక్క ఆమోదిత జాబితాలోగల కాంట్రాక్టర్లనుండియు మరియు జనరేటర్ సెట్లు సరఫరా మరియు బిగించుటకు సైపుణ్యంగల కాంట్రాక్టర్లనుండియు ఐటంలేటు కొండర్లు జారీచేయుట కోసం కాంట్రాక్టర్లు లేదా సంస్థలు గత 3 యేండ్ల కాలంలో ఈ దిగువపనికి సంబంధించిన 60 శాతం విలువగల కనీసం రెండు పనులను సంతృప్తికరంగా నిర్వహించిన కాంట్రాక్టర్లనుండి ఈ క్రింది పని కెదురుగా తెలిపిన తేదీనాడు మ. 3.00 గం. వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), హైదరాబాద్ సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజన్ నం.II, సెంట్రల్ పి.డబ్ల్యు.డి, సీర్కార్ భవన్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ - 500 195 వారిచే కోరబడుచున్నవి.

పని పేరు: హైదరాబాద్ వద్దనున్న కుషాయిగూడా వద్ద ఇ.టి.డి.సి.కి 200 KVA (AMF)ఎఎమ్ ఎఫ్ జనరేటర్ సెట్ ఏర్పాటుచేయుట కొండరుచేయుట అంచనా ఖరీదు రూ. 6,85,070/-, ధరావత్తుసొమ్ము రూ.13,700/- కొండర్లు తెరుచు తేదీ 22-2-1990, పనిపూర్తికి కాలం 2 నెలలు, కొండరు ఖరీదు రూ. 104/-

కొండర్లు అదేరోజు 3.30 గంటలకు కొండరుదార్లు సమక్షంలో తెరువబడును. పైన తెల్పిన కొండరు ఖరీదును చెల్లించి (తిరిగి ఇవ్వబడదు) 20-2-90 వరకు ఇటీవలి ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ మరియు లేబర్ లైసెన్స్ సర్టిఫికెట్ పై వారి కార్యాలయంనుండి ఏ పనిరోజునందైనా సా. 4 గంటలవరకు కొండరు డాక్యుమెంట్లు మరియు స్పెసిఫికేషన్లు పొందవచ్చును. కొండర్లుతోపాటు అవసరమైన ధరావత్తు సొమ్ము చెల్లించని కాంట్రాక్టర్ల కొండర్లు తిరస్కరించబడును.

davp 635(1991)89

డైరెక్టరేట్ ఆఫ్ ఆయిల్ సీడ్ రిసర్చ్

రాజేంద్రనగర్, హైదరాబాద్ 500030

Advt.No.DOR/1/90

ప్రమోషన్ ఆఫ్ రిసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎఫర్ట్స్ ఆన్ హైబ్రిడ్ కాస్టర్ 'Promotion of Research and Development Efforts on hybrid Castor' అను పథకం క్రింద అధ్యాయనాలను నిర్వహించడానికి ఇద్దరు రిసర్చ్ అసోసియేట్‌లు ప్రోస్పెక్టివ్ యేట్‌లు కావలెను. ఈ పథకానికి అవసరమైన మరియు ఇతర నియమనిబంధనలు యీ క్రింద యివ్వబడినవి. ప్రధానంగా అవసరమైన అర్హతలుగల అభ్యర్థులు తమ బయోడేటాను తమ స్పెషలైజేషన్ సబ్జెక్టుకు సంబంధించిన ఇద్దరు వ్యక్తులపేర్లను తెలుపుతూ, యీ ప్రకటన వెలువడిన తేదీ నుండి 30 రోజులోగా సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డైరెక్టరేట్ ఆఫ్ ఆయిల్‌సీడ్స్ రాజేంద్రనగర్, హైదరాబాద్ - 500030 వారికి పంపవలెను. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులకు టి.ఏ/డి.ఏ చెల్లింపబడదు.

1.తప్పనిసరిగా వుండవలసిన అర్హతలు:- అగ్రికల్చరల్ బోటనీ/జెనెటిక్స్/ప్లాంట్ బ్రీడింగ్/సైటోజెనిటిక్స్ నందు ఎం.ఎస్.సి.తోపాటు జెనెటిక్స్/సైటోజెనెటిక్స్/ప్లాంట్ బ్రీడింగ్/సైటోలజీ/టెక్నాలజీ నందు థీసిస్ కల్గివుండాలి

కోరదగిన అర్హతలు:- ఆయిల్ సీడ్స్‌నకు ప్రత్యేకమైన అన్వయంతో టిష్యూకల్చర్ మరియు దీనికి సంబంధిత విషయాలలో అనుభవం.

2. కాలపరిమితి:- 31-5-90 వరకుగల కాలంవరకు మంజూరుచేయబడింది అయితే 31-3-1995 వరకు కొనసాగగలదు.

3. అసోషియేట్‌షిప్ మొత్తం:- మొదటి సంవత్సరం ప్రతి నెలకు రూ 270 (యేకమొత్తం)

4.వయోపరిమితి:- 35 యేండ్లు (ఎస్.సి./ఎస్.టి) అభ్యర్థులకు 5 యేండ్ల వరకు సడలించబడును.

II. ప్రోగ్రామర్ (T.4) ఉద్యోగానికి (ఎస్.సి.అభ్యర్థులకు రిజర్వ్‌చేయబడింది) దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతం స్కేలు రూ. 1640-60-2600-ఇబి-75-2900

Essential qualifications	Bachelor's Degree in Mathematics Statistics/Computer Sciences OR Three years Diploma in Computer Sciences with three years practical experience in Computer Programming with specific reference to Basic and Fortran languages for scientific applications.
Desirable Qualifications	One or two years experience in Computer application in programming and knowledge of packages like D-base III plus, Lotus 1-2-3 and Word Star for degree holders OR MCA/Diploma/Certificate Course in Computer Programming in case of Graduate in Mathematics/Statistics from reputed institutes.

వయోపరిమితి:- 30 యేండ్లు (ఎస్‌సి/ఎస్.టి అభ్యర్థులకు 5 యేండ్లు సడలించబడును.

సామాన్య నిబంధనలు:-

(1)నిర్ణీత దరఖాస్తుఫారములకు స్వంత చిరునామాగల కవరును పంపి (రూ 1/- విలువగల స్టాంపు అంటించి) పంపి సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డైరెక్టరేట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రిసర్చ్, రాజేంద్రనగర్, హైదరాబాద్ నుండి పొందవచ్చును.

(2)అన్ని విధాలుగా భర్తీచేసిన దరఖాస్తులను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 30 రోజులలోగా సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డైరెక్టర్ ఆఫ్ ఆయిల్ రిసర్చ్, రాజేంద్రనగర్, హైదరాబాద్-500030 వారికి పంపవలెను.

(3)నిర్ణయించిన కనీసఅర్హతలు అనుభవంకల్గివున్నంత మాత్రంచేత ఇంటర్వ్యూకు పిలవాలనే హక్కు అభ్యర్థి కల్గివుండరు.

(4)ఏ విధంగానైన సిఫారసుచేయించికొన్ననూ అది అభ్యర్థిని అనర్హుడిగా చేయును.

(5)మధ్యంతర సంప్రదింపులు అనుమతించబడవు.

(6)ఇప్పటికే ఉద్యోగంలోవున్న అభ్యర్థులు ఆ దరఖాస్తులను సరియైన మార్గంలో పంపవలెను.

davp 924(1)89

రిజిష్టరు చేయబడిన లఘుపారిశ్రామిక యూనిట్లకు చెందిన ద్వితీయ అఖిల భారత లెక్కల సేకరణ

లఘు పరిశ్రమల పారిశ్రామికవేత్తలు

రిజిష్టరు చేయబడిన లఘు పారిశ్రామిక యూనిట్లకు చెందిన వివరాలను సేకరించటం దేశమంతటా ప్రారంభించబడింది.

పెట్టుబడి, ఉపాధి, ఉత్పత్తి, ఎగుమతులు మున్నగువాటిపై సమ

ఈ సీరియల్ సమర్పిస్తున్నవారు MINAR FANS



మరో జొల్లిముంత నాగేశ్వరరావు మన్వంతరం (4)

ఆ పట్టణానికి దూరంగా బంజరు భూముల్లో బాగుగావున్న ఆ పూరిల్ల పాకలా కనిపిస్తుంది. చుట్టూ రకరకాల పుల్లలతోనూ, తాటాకుల్తోనూ, పిచ్చిమొక్కలతోనూ దడి కట్టబడివుంది. లోపల కాస్త విశాలంగావున్న జాగాలో కూరగాయల మొక్కలు చిన్నవీ, పెద్దవీ పద్దతి లేకుండా పెరుగుతున్నాయి. కొన్నింటికి కాయలులేవు మరికొన్నింటికి పూతవుంది!

పూలమొక్కలేవీ లేవు. దడిని ఆనుకుని బాగా ఎరతాడెత్తులో యూకలిప్టస్ మొక్కలు పెరిగాయి. వాటి ఆకులు పచ్చగా, చిగుర్లు ఎర్రగా వత్తుగా, అందంగా కనిపిస్తున్నాయి. అవి గాలికి లయబద్ధంగా కదులుతున్నాయి.

ఆ చెట్లక్రింద, ఎత్తైనరాయి మీద కూర్చుని చక్రి 'గిటార్' వాయిస్తున్నాడు. అతని వయసంతా కలిసి పన్నెండేళ్లు. ఎర్రగా, బుగ్గల్లాపుగా, బొద్దుగా ముద్దుగా కనిపిస్తాడు. నెత్తిమీది జుట్టు నొసటి మీదగా కళ్లవరకూ జారుతుంటే...అప్పుడప్పుడు పైకిఎగదోసుకుంటూ, ఆ వాద్యాన్ని అదేపనిగా సాధన చేస్తున్నాడు.

పట్టణ జీవితపు హోరు తక్కువగాఉన్న ఆ ప్రాంతంలో అతని గిటార్ తాలూకు తియటి ధ్వనులు అక్కడి గాలితో తేలి తియగా వినిపిస్తున్నాయి.

అతనికి దూరంగా 'అఖిల్' మొక్కలకి నీళ్లు పోస్తూ, చక్రి గిటార్ స్వరాలకు లయబద్ధంగా కాళ్లూ పుతూ, కదులుతూ ఆనందపడుతున్నాడు. అతని వయసు పదిసంవత్సరాలకంటే వుండదు. సన్నగా చలాకీగా మెరుపు తీగెలా వుంటాడు. వదులుగా వుండే షర్ట్‌ను నిక్కర్లోకి దూర్చాడు. బారాటి తెల్లని తాటి మొవ్వాకును బెల్టుగా చుట్టుకున్నాడు. నిన్న తమ నిలయానికి దూరంగా ఎవరో తాటిచెట్టును కొట్టేస్తే-ఆయన్నడిగి ఆ మొవ్వాకులు మూడింటిని అతిప్రయాసమీద సంపాదించాడు. ఒకటి 'ధీరజ్''కీ, రెండోది 'నకుల్'కీ యిచ్చాడు. నకుల్ తమలో పెద్దవాడు, అయితే 'ఆకు'నకుల్‌కు పనికిరాలేదు. అతని పొట్టకాస్త పెద్దదవ్వటంతో అది అతనికి సరిపోలేదు. 'ధీరజ్'మాత్రమే దాన్ని తనలా వాడుకున్నాడు.

నకుల్ ఆ ఆకుతో బారుగా 'తూత' చేసి -కాస్సేపు ఊది తర్వాత బుగ్గలు నొప్పిపుట్టేసరికి పారేశాడు!

ఆ సమయానికి నేలను పారతో తిరగేసి పెద్ద నలుచదరం 'మడి'ని తయారుచేసేడు నకుల్. మట్టిని మెత్తగాచేసేపని 'ధీరజ్' పేసుకున్నాడు. ధీరజ్ పొట్టిగా నల్లగా వుంటాడు. ముఖం కోలగా, అందంగా కనిపిస్తుంది. పలువరస తెల్లగా, కళ్లు వెడల్పుగా వుంటాయి. నకుల్, ధీరజ్‌ను ఎప్పుడూ పేరుతో పిలవడు. 'రేయ్ మిరిగుడ్లూ'అని పిలుస్తాడు.

వీళ్లకి దూరంగా, కుటీరంలో 'తిలక్' కంజరు వాయిస్తున్నాడు. తిలక్ కళ్లు పిల్లికళ్లలా వుంటాయి. ఏపాటకైనా చక్కగా సరిపోయేట్టు కంజరు వాయించటం అతనికి సహజంగా అబ్బిన విద్య. నోటితో మెల్లగా చరణాలనుకుంటూ అంతకంటే మెల్లగా కంజరు మీద శబ్దాల్ని పలికిస్తున్నాడు.

వీళ్లందరితోనూ పనిలేనట్టు ఆ పాకలో మరో భాగంగా వున్న వంటగదిలో వంకాయముక్కల్ని ఉడకేసి, కొద్దిగా నూనెతో తాలింపు పెట్టి, గోంగోర పచ్చడి చేస్తున్నాడు భీముడు.

భీముడికి ముప్పయ్ సంవత్సరాలదాకా వయసుంటుంది. తలమీదెప్పుడూ అరంగుళానికి మించి వెంట్రుకల్ని పెరగనీయడు. మనిషి పొట్టిగా వెడల్పుగా వుంటాడు. ముఖంకూడా కాస్త వెడల్పుగానే వుంటుంది. ముక్కులావు. కళ్లు చిన్నగా కనిపిస్తయ్. వదులుగా వుండే చొక్కాలు, దానిక్రింద కాస్త బిర్రుగా వుండే పాంటూ వేస్తాడు. వంటచేసేప్పుడయితే వంటిమీద అరలాగు తప్ప ఏంవుండదు.

భీముడు స్వేచ్ఛాజీవి. మొదట్లో ఓ హోటల్లో పనిచేసేవాడు. అక్కడ హోటల్ యజమాని ప్రవర్తన, అతడు చిటికీమాటికీ అయిన దానికీ కానిదానికీ తిట్టే తిట్లూ అతన్ని బాధ పెట్టేయి. ఓ రాత్రి పారిపోయి, చివరికీ కుటీరంలో చేరేడు.

ఉన్నంతలో వంటకాల్ని రుచిగా తయారు చెయ్యటం భీముడి ప్రత్యేకత ! అతనికన్నీ కొలతలే - ముందుగా కూర వండాలంటే కూరగాయల్ని తూచేవాడు. ఆ తూకంకూడా విచిత్రంగా ఉండేది. కర్ర, తాళ్లూ, అట్టముక్కల్తో తనే ఓ త్రాసు తయారుచేసుకొనేవాడు. ఇక తూకం రాళ్లన్నీ ఇటుకరాళ్లే! అతని మనోపథంలో వాటికో బరువులుండేవి. ఆ బరువుల ప్రకారం ఉప్పు వేసేవాడు. కారం ఉంటే సరేసరి. లేకుంటే తూకం ప్రకారం మిరపకాయల్ని నలిపి కూరల్లో కలిపేవాడు. పచ్చళ్లు చేసినా అవో ప్రత్యేకమైన రుచిలో ఉండేవి.

'భీమ్ అంకుల్ దొరకటం మన అదృష్టం'-నకుల్ దగ్గరనుండి తిలక్ వరకూ అతడు చేసిన రుచికరమైన వంటకాల్ని లొట్టలు వేస్తూ తింటూ అనేవారు. కాని ఆ వ్యాఖ్యాలు భీముడికి నచ్చేవి కాదు. 'లేదురా చిన్నీలు ! మీ మద్దెన పడటమే నా అదృష్టం ! సాగర్ బాబు మధ్య, మీమధ్య మనిషిగా తిరుగుతున్నాను. మనిషిగా బ్రతుకుతున్నాను. ఇదివరకు హోటల్ యజమానులిచ్చిన డబ్బులు కంటే - మీరు చూపే ప్రేమ ఎంత గొప్పదో అనుభవిస్తున్నారా !' అనేవాడు.

ఆ సమయంలో గత జీవితంలోని నీడలు అతని మనసులో దోబూచులాడేవి. ఊహ తెలిసేప్పటికి చనిపోయిన తండ్రీ - పెళ్లిచేయలేకపోయేసరికి ఎవ్వరికీ తెలీకుండా ఎక్కడికో వెళ్ళిపోయిన అక్క, ఆ తర్వాత ఏదో తరగతిలో తన చదువు ఆగిపోవటం, చిగిరిన ఒక్క అమ్మ, పెళ్లిళ్లకీ, ఉత్సవాలకీ వంటలు చేసే పనిలో తనను వెంటబెట్టుకు తిరగటం, చివరికి అమ్మకూడా తన ఇరవయ్యయిదో ఏట చనిపోవటం, ఉన్న చిన్న ఇంటిని వదిలి తను దేశం వెంటపడటం - ఈ ఐదేళ్లలో తిన్న ఎన్నో చేదు అనుభవాలూ... అవన్నీ చీకటి కోణాలయితే ఈ పిల్లలతో పరిచయం, సాన్నిహిత్యం వెలుగురేఖగా తలుచుకుని భీముడు ఆనందపడే వాడు !

అక్కడి జీవితాలన్నీ ఇంచుమించు తనలాంటి జీవితాలే ! కష్టమైనా, సుఖమైనా వాళ్లతో భీముడికి సంతోషంగా ఉండేది. వాళ్లకి శ్రమ చేస్తుంటే తనకోసం తాను చేసుకుంటున్నట్లుండేది.

వాళ్లంతా వాళ్లవాళ్ల పనుల్లో మునిగి ఉన్నప్పుడు...

ఆకాశంలో సూర్యుడు ఎరుపును పోగొట్టుకుని తెల్లబడుతున్నప్పుడు...

చేతుల్లో పాప మరింత ఎరుపుగా కనిపిస్తున్నప్పుడు -

సాగర్ పెద్దగా, సంతోషంగా కేకలు పెట్టుకొంటూ ఆ కుటీరం ముందు గేటుదగ్గర ఆగాడు. అంతా తాము చేస్తున్న పనుల్ని ఆపి ఒక్కసారి సాగర్ దగ్గరకు పరుగెత్తుకు వచ్చారు.

సాగర్‌కు ప్రక్కనే 'లయ', 'ఉష' ఉన్నారు.

'మన గూటిలోకి మరో దీపం చేరింది! ఏ గాలీ తగలకుండా ఈ దీపాన్ని కాపాడుకుందాం'.

సాగర్ అలా అంటూండగానే అతన్ని చేతుల్లో పాపను చూసి అంతా సంతోషంగా అరిచారు!

చక్రి చేతిలోని గిటార్ ఉత్సాహంగా మ్రోగింది. గిటార్ శబ్దాల కనుగుణంగా తిలక్ కంజరును పెద్దగా, తన ఆనందం కొద్దీ మ్రోగించాడు.

వెంటనే తన జేబులోంచి 'మౌత్ ఆర్గాన్' తీసి ఊదటం మొదలుపెట్టాడు ధీరజ్.

నకుల్ వేణువు అందుకున్నాడు.

సాగర్ పిల్ల ఆనందాన్ని చూసి, ఆ చిన్నారి పాపను చేతుల్లోనే పెట్టుకొని తనకు అనువుగా వచ్చిన పాట అందుకున్నాడు.

సాగర్ ఆనందం పరాకాష్టలో ఎప్పుడూ పాటగా మారుతుంది. ఆ పాటకు అవధులుండవు. పదాల కోసం ప్రాకులాట ఉండదు. భావం ప్రవాహంలా, దొరికిన మాటల్ని తీసుకొని హృదయం లోతుల్లోంచి లయబద్ధంగా వస్తుంది ! ఫాల్‌రాబ్సిన్ సంగీతంలా, శ్రీ శ్రీ కవిత్వంలా ఏవేహో స్వేచ్ఛాలోకాల్ని ఊహించుకుంటూ ఆస్తులూ, అంతస్థులూ, ఆడంబరాలూ, అతిశయాలూ, అవధులు వీటన్నిటికీ దూరంగా సాగిపోతుంది.

(ఇంకా వుంది)

మినార్ ఫ్యాన్లు - ఎవరైతే మచ్చలేని పనితనమొక్కటే నిజమైన గ్యారంటిగా, నమ్మి కోరుకుంటారో-వారి కోసమే..!



MINAR
ఇంటిని మైమరపించేది

మినార్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్.
134, 1 వ అంతస్థు. చంద్రలోక్ కాంప్లెక్స్, సరోజినీదేవి రోడ్.
సికింద్రాబాద్-500 003. ఫోన్: 844992, 841341.

'మానవుని నడిపించేది సాహిత్యమే'

విశాఖపట్నం; ఫిబ్రవరి 9: [నవవార్త] : నీతి నియమాలలో మానవుని నడిపించేది సాహిత్యమేనని ప్రముఖ కథా రచయిత శ్రీ రాచకొండ విశ్వనాథ శాస్త్రి అంధ్రయూనివర్శిటి అకాడమిక్ స్టాఫ్ కాలేజి ఆధ్వర్యంలో మూడు రోజులు జరిగే "ఆధునిక సాహిత్యం.... తీరు తెన్నులు" మహాసభలను ప్రారంభిస్తూ అన్నారు.

నేటి సాహిత్యంలో నటన ప్రధానంగా ఉండటంతో ప్రజలలో అధికులను ఆకట్టుకుంటోందనీ, కాని నీతి నియమాలకు ఈ సాహిత్యంతో సంబంధం లేకుండా పోయిందన్నారు. నేటి సాహిత్యం చదివిన వారు దానిని క్షణంలో మరచిపోతున్నారనీ ఆయన అన్నారు. పురినందు వ్రాసిన వాడు కబాషలోని మహాభారతాన్ని స్రస్తావిస్తూ రామాయణ, మహాభారతాలు నీతిని బోధించాయనీ, ప్రస్తుత పరిస్థితులు భారతం నాటి పరిస్థితులను పోలియున్నాయనీ అందుకే టి.వి. భారతం ప్రజాదరణ పొందుతోందనీ ఆయన అన్నారు. సినీరచయిత డా. ఆరుద్ర ఆంధ్రసాహిత్యానికి 'కుంకుమరేఖ' అనీ శ్రీ రాచకొండ అభివర్ణించారు.

ఈ సందర్భంగా డా. ఆరుద్ర మాట్లాడుతూ సాహిత్యం రాస్తే చదివించేది కాదు. చెబితే వినేది కూడా సాహిత్యమేననీ, రేపుకూడా ఎల్లుండి రాసిన కవిత్వంలా వుండేది ఆధునిక సాహిత్యమనీ గురజాడ మొన్న రాసింది. నిన్న నేడు చదివింది ఆధునిక సాహిత్యమేననీ అన్నారు. ఎక్కడలచుకున్న రైలు ఒక జీవిత కాలంపాటులేటు అని అప్పుడు అన్నారు, అయితే నువ్వు ఎక్కడలచుకున్న విమానం ఎప్పుడూ ఒక రోజు లేటు అని నవరించుకోవాలని చమత్కరించారు. ప్రతి కవిత్వానికి మూడు లక్షణాలుంటాయనీ ఈ లక్షణాలుంటేనే కవిత్వం రాణిస్తుందనీ చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన వైస్‌ఛాన్సిలర్ ప్రొ కె.వి. రమణ మాట్లాడుతూ పాఠ్య పుస్తకాల్లో ఏ భాషవాడాలన్న అంశం చర్చించాలనీ ఆయన కోరారు. తెలుగు అకాడమీ వీర గ్రాంథికాన్ని ఆచరణకు తెచ్చి విద్యార్థులకు, అధ్యాపకులకు అభ్యంతరాలను పెంచుతోందనీ చెప్పారు. 'మీడియం' సమన్యగా తయారైందన్నారు. ఒకప్పుడు ఉత్తరాంధ్ర తెలుగు వల్ల చిన్న చూపు ఉండేదనీ, ఈ వైపుకి శ్రీ రావిశాస్త్రి గుర్తింపు తెచ్చారన్నారు. వివిధ యూనివర్శిటీలకు వెంచివ తెలుగు అధ్యాపకులకు పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్న అకాడమిక్ స్టాఫ్ కాలేజీ ఇటు అధ్యాపకులకు అటు సాహితీ ప్రియులకు ఉపకరించే ఏ సభలను ఏర్పాటు చేసిందనీ కళాశాల డైరెక్టర్ ఇన్‌ఛార్జి డా. కె.ఎన్.చలం అన్నారు.

మంగళవారం నాడు సమకాలీన సాహిత్యంపై జరిగిన సమావేశానికి డా. ఆరుద్ర అధ్యక్షత వహించారు. సభను డా. ఆరుద్ర ప్రారంభిస్తూ ఆధునిక సాహిత్యం ఎప్పుడూ సాపేక్షం అన్నారు. దీనికి గురజాడ అప్పారావు కన్యాశుల్కంతో నాంది పలికారన్నారు. చిన్న కథ కూడా మొదలుపెట్టింది గురజాడ అప్పారావుగారేనని ఆయన అన్నారు. సమకాలీన కవిత్వం రెక్కలు ధరించిందనీ అన్నారు. మహిళలు చక్కని కవిత్వం వ్రాస్తున్నారని అదే పేరుతో మగవారు కవిత్వం రాసే కాలం చెల్లిందన్నారు. నవలా రచనపై మాట్లాడుతూ ఇప్పుడు వచ్చేది నవలేనా అని అన్నారు. ప్రఖ్యాత నవలా రచయిత బలివాడ కాంతారావు నవలా రచన పై మాట్లాడుతూ తెలుగు నవలల్లో ఇతర దేశాలలో పేరు గాంచినవి లేవనీ, అంతపేరు ప్రఖ్యాతులు గల నవలలు రావడానికి పరిస్థితులు ప్రభావం అవసరమనీ అలాంటి పరిస్థితులు ఆంధ్రప్రదేశ్‌లో లేవన్నారు. స్వీయ అనుభవాలను శ్రీ కాంతారావు వివరిస్తూ రచయిత వ్రాసినంత కాలం విద్యార్థినను కోవాలని అన్నారు.

కథానిక సాహిత్యంపై డా. కనక ప్రవాళి ప్రసంగిస్తూ గురజాడ అప్పారావు ఆధునిక కథలకు నాంది పలికారన్నారు. ఈ ఆధునికత 1910లో ప్రారంభమయిందన్నారు.

చదివిన వారికి కథ జరిగినట్లు అనుభూతి పొందాలన్నారు. ప్రముఖ న్యాయవాది నాటక రచయిత నటుడు గణపతిరాజు అమృత రామరాజు నాటకాలపై మాట్లాడుతూ ఆంగ్ల సాహిత్య ప్రభావంతో నాటకాలొచ్చాయన్నారు. అప్పుడు నాటక రచయితలు నాటక ప్రదర్శకులను అంటిపెట్టుకొని వుండి ప్రదర్శన జరిపించేవారని, అలాంటి నాటక కంపెనీలు లేకపోవడంతో నాటకరచన మూలపడిందన్నారు. సమకాలీన సమస్యలు ప్రస్తుతం నాటకంగా ఉండాలని కోరుతున్నారని అన్నారు. రాసు రాసు నాటకాలవల్ల నిర్లక్ష్యం జరిగిందన్నారు.

ప్రొఫెసర్లకు నాటకాలు వ్రాయడం వల్ల ఉత్సాహంలేదని అన్నారు. అప్పటి నాటకాలు రసవత్తరంగా వుండేవనీ మాటలలోనే ప్రక్రియలు, అభినయం జరిపి అరకొర్చుకునేవారన్నారు. ఈ దశాబ్దంలో క్రొత్త నాటక రూపం ఆవిర్భవిస్తుందన్నారు. నటులు, దర్శకులు క్రొత్త రూపం చూడాలని కోరారు.

ఐరోపా ఘటనలతో అమెరికా, రష్యాలను వెక్కిరిస్తున్న అణుబాంబు నిల్వలు

న్యూయార్క్, ఫిబ్రవరి 9: : ఐరోపా రూపు రేఖల్ని మార్చివేస్తున్న సంఘటనలపై అమెరికాకు పూర్తిగా ఎలాంటి కంట్రోల్ లేకుండాపోయిన వాస్తవికత దృష్ట్యా అమెరికా కున్న 'సూపర్ పవర్' అనే ప్రశస్తి అసంగతమై అతిశయోక్తిగా మారిపోయిందని, హాళక్కి అయిందని "న్యూయార్క్ టైమ్స్" పత్రికకు వ్రాసిన రస్సెల్ బేకర్ అన్నారు.

ప్రచ్ఛన్న యుద్ధం చూసిన వారికి, ఈ కాలపు సంఘటనలపై అమెరికాకు పూర్తిగా కంట్రోలు లేకుండా పోవడం విచిత్రంగా కనిపిస్తుందని అమెరికాను సంప్రతించకుండానే, దాని ఎత్తులు, నపాయం లేకుండానే ఐరోపా సంఘటనలు జరిగిపోతున్నాయని ఆయన అన్నారు.

ప్రపంచంలో ఎక్కువ అణుబాంబులు అమెరికా, రష్యా వద్దనే వున్నాయని, ఒక దేశం వద్ద వున్న అణుబాంబుల సంఖ్యను లెట్టి ఆ దేశం ఎంత శక్తివంతమైనదో తెలుసుకోవడం జరిగేదని, ఇప్పుడు ఆ బాంబులు ఆర్థికంగా పెత్రితనాన్ని మాత్రమే సూచిస్తాయని, ఈ పెత్రితనం చరిత్రలో అపూర్వమైన ధన దుర్వినియోగానికి ప్రతీక అని శ్రీ రస్సెల్ బేకర్ పేర్కొన్నారు.

ప్రచ్ఛన్నయుద్ధ సమయంలో అణుబాంబులు ముఖ్యమైనవిగా వుండేవి. ఇప్పుడు వాటి నిరుపయోగము రెండు అగ్రరాజ్యాలవారిని అపహాస్యంపాలు చేసిందీనివల్ల ప్రపంచం ఎన్నటికీ మారదనే నమ్మకంతో ఎంత అజాగ్రత్తగా వున్నదీ తెలుస్తుందని ఆయన అన్నారు.

ప్రచ్ఛన్న యుద్ధం ముగిస్తే ప్రపంచంలో ఏది ఎలా ఏర్పాటు చేసుకోవాలనే విషయమై వ్యూహ రచయితలు ఎప్పుడూ ఆలోచించలేదని శ్రీ బేకర్ విమర్శించారు.

ఉభయ జర్మనీల విలీనం విషయంలో అమెరికా అసంగతమైన శక్తిగా పతనమైపోయిందని యిది చాలా విచిత్రంగా వుందని ఆయన అన్నారు.

గతవారం అమెరికా అధ్యక్షుడు శ్రీ బుష్ అమెరికా సాధించిన విజయాలలో, పనామాలో జనరల్ నోరీగాను పదవీచ్యుతుని చేయడం అగ్రగణ్యమైనదిగా చెప్పుకున్నారని, ఐరోపా సంఘటనలతో పోల్చి చూస్తే యిది అత్యల్ప విషయమని శ్రీ రస్సెల్ బేకర్ పేర్కొన్నారు.

భద్రపర్చిన సఖరోవ్ మెదడు

మాస్కో, ఫిబ్రవరి 9: గత డిసెంబరులో మరణించిన సోవియట్ విద్యావేత్త ఆండ్రే సఖరోవ్ మెదడును సోవియట్ సైన్సు అకాడెమి పరిశోధనా సంస్థకు పంపినట్లు ట్రూడ్ వార్తాపత్రిక గురువారంనాడు వెల్లడించింది. ఆ సంస్థలో లెనిన్, స్టాలిన్‌ల మెదడులను భద్రపర్చారు. సోవియట్ నాయకుడు లెనిన్ మెదడును పరిశోధించడానికి గాను ఆ సంస్థను స్థాపించారు. రెండేళ్లకు అది పూర్తిస్థాయి సంస్థగా రూపుదిద్దుకున్నది. క్లాడా ఇబ్రిన్, రష్యా నాయకుడు విటాలినిస్ సోలిబోవ్, విద్యావేత్తలైన ఎండాల్‌ల మెదడు లను ఆ సంస్థలో ఇప్పుడు భద్రపర్చారు. ఒక వ్యక్తి భౌతిక, మానసిక అంశాలపై కొంతమేరకు ప్రభావంచూపే వ్యక్తి గత మెదడు స్వరూప స్వభావాలపై ఒక సిద్ధాంతాన్ని రూపొందించడంలో పరిశోధకులు విజయవంతమైనట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఎలెగ్ ఆండ్రియాన్సా అన్నారు.

'దేశం'హయాంలో సిబ్బంది 'బంది'స్థితి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 9: గత ప్రభుత్వంలో ఉద్యోగస్తులు గానీ, కార్మికులుగానీ రెక్కలు లేని పక్షుల్లా బందీలుగా ఉండేవారని, ఎప్పుడు వస్పెన్షన్ వస్తుందో అని భయంతో కాలం గడిపారని, ప్రభుత్వం మారడంతో వారికి రెక్కలు వచ్చినట్లుగా ఉందని రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు.

ఇక్కడ జరిగిన ఉద్యోగ, కార్మిక సమైక్యతా సంఘం సమావేశంలో మాట్లాడుతూ తానుకూడా చిన్నతనం నుండి బాధలుతోనే పెరిగానని, ఉద్యోగుల సాధకబాధకాలు అర్థం చేసుకునే జ్ఞానం తనకు ఉన్నదని, గత ప్రభుత్వ నియంతృత్వానికి లొంగి అనాడు మంత్రులు ఉద్యోగుల వయోపరిమితిని 58 ఏళ్ల నుండి 55 ఏళ్లకు తగ్గించటానికి ఒప్పుకోవలసి వచ్చిందని ఆయన అన్నారు. అనాడు తాను ఈ విషయాన్ని విమర్శిస్తూ శ్రీ రామారావుకు ఒక లేఖ రాసినట్లు ఆయన తెలిపారు.

శ్రీ చెన్నారెడ్డి అధికారంలోకి రాగానే జి. ఓ. 187 ను రద్దు చేసి సీనియారిటీని గౌరవిస్తుందని, గత ప్రభుత్వం ఇలాకాక ఎవర్నో మిత్రులను తెచ్చి ఉద్యోగస్థుల నెత్తిన రుద్దిందని ఆయన అన్నారు. మంత్రులు పాలసీలు తయారుచేసినంత మాత్రాన సరిపోదని వాటిని అమలు చేయాల్సింది ఉద్యోగులేనని ఆయన అన్నారు. ఉద్యోగులకు ఏదైనా సమస్యలుంటే వాటిని అర్జీలు, విజ్ఞప్తుల రూపంలో తనకిస్తే తాను వాటిని ప్రభుత్వ కార్యదర్శికి ముఖ్యమంత్రికి అందజేయగలనని ఆయన అన్నారు. శ్రీ చెన్నారెడ్డి సభకు వోజరు కాకపోయినందున శ్రీ నల్లపురెడ్డి ప్రధానోపన్యాసం చేశారు.

ఉద్యోగ, కార్మిక సమైక్యతా సంఘం వైర్మన్ శ్రీ పారనాథరావు మాట్లాడుతూ సమాజంలో మధ్యతరగతికి చెందిన ఉద్యోగులకు గత ప్రభుత్వం ఆపిన బోనస్‌లు వెంటనే చెల్లించాల్సిందిగా మంత్రిని కోరారు. వైస్ వైర్మన్ శ్రీ వై. శ్రీరాములు మాట్లాడుతూ ఇక్కడ హోదారైనది ఏ ఒక్క ప్రాంతానికి చెందినవారు కాదని, యావదాంధ్రకు చెందిన ప్రతినిధులు నాయకులు ఉన్నారని, మంత్రికి తెలుపుతూ గత ప్రభుత్వం తమను అనేక విధాలుగా బాధించిందని, అందుకే ప్రభుత్వం వెత వస్తైందని అన్నారు. ఈ సమావేశంలో వర్కింగ్ వైర్మన్ శ్రీ బి. పూర్ణచంద్రరావు, వీస్ వైస్ వైర్మన్ శ్రీ బి. లందోదరం, సెక్రటరీ వి. కోటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

జమ్ములో 10 వేలమంది ప్రదర్శన

జమ్ము, ఫిబ్రవరి 9: కాశ్మీర్‌లో పాకిస్తాన్ జోక్యాన్ని నిరసిస్తూ సుమారు 10 వేల మంది గురువారం ఇక్కడ ప్రదర్శనలు జరిపారు. ఉపాధ్యాయులు, డాక్టర్లు, బార్‌కౌన్సిల్ సభ్యులు, అనేక మంది వ్యాపారవేత్తలు, క్రిస్టియన్, ముస్లింసంస్థల సభ్యులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

అక్రమిత కాశ్మీర్‌ను పాక్ చేతినుండి విడిపించాలని వారు కోరారు. కాశ్మీర్ లోయలో జరుగుతున్న తీవ్రవాద కార్యకలాపాలను, పాక్ టెలివిజన్ దుష్ప్రచారాన్ని వారు ఖండించారు.

మార్షల్‌లా లేకున్నా దాడులు మానలేదు

వాషింగ్టన్, ఫిబ్రవరి 9: బీజింగ్‌లో మార్షల్‌లా ఎత్తివేసినప్పటికి గత కొన్ని మాసాలుగా ప్రజాస్వామ్య అనుకూల ఉద్యమకారులపై చైనా ప్రభుత్వం దాడులను, దమనకాండను తీవ్రతరం చేసిందని న్యూయార్క్ కేంద్రంగా గల మానవ హక్కుల సంఘం ఒక నివేదికలో తెలిపింది.

శాంతియుతంగా ఉద్యమం నడిపిన కార్యకర్తలను ఇప్పటికీ అరెస్టులకు గురి చేస్తూ, గత జూన్‌లో అరెస్టయిన వేలాది మందిని ఎటువంటి ఆరోపణగానీ, విచారణగానీ లేకుండా ప్రభుత్వం ఇప్పటికీ నిర్బంధంలో ఉంచిందని "నిక్షాకాలం" అనే పేరుగల 164 పేజీల నివేదికలో తెలిపింది. చైనాలో ఉద్యమకారుల అణచివేతకు ఉరిశిక్షలు, జైళ్ళలో చిత్రహింసలు ఇంకా కొనసాగుతున్నట్టు విదేశాంగశాఖ నివేదికలో పేర్కొన్న అంశాలను ఈ సంఘం విపోర్టు ధృవపరుస్తుంది. ఈ విదేశాంగశాఖ నివేదిక ఈ మధ్య అమెరికా అధ్యక్షుడి భవనంలోను, అమెరికన్ కాంగ్రెస్‌లోను పంపిణీ జరిగింది.

చైనా ప్రభుత్వం తన దుర్మార్గాన్ని కప్పిపుచ్చుకునేందుకు దాడులకు సంబంధించిన సమాచారాన్ని బయటకు పొక్కకుండా చెయ్యడంకోసం విదేశీ జర్నలిస్టులను వేధించడం, బహిష్కరణలకు గురి చేయడం కొనసాగిస్తున్నదేని ఆ సంఘం తన నివేదికలో తెలిపింది.

మానవ హక్కుల పరిస్థితిపై విదేశాంగశాఖ తయారుచేసిన నివేదిక గురించి ఆ శాఖ ప్రతినిధి శ్రీమతి మార్గరెట్ టుట్‌విలర్‌ను అడగగా, ప్రపంచ వ్యాప్తంగా దేశదేశాలలో ఉన్న మానవహక్కుల పరిస్థితి విశ్లేషణలో భాగంగా ఈ నివేదిక తయారుచేశామన్ని, ఇందులో 1989 డిసెంబర్ 31 వరకు జరిగిన ఘటనలే పేర్కొన్నామని ఆమె సమాధానమిచ్చారు.

ఖైదీ పరారీ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 9: ఇక్కడ బుధవారం ఒక అండర్ ట్రయల్ ఖైదీ తిహార్ జైల్స్ కాంప్లెక్స్ నుంచి తప్పించుకున్నాడు. అతన్ని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఆషా మీనన్ కోర్టులో ప్రవేశపెట్టడానికి తీసుకువెళ్తుండగా యీ సంఘటన జరిగింది.

జ్యుడిషియల్ కస్టడీలో వున్న సంజయ్ అలియాస్ విట్టో రాత్రారి నార్త్ వెస్ట్ ప్రాంతంలో జరిగిన ఒక దొంగతనం కేసులో ముద్దాయని పోలీసులు తెలిపారు.

తీవ్రవాదుల 'హతం'కు సర్క్యులర్‌పై పిటిషన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: : తీవ్రవాదులుగా చెప్పబడుతున్న 53 మందిని హతమార్చి రు. 25 వేలు మొదలు లక్ష రూపాయల వరకు బహుమతులు పొందవలసిందిగా పంజాబులోని జిల్లా సీనియర్ పోలీసు సూపరింటెండెంట్లందరికీ డి.జి.పి. శ్రీ కె.పి.ఎస్. గిల్ జారీ చేసిన సర్క్యులర్‌ను కొట్టి వేయవలసిందిగా కోరుతూ ప్రముఖ అకాలీనాయకులు సుప్రీంకోర్టులో నిన్న ఒక పిటిషన్ వేశారు.

తీవ్రవాదులను హతమార్చేందుకు డి.జి.పి. తమ పూర్తి మంజూరును ఆ సర్క్యులర్‌లో తెలియజేశారు.

రాష్ట్రాంగములోని 32వ అధికరణము క్రింద, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశ్ సింగ్ బాదల్, ఎస్.జి.పి.సి. అధ్యక్షుడు శ్రీ గురుచరణ్ సింగ్ తోహ్రా, అకాలీదళ్ (మాన్) అధ్యక్షుడు శ్రీ సిమ్రంజిత్ సింగ్ మాన్, అకాలీదళ్ (బాదల్) అధ్యక్షుడు శ్రీ అవతార్ సింగ్, మరో యిద్దరు తరఫున ఈ పిటిషన్లు దేశారు.

అందులో డి.జి.పి. సర్క్యులర్ చూపుతూ ఈ వరకే హతమార్చబడిన వారి సంఖ్యను తెలుసుకోవలసిందిగా పరిగణించాలనీ, అలాంటి హత్యలకు పాల్పడ్డారని పోలీసు అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కూడా కోరారు. చనిపోయిన వారి దగ్గర బంధువులకు తగిన పరిహారం చెల్లించాలని కూడా కోరారు.

రాష్ట్ర మాజీ గవర్నరు శ్రీ ఎస్. ఎస్. రే పాయింట్లో, 1989 ఆగస్టు 30న డి.జి.పి. ఆ సర్క్యూలర్‌ను జారీ చేశారని, అందులో కావలసిన తీవ్రవాదులను అరెస్టు చేసినా, హతమార్చినా బహుమతులు యిస్తామని తెలియజేశారని, రాజ్యాంగంలోని 21వ, 22వ అధికరణముల ప్రకారం జీవించడానికి, స్వేచ్ఛకు తమకున్న ప్రాతిపదిక హక్కులను ఆ సర్క్యులర్ ఉల్లంఘిస్తుందని, అంతే కాకుండా అలాంటి సర్క్యులర్ జారీ చేసేందుకు చట్టపరమైన ఎలాంటి అధికారం లేదని, యిది అధికార దుర్వినియోగానికి అవుతుందని, మానవ జీవితం పట్ల అమర్యాద చూపడమే అవుతుందని పిటిషనర్లు వాదించారు.

ఈ పిటిషన్ విచారణ పూర్తయ్యే వరకు డి.జి.పి. సర్క్యులర్ అమలును నిలుపుదల చేయవలసిందిగా కోరుతూ పిటిషనర్లు మరో దరఖాస్తు కూడా సుప్రీంకోర్టులో దేశారు.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ రాజీనామాలు

భోపాల్, ఫిబ్రవరి 9: : అసెంబ్లీ ఎన్నికలలో అభ్యర్థుల ఎంపికకు నిరసనగా అనేకమంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు రెండురోజులనుంచీ కాంగ్రెస్‌పార్టీకి రాజీనామాలు చేస్తున్నారు.

రాజీనామాలు చేసిన వారిలో మాజీ మంత్రి, స్పీకర్ గుల్షార్ అహ్మద్ ఉన్నారు. ఇంకా రాఘవేంద్రసింగ్ తివారీ, రుక్మిణీ రామన్‌ప్రతాప్, రాంపాల్‌సింగ్, పాడ్‌తివారీ లనే నలుగురు ఎం.ఎల్.ఎలు వున్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆరీఫ్ అక్విల్‌కూడా రాజీనామా చేశారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్‌సింగ్ బామురిది రాజేంద్రసింగ్‌కి వ్యతిరేకంగా అమర్పతాన్ నియోజకవర్గంలో తాను ఇండిపెండెంట్‌గా పోటీ పడతానని శ్రీ

ఒడుదుడుకులు యెదురొచ్చిన తరతర యత్నయము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకునికి పర్యాయణము సమస్త ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలంకశంభుప్రసాద్
సంపాదకులు: 1938–1972

గమ్యానికి చేరువగా...

పావన ప్రజాస్వామ్య "స్వర్గా"లోహణవర్షంలో చిట్టచివరి మెట్టుకు సోవియట్ యూనియన్ చేరువ అయింది. నవీన విప్లవ నవయుగ వైతాళికుడు మిహాయిల్ గోర్బచెవ్ తాను చేపట్టిన కరదీపికను ఆరని వ్రకుండా, తన మార్గంలో బ్రహ్మజెముడు ముల్లు మొలవనివ్వకుండా అతి జాగ్రత్తగా గమ్యానికి దగ్గరవుతున్నాడు.

సోవియట్ యూనియన్‌లో కమ్యూనిస్టు పార్టీ గుత్తాధిపత్యానికి స్వస్తి చెప్పే బహుళపక్ష వ్యవస్థను నెలకొల్పే మహాదాశయసాధనలో అత్యంత కీలక ఘట్టాన్ని శ్రీ గోర్బచెవ్ ఘనాతిఘనంగా నిర్వర్తించ గలిగారు. వలు రాజకీయపక్షాలతో కూడిన ప్రజాస్వామిక వ్యవస్థకు శ్రీకారం చుట్టే తీర్మానం సోవియట్ కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ ఆమోదాన్ని పొందడం నిస్సందేహంగా చరిత్రాత్మకమైన మన నన్నివేశమనవచ్చు. సెంట్రల్ కమిటీలో ఛాందసవాదుల నిశిత విమర్శనాస్త్రాలను తట్టుకొని యీ తీర్మానాన్ని గోర్బచెవ్ ఆమోదింపజేసు కోగలిగారు. ఇక వచ్చే జూన్, జూలై మాసాల్లో జరిగే పార్టీ మహాసభ ఆమోదాన్ని పొందితే సోవియట్‌లో నూతన వ్యవస్థ - వికసిత పారిజాతంలా విరసి విస్ఫారుతుంది. దశదిశలా గుబాళిస్తుంది. అతి కీలకమైన సెంట్రల్ కమిటీ ఆమోదం పొందిన తరువాత పార్టీ మహాసభ ఆమోద ముద్రను సాధించడం సోవియట్ నేతకు ఏమంత కష్టతరమైన పనికాదు. తూర్పు యూరపు దేశాలలో ప్రజాస్వామిక విప్లవాలకు పౌరోహిత్యం వహించిన శ్రీ గోర్బచెవ్ స్వదేశంలో అట్టి పరిణామాలను సాహసా తీసుకురాలేడని, ఈ మహాయజ్ఞానికి ఆయనే బలి అయిపోయే, భంగపాటుకు గురి అయిపోయే ప్రమాదం లేకపోలేదని, యావత్ప్రపంచం బెదురుచూపులతో ఎదురుచూస్తూ వచ్చిన వివరిణామాన్ని విజయవంతంగా నిరోధించగలుగుతున్న శ్రీ గోర్బచెవ్ అభినందనీయుడు. అఖిల మానవాళి ప్రశంసలకు పాత్రుడు.

ఏడు దశాబ్దాలుగా ఇనుపచట్రంలో అణిగిమణిగి వున్న సోవియట్ల జాతి స్వేచ్ఛను కోరుతూ కంటూవచ్చిన చిరస్వప్నాలను గోర్బచెవ్ ఔదార్యమైన రీతిలో వాస్తవం చేస్తున్నారు. కీలకమైన బహుళపక్ష వ్యవస్థ తీర్మానంపై సెంట్రల్ కమిటీ చర్చిస్తున్న సమయంలో రెండు లక్షల మంది స్వేచ్ఛాప్రియులు మాస్కో వీధులలో ప్రదర్శనలు జరిపి ప్రజాస్వామిక తీర్మానాన్ని ఆమోదించితీరాలని నాయకత్వంపై ఒత్తిడి తెచ్చారు. తీర్మానాన్ని నెగ్గించుకోవడంలో ఛాందసవాదుల అడ్డంకి తొలగించుకోవడంలో సోవియట్ ప్రజలు గోర్బచెవ్‌కు ఆ విధంగా అడుగడుగునా అండ నిలిచారు.

సోవియట్ యూనియన్‌లో కమ్యూనిస్టుపాలన అంతరించకముందు అక్కడ జార్ చక్రవర్తుల నిరంకుశత్వం రాజ్యమేలింది. ప్రజలను బానిసలను చేసి పీడించుకుతిన్న జారు నమ్రాట్టుల స్థానంలో ప్రజల సామూహిక శ్రేయస్సును సాధించిపెట్టే వ్యక్తి స్వేచ్ఛను సమూలంగా హరించివేసిన కమ్యూనిస్టు నియంతలు అధికారాన్ని చేపట్టారు. సామూహిక జనహితం అనేది ఎంతటి తియ్యటి పదమో, మరెంతటి భూతలస్వర్గ ధామమో దాని వాస్తవస్థితిలో దానిని సాధించడం కూడా అంతటి కష్టతరమైన విధానం. సామూహిక సంక్షేమంకోసం వ్యక్తిగత సుఖాల త్యాగాలకు ప్రజలను సిద్ధంచేయడం ద్వారానే వారి సంపూర్ణమైన మమేకతతో కూడిన భాగస్వామ్యం ద్వారా మాత్రమే సాధించగల లక్ష్యాన్ని నిరంకుశ పదఘట్టనల ద్వారా కృత్రిమ మార్గంలో కమ్యూనిస్టు పాలకులు సాధించబూనారు. ఫలితంగా లోలోపల అసంతృప్తిజ్వాలలు రగిలి మొత్తం కమ్యూనిస్టు ప్రపంచాన్నే దహించివేసే స్థాయికి నాల్కలు చాచుకున్నాయి. ఈ కీలల సెగలు పొగలను వసిగట్టిన శ్రీ గోర్బచెవ్ గ్లాస్‌నోస్ట్ అమృతబాండాలను సృష్టించి తన ప్రజలకు పంచిపెట్టదలిచాడు.

సోవియట్ యూనియన్‌లో ఏకపార్టీ గుత్తాధిపత్యాన్ని, ప్రభుత్వ యాజమాన్యాన్ని బద్దలుచేస్తూ బహుళపార్టీల వ్యవస్థను, వ్యక్తిగత ఆస్తి హక్కును, ప్రయివేట్ వాణిజ్యాన్ని నెలకొల్పిన తరువాత ప్రపంచంలో కమ్యూనిస్టు పెట్టుబడిదారీ వ్యవస్థలనే రెండు పరస్పరాభిముఖమైన కూటాల ప్రపక్షే మిగలదు. చైనా, ఉత్తర కొరియా, క్యూబాలవంటి దేశాలలో కమ్యూనిస్టు వ్యవస్థలు బతికివున్నప్పటికే అవి పెట్టుబడిదారీ దేశాలకు పోటీకక్షులుగా మనగలిగేటంత బలమైనవి కానేరవు. పెట్టుబడిదారీ ఆర్థికసూత్రాల ప్రభావం వల్ల చైనాలో కమ్యూనిస్టు వ్యవస్థ కోటలు బీటలు వారుతూ వున్నాయి. అందుచేత భావిప్రపంచం పరస్పర విరుద్ధకూటములుగా చేరివున్నా ప్రస్తుత స్థితి నుంచి పూర్తి భిన్నమైన దశకు చేరుకోనున్నది. సామాజిక వ్యవస్థాపరమైన వైరుధ్యాలు నన్నగిల్లిపోయే స్థితిలో అగ్రరాజ్యాల పోటీ కూడా అంతరించిపోవలసి వుంటుంది. ఇంతకాలం ఒకరినిచూసి ఒకరు భీతిల్లి వందలవేల కోట్ల డాలర్లు, రూబుల్లు వెచ్చించి నిర్మించుకొని నిల్వచేసుకొన్న మహా మారణాయుధాగారాల అవసరం కూడా తొలగిపోతుంది. యుద్ధపిశాచుల ఉన్మత్త వ్యూహాల అక్కర తీరిపోతుంది. అటువంటి అనూహ్య పరిణామాలకు పాశ్చాత్య ప్రపంచం సంసిద్ధం కావలసివుంది. 'స్టార్ వార్స్' అంటూ అంతరిక్ష యుద్ధవ్యూహాల చిత్రిత స్వప్నాలను కంటూ వున్న అమెరికా నేతలు రానున్నది ఒక పెను సవాలు అని గుర్తించవలసివున్నది. మోసపూరితమైన వాణిజ్య ఉచ్చులద్వారా సంపాదిస్తున్న అపార ధనరాసులన్నింటినీ ఆయుధాల నిర్మాణానికి వెచ్చించి ప్రపంచ జనాభాలో అధికశాతాన్ని ఆకలి, దారిద్ర్యాలలో పడవేస్తున్న ప్రస్తుత ప్రచ్ఛన్న యుద్ధతంత్రానికి స్వస్తి చెప్పవలసిన చారిత్రక కర్తవ్యాన్ని పాశ్చాత్య ప్రభువులు గుర్తించవలసి వున్నది.

సోవియట్ యూనియన్‌లో స్వేచ్ఛారహిత ఏకపక్ష నియంతృత్వానికి నీళ్లు వదలుతున్న మిహాయిల్ గోర్బచెవ్ అక్కడ పరిస్థితులను పాశ్చాత్య పెట్టుబడిదారీ విధానాలవైపు పరుగులు తీయడానికి అనుమతిస్తారా లేక ప్రపంచంలో నేడు ఏ దేశంలోనూ లేని సిసలైన ప్రజాస్వామికవ్యవస్థ అంటే సామూహిక ప్రయోజనమూ, పరిమితులకు లోబడని వ్యక్తి స్వేచ్ఛ ప్రమాదకరంకాని వాణిజ్య పోటీ కలగలసిన విమోక్ష వ్యవస్థకోసం మేధోమథనం చేసి శ్రమిస్తారా అనేది వేచి చూడాలి. తమది ప్రజాస్వామిక వ్యవస్థలని చెప్పుకొంటున్న పాశ్చాత్య దేశాలలో వున్నది పెట్టుబడిదారీ వ్యవస్థే గానీ ప్రజాస్వామిక వ్యవస్థ కాదు. బహుళపార్టీలు, స్వేచ్ఛాయుతమైన ఓటుహక్కు వున్నంతమాత్రాన ప్రజాస్వామ్యం వెలసినట్లు కాదు. విస్తృత ప్రజా ప్రయోజనాలు బలితీసుకొంటున్న ప్రయివేట్ వాణిజ్య లాభాలవ్యవస్థ ఎంతమాత్రం ప్రజాస్వామికవ్యవస్థ కానేరదు. వ్యక్తి అపరిమిత స్వేచ్ఛకు, ప్రయివేట్ వాణిజ్య లాభాలకు నహేతుకమైన పరిమితులు విధించి సామాజికులలో నమిష్టి తత్వాన్ని పాదుకొల్పినప్పుడే నిజమైన ప్రజాహిత వ్యవస్థ నెలకొంటుంది.

నక్సలైట్ల సమస్యలో చెన్నారెడ్డి చొరవ

(గత సంచిక తరువాయి)

ఎన్‌కౌంటర్ల మరణాల విషయం టి.ఎల్.ఎన్.రెడ్డి కమిషను విచారణకు నివేదిస్తామన్నారు. నక్సలైట్లు, విప్లవ భావాలు కలవారి సభలపై నిషేధాన్ని తొలగించారు. కొద్దిరోజుల క్రితమే విప్లవ రచయితల సంఘంవారు (విరసం) రాజధాని హైదరాబాద్‌లో తమ సభను జరుపుకోగలిగారు. పది సంవత్సరాలు అజ్ఞాతంలో వున్న నక్సలైటు నాయకుడు శ్రీ కె. సత్యమూర్తి (శివసాగర్) బయటకువచ్చి సభలలో పాల్గొనడం, పత్రికా ప్రకటనలు చేయడం ప్రారంభించారు. శ్రీ గద్దర్ మొదలైన వారిని విడుదల చేస్తామంటున్నారు. శ్రీ కొండపల్లి సీతారామయ్య తదితర నక్సలైట్ల నాయకులు చర్చలకు వస్తే, ప్రభుత్వం వారిని అరెస్టు చెయ్యదన్నారు. వారు కోరిన ప్రదేశంలో సురక్షితంగా ప్రభుత్వం వారిని వదిలివెడుతుందని ప్రకటించారు. ప్రజానీకంలోని వివిధవర్గాల ప్రజల అభిప్రాయాలను, సలహాలను, నక్సలైట్ల సమస్య పరిష్కార సందర్భంగా, శ్రీ చెన్నారెడ్డి స్వీకరిస్తున్నారు. ఇవన్నీ శ్రీ చెన్నారెడ్డి చిత్తశుద్ధికి నిస్సందేహంగాప్రబలమైన సాక్ష్యాలు.

భూ సమస్యతో ప్రారంభమైన నక్సలైట్ల ఉద్యమాన్ని పరిష్కరించే యత్నంలో, ప్రథమంగా ప్రభుత్వం రైతు కూలీ సమస్యలను పరిశీలించాలి. బినామీదార్ల ఆక్రమణలో, అనుభవంలో గిరిజనుల భూములున్నాయి. వెనుకబడిన ప్రాంతాలలో పేద ప్రజలకు చెందిన భూములు ధనికుల అధీనంలో వున్నాయి. ఆవశ్యకతను బట్టి, చట్టంలో అవసరమైన మార్పులు చేసి, బీదవారికి, పేద పట్టాదారులకు, వారి భూములు వారికి చెందేలా చేయడం, తక్షణావసరం.

చట్టానికి, మెరుగుపూత మార్పు అను సూచిస్తూ, ఫ్యూడల్ విధానానికి అంకితమైన తెలుగుదేశం ప్రభుత్వం, సుప్రీంకోర్టు సూచనలను కాదని- భూసంస్కరణలకు సమాధికట్ట ప్రయత్నించింది. అర్థవంతమైన భూసంస్కరణలను, అవశ్యంగా నేటి కాంగ్రెసు (ఐ) ప్రభుత్వం చేపట్టడం, తన పవిత్ర కర్తవ్యం. తెలుగుదేశం ప్రభుత్వం పొరపాట్కులను, భావస్వాతంత్ర్యాన్ని తన ఉక్కుపాదాలతో పాతాళానికి దిగద్రొక్కింది. నిష్పాక్షికంగా, నిర్మలమైన హృదయంతో పొరపాట్కులను, భావస్వాతంత్ర్యాన్ని శ్రీ చెన్నారెడ్డి ప్రభుత్వం పరిరక్షించగలదన్న ఆశ నేడు రాష్ట్రంలో విగురించింది.

ఇది దినదినాభివృద్ధి చెందుతుందని ప్రజానీకం ఆశిస్తున్నది. పొరపాట్కులు రక్షింపబడినప్పుడు, భావ స్వాతంత్ర్యం వికసించినప్పుడు మాత్రమే, రాష్ట్రంగాని, దేశంగాని, సాంఘిక, ఆర్థికరంగాలలో ముందడుగు వేయ వీలుపడుతుంది.

నక్సలైట్లకు, ప్రజానీకానికి, కాంగ్రెస్ వారికి కూడా ఆశ్చర్యం కలిగించేలా, అనూహ్యమైన రీతిలో శ్రీ చెన్నారెడ్డి నక్సలైట్ల సమస్య పరిష్కార విషయాన్ని చేబట్టారు.

హింస ప్రతి హింసకు దారితీస్తుంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ద్వారా, నక్సలైట్లు తమ ఉన్నతాశయాల సాధనకు ఉపక్రమించడం సహేతుకం. అది విజ్ఞతతో కూడిన చర్యకాగలదు. రాష్ట్ర ప్రజలు కాని, దేశ ప్రజలు కాని నక్సలైట్ల "సాయుధ పోరాటం," సిద్ధాంతానికి వ్యతిరేకులు. సాయుధపోరాట సిద్ధాంతం ద్వారా "హింస, ప్రతిహింస"కు అవకాశం ఇవ్వడం తప్ప, లక్ష్యసాధన విషయంలో పురోగతి వుండదు. హింసాయుత విధానాల ద్వారా, విప్లవాల ద్వారా అధికారంలోకి వచ్చిన తూర్పు యూరపు దేశాలలోని కమ్యూనిస్టు పార్టీల వ్యవహార సరళిలో కూడా విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. నియంతృత్వ, హింసాయుత విధానాలను విడనాడి, ప్రజాస్వామ్య పంథాలో పయనిస్తున్నాయి. కమ్యూనిస్టు ప్రపంచానికి ఆరాధ్య దైవంగా భావించబడే సోవియట్ యూనియన్‌లో చారిత్రాత్మకమైన మార్పులు వస్తున్నాయి. కమ్యూనిస్టు దేశాలలో ప్రజలు- తమ అసమ్మతి ప్రదర్శనకు, తమ కోర్కెల సాధనకు "నిరాహారదీక్ష" ఆయుధాన్ని చేపడుతున్న అపూర్వ సంఘటనలను మనం చూస్తున్నాం.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పాలు పంచుకొని, తమ అభ్యుదయ భావాల సాధనకు .నక్సలైట్లు కృషి చేయడం హర్షింపదగిన విషయంకాగలదు. సోషలిజం, కమ్యూనిజం, మార్క్సిజంను గురించి మాట్లాడే వారే తప్ప- మనసా, వాచా, కర్మణా వాటి అమలుకు పాటుపడే వారు కనీసం ఐదు శాతం అయినా వున్నారా? 5 శాతం వున్నా, సాంఘిక, ఆర్థిక సంస్కరణలు కొంత వరకైనా అమలు జరిగేవి. కార్యదీక్షకు, ఆశయాలకు, సాహసానికి, త్యాగనిరతికి, స్వచ్ఛంద సేవకు, అంకితభావానికి ఎంతో పేరుగాంచిన నక్సలైట్లు, జాతీయ ప్రధాన జీవన స్రవంతిలో కలిసి, హింసను విడనాడి, ప్రజాస్వామ్య పార్లమెంటరీ వ్యవస్థలో పాల్గొని, ప్రజలకు ఎంతో సేవచేయగలరు. నక్సలైట్ల హింసా విధానాన్ని ప్రజలు ఖండిస్తారు.

వారిలోని మంచి గుణాలను ప్రశంసిస్తారు. అనే విషయాన్ని వారు తెలుసుకోవాలి. శ్రీ చెన్నారెడ్డి అభ్యూహాన్ని అందుకొని హింసా విధానానికి స్వస్తి చెప్పి, చర్చలలో వారు పాల్గొనాలి.

నక్సలైట్ల విషయంలో డా.చెన్నారెడ్డి తీసుకొన్న నిర్ణయం సాహసోపేతమైనది. అంతేకాదు, అది మహత్తర నిర్ణయం. శ్రీ చెన్నారెడ్డి అభినందనీయులు.

-మన్నంబాలకృష్ణరావు

ఆస్పత్రిలో 'నూరేళ్లు నిండాయి'

ఇది చదివి చిన్న వయసులోనే ఎవరో మరణించారనో, లేక పోతే డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ఒక ప్రాణం పోయిందనో అనుకొంటే పొరపాటు పడ్డట్లే. ఎందుకంటే ఎవరైనా మరణిస్తే నూరేళ్లూ నిండాయి అనడం మనకు పరిపాటి

అయితే అమెరికాకు చెందిన మార్తా నెల్సన్‌కు మాత్రం నిజంగానే ఆస్పత్రిలో నూరేళ్లు నిండాయి మెదడుకు సంబంధించిన వ్యాధితో మార్తా తన నాలుగవ ఏట ఓహియో రాష్ట్రంలోని ఒక ఆస్పత్రిలో 1875లో చేరింది. అయితే దిన దినగండం నూరేళ్ళు ఆయుష్షు అన్నట్టు ఆ వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రిలోనే వంద సంవత్సరాల పాటు గడిపింది. చివరకు 1975లో మార్తా తన నూటనాలుగవ ఏట ఆస్పత్రిలోనే మరణించింది నరులకు నాలుగు దశలు అన్నట్టు ఆమె బాల్య, యౌవన, కౌమార, వార్ధక్య దశలు ఆస్పత్రిలోనే గడిచిపోయాయన్నమాట.



వజ్రాల పల్లకిదోయ్, అది కొనగల కుబేరులెవ్వరు?

అందరూ పల్లకీ ఎక్కితే మోసేవారెవరు? అనే ప్రశ్న పదే పదే వినబడుతుంటుంది అయితే ఈ ఫొటోలో వున్న పల్లకిని అందరూ మోసేస్తారు. మోయాలని ముచ్చటపడతారు కూడా అయితే దీని ధరను మోయడం మాత్రం కలియుగ కుబేరులకే సాధ్యం. ఈ బుల్లిపల్లకి ఖరీదు 11 కోట్లు, అక్షరాలా పదకొండు కోట్ల రూపాయలు.

వజ్రాలు, ప్లాటినం, బంగారం, వెండి మాత్రమే ఉపయోగించి జపాన్‌వారు దీన్ని తయారుచేశారు 15935 క్యారెట్ల వజ్రాలు మొత్తం ఈ పల్లకిలో పొదిగారు.

దీని పొడవు 16, వెడల్పు 9, ఎత్తు 6 సెంటీమీటర్లు

మంచి మాట

మనుష్యుడు ఒక నటకుడు. మనిషిగా చేసిన నటన అబద్ధము. ఆయనలోనే జంతు స్వభావమే నిజము.

- లియమ్ సరోయన్

అడవిబిడ్డల గుండెలో చిరనుమల్లెల సంపద్భుజ్జ

చిరకాలంగా అమాయకత్వంలో పడి ఉండి దళారుల దోపిడీకి, దౌర్జన్యాలకీ గురౌతున్న గిరిజనుల జీవితాల్లో ఇప్పుడిప్పుడే వెలుగు కిరణాలుచొరబడుతున్నాయి. ఆ అడవి బిడ్డల చిన్నారుల జీవితాల్లో అమాయకపు చిరునవ్వులు విరబూస్తున్నాయి.

1964లో ప్రభుత్వం గిరిజన ప్రాంతాలను గుర్తించినప్పటికీ అభివృద్ధి విషయం మరుగున పడిపోయింది. 1970 వరకు దాదాపు ఎలాంటి అభివృద్ధి జరగలేదని చెప్పాలి. ఇటీవల ప్రభుత్వం సమీకృత గిరిజనాభివృద్ధి పథకాలను చేపట్టిన తరువాతనే ఆశించినంత అభివృద్ధి జరగకపోయినప్పటికీ అభివృద్ధి పథంలోకి ప్రాంతాలు ప్రవేశించాయి.

ఇటీవల కృష్ణాజిల్లా పాతికేయుల తూ.గోదావరి పర్యటనలో రంపచోడవరం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి శ్రీ టి.వి. రమేష్, సబ్ కలెక్టర్ శ్రీ ఎస్.కె. ప్రసాద్‌లు అందించిన సమాచారం. ఏర్పాటు చేసిన పరిశీలనా కార్యక్రమంలో ఈ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు సాగుతూండడం కనిపించింది.

సాధారణంగా గిరిజన ప్రాంతంలో వ్యవసాయం తక్కువ. అంతా కొండలూ, మిట్టలూ, దానికి తోడు గిరిజనులు అమాయకులు కావడంతో ఉన్న అతి తక్కువ వనరులను కూడా ఉపయోగించుకొనే తెలివి లేటలూ, అవకాశాలు వారికి లేవు. ఆ ప్రాంతంలో అక్కడి ప్రజలకు కావాల్సిన ఆహారంలో 30, 40శాతం మించి ఉత్పత్తి జరగడం లేదు. దానితో గిరిజనులు నిత్యావసర వస్తువుల కోసం దళారులనూ, వడ్డీ వ్యాపారులను ఆశ్రయించవలసి వస్తున్నది. అమాయక గిరిజనుల రక్తం పీల్చి, బస్తా కుంకుళ్ళకూ, మణుగు చింతపండుకూ, ఒక్క రూపాయో కాస్త మాహో, వార్తికి దొరకని అలాటి మరే వస్తువుల్లో ఇచ్చి నిలువుదోపిడీ చేసేవారు. ఈ పరిస్థితులనుండి దోపిడీ నుండి వీరిని విముక్తి చేయటం కోసం ఎన్నో ఉద్యమాలు, ఆందోళనలూ సాగాయి. ఫలితంగా ప్రభుత్వం అప్పటికప్పుడు కొన్ని చట్టాలు చేయటంతో పాటు ఇటీవలి కాలంలో గిరిజనాభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తోంది.

రంపచోడవరం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలో రంపచోడవరం, మారేడుపల్లి, దేవీపట్నం, గంగవరం, అడ్డతీగల రాజవమ్మంగి, వై. రాయవరం మండలాలు ఉన్నాయి. ఇవిగాక, పర్తిపాడు, కోటనందూరు, శంఖవరం, ఏలేశ్వరం మండలాలలోని 40 గ్రామాలు కూడా ఈ పరిధిలోకే వస్తాయి. దట్టమైన అడవులతో రెండువేల నుండి 4 వేల అడుగుల ఎత్తు ఉన్న కొండలతో కూడిన 4191.65 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన గిరిజన ప్రాంతం (జిల్లాలో 38.2 శాతం గిరిజన ప్రాంతమే)లో కలప, వెదురు, చింతపండు, కుంకుళ్ళు, జిగురూ, తేనే, శీకాయి, కొండ చీపుళ్ళు, అడ్డాకులు, బీడీ ఆకులు లభిస్తాయి. ఇవే అక్కడ లభించే వంటలు.

608 గ్రామాలు, 71 శివార్లుగా ఉన్న ఈ ప్రాంతాన్ని 133 గ్రామపంచాయతీలుగా నిర్మించారు. ఈ ప్రాంతంలో 38,384 కుటుంబాలు ఉండగా అందులో 27,892 గిరిజన కుటుంబాలు!

వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న వారిలో 28,983 వ్యవసాయదారులూ, 23,220 మంది వ్యవసాయ కూలీలు చేరి ఉన్నారు. గిరిజనుల అభిరుచికి అనుగుణంగానే వారి ఆర్థిక అభివృద్ధికి సహాయపడే విధంగానే ఇంటిగ్రేటెడ్ డ్రైబల్ డెవెలప్‌మెంట్ అథారిటీ (ఇ.టి. డి.ఎ.) ప్రతి కుటుంబానికి పెట్టారు (2న్నర ఎకరాలు) భూమిని కేటాయించి పండ్ల తోటల పెంపకం ప్రారంభించింది. ఎకరాన్నర భూమిలో జీడిమామిడి, కమలా, నిమ్మతోటలూ, మిగిలిన ఎకరం భూమిలో మామిడి, జామ, కుంకుడు, సపోటా, కోవెల జిగురు (గమ్ కరియా).

పండ్ల తోటల పెంపకం క్రింద ఒక్కో రైతుకు రు. 8500లు ఖర్చు పెడుతున్నారు. ఈ వెచ్చింపు 5సార్లుగా జరుగుతుంది.

మొదటి ఏడాది రు. 2370లు, రెండోసం. రు. 2650లు, మూడో సం. రు. 1680లు, నాల్గవ సం. రు.. 1520లు, ఐదో సం. రు. 280లు. ఖర్చు చేయడం జరుగుతుంది. ఈ ఖర్చు గోతులు తియడానికి, మొక్కలు, పురుగు మందులు, ఇతర పనులపై ఖర్చు పెడతారు. 5ఏళ్ళ తరువాత ఈ తోటలు ఫలస్థితికి వచ్చి గిరిజనులు బతకడానికి ఉపయోగపడతాయి. ఈ ఐదేళ్ళ కాలంలో వారు శ్రద్ధగా పనిచేయడానికి గానూ, 75 మొక్కలు సంరక్షించుకునే ప్రతి గిరిజన రైతుకు రు. 100లు భృతిగా ఇవ్వడం జరుగుతున్నది. అందులో నగదనం, నగం బియ్యం రూపంలో ఇస్తారు. 8500 రూపాయలలో 50శాతం సబ్సిడీ రూపంలోను, 20 శాతం మార్జిన్ సొమ్ము రూపంలోను, 30 శాతం బుణంగాను ఉంటుంది.

19000 మంది ఈ పండ్ల తోటలు పెంచుతున్నారు. ఈ పథకం క్రింద 11కోట్ల 97లక్షల రూపాయలు వెచ్చించడం జరిగింది.

గిరిజనుల జీవితాలను సామాన్య జనజీవనంలో మమేకం చేయడం కోసం ప్రభుత్వం ముమ్మరంగా కృషిచేస్తోంది. మన్య ప్రాంత వ్యవసాయ అభివృద్ధి కోసం జాతీయ నూనె గింజల పథకం, జాతీయ పప్పు దినుసుల పథకం, మెట్ట పంటల అభివృద్ధి పథకం, డ్రైలాండ్, మొక్క జొన్న, పొన్న పథకాలు ప్రధాన పథకాలుగా ఉన్నాయి. ఈ పథకం మొత్తం రు. 3,22,210లు కాగా, ఐ.టి.డి.ఎ. అందులో 10శాతం ఖర్చు భరించింది.

ఈ అన్ని రకాల వ్యవసాయ అభివృద్ధి పథకాల క్రింద చెప్పించే కర్చుకూ, గిరిజనులు పడే శ్రమకు ఫలితంగా ప్రస్తుతం ఉన్న గిరిజనుల ఆయువుపట్టైన పంట శాతాన్ని 4 శాతం నుంచి 80 శాతానికి పెంచాలని రంపచోడవరం ప్రాంత సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ అధికారి శ్రీ రమేష్ దృఢ నిశ్చయంతో చెప్పారు.

గిరిజనులు తల దాచుకోవడానికి, వారి నిత్య జీవనం సవ్యంగా సాగటానికి, ఉంటానికి గూడూ, వడ్డటానికి దారి కోసంకూడా 1984లో రంపచోడవరం ప్రధాన కేంద్రంగా గిరిజన సంక్షేమశాఖ ఇంజనీరింగ్ విభాగాన్ని కూడా ప్రారంభించింది.

ఈ నిర్మాణ పథకాల క్రింద రు. 4 48కోట్లు అంచనా వేయగా, మంజూరైన 4.7కోట్ల రూపాయలతో నిర్మాణపు పనులు ప్రారంభించి చేస్తున్నారు రు. 87.27లు ఖర్చు చేసి 20భవనాలు నిర్మించి 12 ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేశారు మిగిలిన 8 భవనాలలో బాలుర వసతి గృహాలు ఏర్పాటు చేశారు.

35లక్షల ఖర్చుతో ఎనిమిది బాలికల వసతి గృహాలకు శాశ్వత భవన నిర్మాణం చేపట్టగా, అడ్డతీగల, రంపచోడవరం ప్రాంతాలలో భవనాలు పూర్తి అయ్యాయి. మిగిలినవి ఈ సంవత్సరాంతానికి పూర్తవుతాయి. ఇంకా ఆరోగ్య కేంద్ర భవనాలు, సిబ్బంది వసతి గృహాలు దశలవారీగా నిర్మించబడతాయి

(మిగతా రేపటి సంచికలో)

కొల్లూరి వెంకట్

అయొడిన్ లోపంవల్ల అనేకరుగ్మతలు

ఏర్పే దశాబ్దంలో ప్రపంచం మొత్తం మీద ఎనభై కోట్ల మంది అయొడిన్ లోపించడంవల్ల కలిగే రుగ్మతలతో బాధపడే అవకాశం వున్నట్టు "యునిసెఫ్" పరిశీలనవల్ల తెలుస్తోంది.

అయొడిన్ లోపించినవారిలో కోటీ తొంభై లక్షల మందికి గొంతుమీద కణుతులు ఏర్పడడం, ముప్పై లక్షల మందికి శారీరక వైకల్యం, ఇంకా అనేక లక్షల మందికి మేధాశక్తి లోపించడం జరుగుతుంది.

అయొడిన్ లోపించడంవల్ల మెదడు, శరీరం తిరిగి బాగుచేయలేనంతగా చెడిపోతాయి. ఘట్టుకతోనే తీవ్రమైన అయొడిన్ లోపం వున్న పిల్లలు శారీరక లోపాలకు, బుద్ధిమాంద్యానికి లోనవుతారు. చిన్నపిల్లలకు తక్కువ మోతాదులో అయొడిన్ లోపించినా వారు చదువులో మరుకుదనం చూపించలేరు. పెద్దవాళ్లయిన తరువాత కూడా వీరిలో ఉత్పాదక శక్తి తక్కువగా వుంటుంది.

అయొడిన్ తక్కువగా వుండే స్త్రీలు గర్భస్రావానికి గురికావడం, నెలలు నిండకుండానే ప్రసవించడం జరుగుతుంది. వీరికి పుట్టిన పిల్లలలో ఎక్కువమంది పసితనంలోనే మరణించే ప్రమాదం కూడా వుంది.

మనవాడే వంట ఉప్పులోనో, నీటిలోనో అయొడిన్ కలపడం, అయొడైజ్డ్ ఆయిల్ ఇంజక్షన్లు చేయించుకోవడం, క్యాప్సూల్స్ వేసుకోవడం వంటి సులభమైన, తక్కువ ఖర్చు అయ్యే చర్యలు తీసుకోవడం ద్వారా ప్రపంచ జనాభాలోని ఆరోవంతు మంది ప్రజలను అయొడిన్ రుగ్మతల బారినుంచి కాపాడవచ్చు. ఈ రుగ్మతల నివారణకు అనేక దేశాల్లో ఉప్పును అయొడైజ్ చేయడానికి క్రమబద్ధమైన ప్రయత్నాలు జరిగాయి. అయితే అయొడైజ్ చేయడానికి సంబంధించిన చట్టాలను ఉప్పు ఉత్పత్తిదారులు అనుసరించకపోవడంవల్ల ఈ ప్రయత్నాలు ఆశించిన ఫలితాలను ఇవ్వడంలేదు.

1983 నుంచి భారతదేశం అయొడైజ్డ్ ఉప్పు ఉత్పత్తిని ఏడురెట్లు అధికం చేసింది. దీనివల్ల అయొడిన్ లోపంవల్ల కలిగే రుగ్మతలు తగ్గుముఖం పట్టిన కొద్ది దేశాలలో భారతదేశం కూడా వుంది. 1992 నాటికి ఉప్పు సరఫరాలన్నిటినీ అయొడైజ్ చేయాలని భారతదేశం లక్ష్యంగా పెట్టుకొంది.

రాకండి సత్రాలకి

కళ్యాణ మంటపాలలో పెళ్ళిళ్ల చేయడం ఈనాటి నాగరికత. కళ్యాణ మంటపాల యజమానులు హేమా హేమీలైనప్పటికి వాటి నిర్వహణ మరీ అధ్వాన్నంగా వున్నది.

చాలినన్ని నీళ్లు లేనందువల్ల వాటి నిర్వాహకులు నీటి బాధ్యతలు కాంట్రాక్టు పద్ధతిన అప్పజెప్పితే నీళ్ళు తెచ్చేలారీ వారు ఏ వాడ నుండి ఏ పరిస్థితిలో నీటిని తెస్తారో దేవుడికే తెలియాలి. వంట వాళ్లని చూడటానికే మరీ అసహ్యంగా వుంటారు. రుచికరమైన భోజన వసతి సదుపాయాలు శూన్యం. ఎన్నో పెళ్లిళ్లలో భోజనాల విషయంలో అతిథులు నిరాశలకు గురిఅవుతున్నది మామూలే. పైగా వంట సామాగ్రి, తినుబండారాలు, ఆహారం వృధాగా ఖర్చు కావడమే కాక దారినపోయే వారు అందరూ భోజనాలకి రావడం, పనివారు పప్పు, నూనె, బియ్యము మొదలైనవి స్వాహా చేయడం ఇవన్నీ మామూలే. ఎక్కడో పెళ్లికూతురు, ఎక్కడో పెళ్లి కుమారుడు వేరే వూర్లో వచ్చి వూరెగింపు వస్తే వాళ్ల గురించి పురప్రజలకు ఎవరని తెలుస్తుంది.

వారి వారి వూర్లలో పెళ్లిళ్లు చేస్తే వైభవంగానూ వుంటుంది, అడ్డి సామాన్లు, సామగ్రి రవాణా ఖర్చు, పందిరి, దీపాలంకరణ ఖర్చు వేల సంఖ్యలో బాడుగలువుండవు. పైగా శుభ్రమైన భోజనము, ఒకరి కొకరికి నదవగాపాన ఏర్పడుతుంది.

అందుకే రాకండి సత్రాలకూ, కళ్యాణ మంటపాలకు.

-యన్. గోవిందరెడ్డి,
చర్చివీధి, చిత్తూరు.

గ్రామోదయబాధితులు

రాష్ట్రంలో ఏ ఉపాధి ఆస్తులూ లేని నిరుద్యోగులకు గ్రామోదయ పథకం పేరుతో ప్రభుత్వం రుణాలిచ్చింది. ఈ రుణాలుతీసుకొని వ్యాపారాలు చేసిన వారు చిత్తుగ

పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ

(సివిల్ కన్‌స్ట్రక్షన్ యూనిట్) సివిల్ ఇంజనీరింగ్ డివిజన్ నం.III
ఎఫ్.ఆర్.ఎల్. క్యాంపస్, మల్లేశ్వరం, బెంగుళూరు - 560 003

కోయంబత్తూరువద్దగల అటవీపరిశోధన కేంద్రంనకు ప్రస్తుతంగల రెండంతస్తుల భాగంమీద అదనపు అంతస్తు మరియు మూడవ అంతస్తులో వెనుకభాగం (rear wing)ను స్టీలుతలు మరియు ఎల్జిర్రిఫికేషన్‌తోసహా నిర్మించుటకై (అంచనా ఖరీదు రూ 38,98,799/- సి.పి.డబ్ల్యు.డి.కి చెందిన ఆమోదిత మరియు అర్హులైన కాంట్రాక్టర్లనుండి మరియు ఎం.ఇ.ఎస్ రైల్వేలు, పి.డబ్లు.డి. మరియు తమిళనాడు పి.డబ్ల్యు.డి. యొక్క ఆమోదిత జాబితాలోగల వారినుండి సీలువేసిన టెండర్లు ఎక్జిక్యూటివ్ ఇంజనీర్‌చే 28-2-90 నాడు మ. 3 గంటల వరకు అందుకోబడి, అదేరోజు మ. 3 30 గంటలకు తెరువబడును. పనిపూర్తికి అనుమతించిన కాలం 13 నెలలు

గత ఐదేండ్లకాలంలో ఒక్కొక్కటి 20 లక్షల రూపాయల విలువగల ఇటువంటి పర్యావరణగల ఎయిలను సంతృప్తికరంగా నిర్వహించినట్లు ప్రభుత్వశాఖ/ సంస్థలనుండి డాక్యుమెంటరీ రిజర్వేషన్ చూపినప్పుడే నాన్ సిపిడబ్ల్యుడి కాంట్రాక్టర్లకు టెండరు ఫారములు జారీచేయబడును. ధరావత్తుసొమ్ము రూ.2 0,000/-లకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డిపాజిట్‌చేసి ఆ మీదట పొందిన చలానుగాని లేదా రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాచే పామీ ఇవ్వబడిన ఒక షెడ్యూల్డు బ్యాంక్‌యొక్క డిమాండ్ డ్రాఫ్టు లేదా డిపాజిట్ ఎట్ కాల్ రిసీట్‌ను టెండరుతోపాటు అందజేయవలెను. నిబంధనలు మరియు టెండరు ఫారములను రూ.150/- + ఎస్.టి. చెల్లించి ఇట్టేసిసేతో కరభాస్తు పెట్టుకొని 26-2-90 వరకు అన్ని పనిరోజులయందును ఫ్రా 4 గంటలవరకు పైవారి కార్యాలయంనుండి పొందవచ్చును.

పైన చెప్పిన ప్రకారం ధరావత్తుసొమ్ము చెల్లించని కాంట్రాక్టర్ల టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును

davp 601(126)-89

జిల్లావిద్యాశాఖాధికారిగారి కార్యాలయము అనంతపురం

ఆర్ సి నెం 10372-ఎ10/89. తేది. 3.2.1990

అనంతపురం జిల్లాలోని 11 (పదకొండు) ప్రాజెక్టు ఆఫీసర్ల (అనియతవిద్య) అధీనములో వున్న అనియతవిద్యా కేంద్రములకు బోధనా పరికరములు సరఫరా చేయుటకు రిజిష్టరు చేయబడిన కంపెనీల నుండి సీలువేసిన టెండర్లు కోరడమైనది.

నిబంధనలు

1. సీలువేసిన టెండర్లు ఈ కార్యాలయమునకు 21.2.1990 తేది సాయంత్రము 3 00 గంటల లోపల చేరవలెను.
2. టెండరు షెడ్యూలు ఫారము పొందుటకు రూ. 10.00 (అక్షరాలా పది రూపాయలు మాత్రమే) క్రింద కనబరిచిన హెడ్ ఆఫ్ అకౌంటుకు చలానా ద్వారా చెల్లించవలయును.
Name of Account:-0202- Education - Sports and Arts Cultural - 01 - General Education - 201 - E1o. Edn.- 81 other receipts.
3. టెండరు విలువలో రూ. 5,000లు ఇ.ఎం.డిపాజిటుగా డి.డి.లేక బేంకరు చెక్కు జిల్లా విద్యాశాఖాధికారి, అనంతపురం వారి పేరిట తీసికొని టెండరుతో జతపరచవలయును
4. ఇ ఎం డిపాజిటు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు.
5. ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ మరియు సేల్సుటాక్సు క్లియరెన్స్ టెండరుకు జతపరచవలయును
6. అనంతపురం జిల్లాలోని పదకొండు అనియతవిద్య ప్రాజెక్టు ఆఫీసర్ల కార్యాలయములకు టెండరుదారుడు తమ స్వంత ఖర్చులపై బోధనా పరికరములు సరఫరా చేయవలయును
7. టెండరు షెడ్యూలు ఫిబ్రవరి 10వ తారీఖునుండి 19వ తారీఖు వరకు కార్యాలయపు పనివేళలందు జారీ చేయబడును.
8. టెండర్లు 21 2 1990 సాయంత్రం 5.00 గంటల వరకు ఈ కార్యాలయములో స్వీకరించబడును.
9. 21 2 1990వ తేదీవాడు 3.30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షములో జిల్లావిద్యాశాఖాధికారి, అనంతపురంవారిచే గాని లేక వారిచే అనుమతి పొందిన అధికారుచేగాని టెండరు పరిశీలించబడును.
10. నమూనాలు శాంపిల్సు మరియు వాటి నాణ్యతను 21.2.1990 తేదివాడే జిల్లా విద్యాశాఖాధికారి, అనంతపురం కార్యాలయములో పరిశీలించబడును.
11. పైనుంటి నోటీసు లేకుండ టెండరు వాయిదా వేయుటకుగాని, లేక దాఖలు చేయబడిన టెండర్లు రద్దు చేయుటకుగాని టెండరు విలువను తగ్గించుటకు లేక హెచ్చించుటకు ఈ క్రింద సంతకందారువకు పూర్తి అధికారము కలదు.

పత్రికలలో ప్రకటించిన తప్పులకు ఈ కార్యాలయము వారు బాధ్యులు కారు.

స్థలము అనంతపురం
తేది. 3 2 1990.
తెలుగునమాచారం RO No. 134/Ad1/c2/90.

సం. శ్రీనివాసులు
జిల్లావిద్యాశాఖాధికారి,
అనంతపురం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పట్టుపరిశ్రమశాఖ

సహాయ సంచాలకులవారి కార్యాలయము
పట్టుపరిశ్రమశాఖ, వికారాబాద్.

పత్రికా ప్రకటన

లేఖ సంఖ్య I406/84/ఇ తేది:19-1-1990

విషయము :పట్టుపరిశ్రమ - వ్యవస్థాపక విభాగము - శ్రీ జి.సంగప్ప అపరేటివ్, విధికి గైరుహాజరుగురించి

నిర్దేశము -1)అతని సెలవు పత్రము తేది:4-8-1984
2) టెలిగ్రామ్ తేది 10-8-1984
3) జాయినింగ్ పత్రం తేది 5-9-1984
4) తిరిగి టెలిగ్రామ్, తేది 20-3-85, 14-3-85 మరియు 31-3-1985
5) విధిలో" జాయినింగ్ పత్రము తేది 1-4-1985
6) పర్యవేక్షకుడు, భువనగిరి గారి మెమో నం.10/8/జిఎస్ఎఫ్/ బిజిఆర్ /85-86, తేది 6-4-85
7) తిరిగి టెలిగ్రామ్ తేది 24-4-1985
8) ఈ కార్యాలయము మెమో నం.1406/84/ఇ, తేది 13-9-1985 మరియు 7-2-1989.
9) పర్యవేక్షకుడు, భువనగిరి వారి మెమో నం. ఎ/జిఎస్ఎఫ్/ బిజిఆర్/85-86, తేది 14-3-1986

ఇందుమూలముగా శ్రీ జి.సంగప్ప, అపరేటివ్‌గారిని. ఆదేశించునది ఏమనగా మీరు నిర్దేశము 1 ప్రకారము 6-8-1984 మరియు 7-8-84 రెండు రోజులు ఆకస్మిక సెలవుపై వెళ్ళి, నిర్దేశము 2 ప్రకారము టెలిగ్రామ్‌ద్వారా 30 రోజులు సెలవు పొడిగించి తిరిగి నిర్దేశము 3 ప్రకారము 5-9-1984వ తేదివ విధిలో చేరినారు, సంబంధిత అధికారిగారి అనుమతి లేకుండా వెళ్ళి నిర్దేశము 4 ప్రకారము టెలిగ్రామ్ ద్వారా 14-3-85 నుండి 31-3-1985 వరకు సెలవు పంపినారు నిర్దేశము 5 ప్రకారము 1-4-1985 నాడు విధిలో చేరినారు. నిర్దేశము 6 ప్రకారము మీరు విధిలో జాయిన్ అయినట్లు పర్యవేక్షణాధికారి తెలిపినారు. మళ్ళీ నిర్దేశము 7 ప్రకారము టెలిగ్రామ్ ద్వారా లీవ్ పొడిగించినారు. నిర్దేశము 8 ప్రకారము మీరు వెంటనే విధిలో చేరమని మెమో మరియు షోకాజ్‌నోటీస్ కూడ ఇవ్వడము జరిగినది మీ నుండి ఎలాంటి సంజాయిషీ రాకుండ పంపిన తాఖీదు తిరిగి వాపసువచ్చినది నిర్దేశము 9 ప్రకారము మిమ్ములను భువనగిరి నుండి విడుదల చేయుచు సహాయసంచాలకులు, వికారాబాద్ వారికి రిపోర్టు చేయమని ఆదేశించినారు అనగా మీరు ఇంతవరకు విధిలో చేరకపోవడం శోచనీయం.

పై విషయములను గమనించినచో మీకు ఉద్యోగము చేయుటకు ఇష్టములేనట్లు కనుబడుచున్నది. కావున దీనిని అనధికారముగా డ్యూటీకి రానట్లుగా పరిగణింపవచ్చును. మీరు తేది 15-2-90 వరకు ఈ కార్యాలయమునకు రిపోర్టు చేయకపోయిన ఎడల 6-8-1984 నుండి మిమ్ములను ఉద్యోగము నుండి తొలగించబడినట్లుగా పరిగణింపబడును.

సహాయ సంచాలకులు
పట్టుపరిశ్రమశాఖ, వికారాబాద్

Ro.No.145/Ad1/C2/90

ఇదిగో "విజయలిపి"

బెంగుళూరు, ఫిబ్రవరి 9:

బెంగుళూరు విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసిన ఒక నిపుణుల సంఘం తెలుగు, కన్నడ భాషలకు 'విజయలిపి' పేరిట ఒకే లిపిని రూపొందించింది.

రెండు భాషల చరిత్ర వ్రాయడానికి సులువుగా ఉండే లిపి అవశ్యకతను దృష్టిలో పెట్టుకుని ఐదుగురు సభ్యులసంఘం 'విజయలిపి'ని రూపొందించిందని విశ్వవిద్యాలయ చైస్-ఛాన్సలర్ శ్రీ డి.ఎం.నంజుండప్ప ఇక్కడ ఒక పత్రికా సమావేశంలో తెలిపారు.

తెలుగు, కన్నడ భాషలలోని 53 అక్షరాలలో 31 అక్షరాలు రెండింటిలో ఉండగా 10 అక్షరాలలో కాస్త వ్యత్యాసం ఉంది అని సంఘ నైర్మాణ్, విశ్వవిద్యాలయం కన్నడ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.చిదానందమూర్తి చెప్పారు.

రెండుభాషలకు సమానప్రాతినిధ్యం కల్పించినట్లు ఆయన చెప్పారు. క్రీస్తు శకం 1565 వరకు తెలుగు, కన్నడలకు ఒకే లిపి ఉండేదని ఆయన చెప్పారు. విజయనగరసామ్రాజ్య పతనానంతరం వేర్వేరు లిపులు వచ్చాయని ఆయన అన్నారు.

ఆచరణీయమైన ఒకే లిపి వుండాలని సంఘం రూపొందించినాగానీ లిపి సంస్కరణ చేపట్టలేదని డాక్టర్ చంద్రశేఖర్ చెప్పారు. 1960, 1971లలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీనిపై సంఘాలను ఏర్పాటుచేసినా నిర్దిష్టమైన నిర్ణయానికి రాలేదు. మైసూర్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఒకరు వ్యక్తిగతంగా దీనికోసం కృషిచేశారు.

కుట్రసంగతి ముందుగానేచెప్పాం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:

పాకిస్తానీయులు సరిహద్దులుదాటి భారత్‌లో ప్రవేశించి, కాశ్మీర్‌లో గందరగోళం సృష్టించడానికి పథకంవేశారని పాకిస్తాన్‌కు సాక్ష్యాధారాలతోసహా ముందుగానే తెలియచేసినట్లు విదేశీవ్యవహారాలమంత్రి శ్రీ ఐ.కె.గుజ్రాల్ గురువారం వెల్లడించారు.

ఇరుగుపొరుగు దేశాలతో సంబంధాలు మెరుగువరచుకోడానికి నూతన ప్రభుత్వం చేపట్టిన చర్యలను ఆస్ట్రియా విదేశాంగమంత్రి ఆలిస్‌మాన్‌కు వివరిస్తూ ఆయన ఈ విషయం బయటపెట్టారు. పాక్ విదేశాంగమంత్రి షాహెబ్‌జాదా యాకుబ్‌ఖాన్ గత నెలలో దేశ రాజధాని పర్యటించినప్పుడు అక్రమంగా సరిహద్దులుదాటడానికి కొందరు ప్రయత్నించే అవకాశముందని హెచ్చరించినట్లు శ్రీ గుజ్రాల్ తెలిపారు.

సాక్ష్యాధారాలు అభించినంతవరకు భారత అంతరంగిక వ్యవహారాల్లో పాకిస్తాన్ జోక్యాన్ని సహించమని గుజ్రాల్ స్పష్టంచేసినట్లు అధికార ప్రతినిధి వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌లో వేర్పాటువాదాన్ని రేకెత్తించే యోచనను ఎవరూ చేయరని శ్రీ గుజ్రాల్ అన్నారు.

ధర్మవరంసాలెవీధిని కమర్షియల్ ప్రాంతంగానే వుంచండి

ధర్మవరం, ఫిబ్రవరి 9: (నవవార్త) యావత్ భారతదేశంలోనే పట్టుచీరలకు ప్రసిద్ధిగాంచిన అనంతపురం జిల్లాలోని ధర్మవరం పట్టణాన్ని మాస్టర్‌ప్లాన్-ఫేస్‌వన్ క్రింద చేర్పుటంతో పట్టణంలో ప్రస్తుతం పారిశ్రామిక ప్రాంతంగాను, వ్యాపార ప్రాంతంగా ప్రఖ్యాతిగాంచిన 'సాలెవీధి' రెసిడెన్షియల్ ప్రాంతంగా మార్చటం శోచనీయమని పట్టణ చేనేత కార్మిక సంఘాధ్యక్షులు శ్రీ కావర్ల నారాయణ అన్నారు.

ఈ ప్రాంతంలో సుమారు 30 దాకా ట్విస్టింగ్ యూనిట్లు, 500 దాకా పట్టుచేనేత దుకాణాలున్నాయనీ, ఇప్పుడేప్పుడే ఎంతో అభివృద్ధిని సాధిస్తున్న యీ ప్రాంతం రెసిడెన్షియల్ ప్రాంతంగా మార్చడంవల్ల అభివృద్ధి కుంటుపడుతుందని, అందువల్ల ప్రభుత్వం యీ విషయం పరిశీలించి సాలెవీధిని గతంలోవలె ఇండస్ట్రియల్, కమర్షియల్ ప్రాంతంగానే మార్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

కాంగీ కార్యకర్త హత్యపట్ల ఎం.పి.సంతాపం

ధర్మవరం, ఫిబ్రవరి 9:

గత రెండు సంవత్సరాలుగా యువజన కాంగ్రెస్ కార్యకర్తగా వుంటూ ఇటీవలి ఎన్నికలలో మరుకుగా పాల్గొన్న, ధర్మవరం నియోజకవర్గంలో బలపడడానికి ఎంతో కృషి చేసిన శ్రీ రమణ హత్యపట్ల హిందూపురం పార్లమెంటు సభ్యుడు శ్రీ గంగాధర్ తీవ్రవిచారాన్ని వ్యక్తం చేశారు. శ్రీ రమణ రైతులకు, వ్యవసాయ కూలీలకు సన్నిహితుడుగా ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేసిన యువకుడునీ, అలాంటి రమణను పట్టపగలు అమానుషంగా హత్య చేయటంపట్ల శ్రీ గంగాధర్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి కోరారు. పోలీసులు ఈ హత్య విషయంలో వారవగైకొని నిందితులు ఎవరైనా పార్టీ రహితంగా వారిపై చర్య తీసుకోవాలని ఆయన పోలీసులకు విజ్ఞప్తి చేశారు. యువకుల భవిష్యత్తును మొగ్గలోనేతుంచి వారి కుటుంబాలు నాశనం కాకుండా వుండేందుకు, ఈ ప్రాంతంలో ప్రశాంతతను నెలకొల్పేందుకు పోలీసులు చురుకుగా వ్యవహరించి దోషులపై కఠిన చర్య తీసుకోవాలని పట్టణ, యువజన కాంగ్రెస్ పోలీసు అధికారులను కోరింది.

గాయపడిన బాలిక మృతి

అనకాపల్లి, ఫిబ్రవరి 9:[నవవార్త] : అనకాపల్లి శారదా నగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన 10 సంవత్సరాల అమరావతి అనే బాలిక విశాఖ, కె.జి.హెచ్.లో మృతి చెందింది. శ్రీ ఎం. కన్నం సాయిబాబా అనే వ్యక్తి తన కూతురును అమరావతిని మోపెడ్‌పై ఎక్కించుకుని తీసుకువస్తుండగా తుని నుంచి అనకాపల్లి వస్తున్న కారు వెనకనుంచి ఢీకొనుటలో ఈ ప్రమాదం జరిగిందని ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. దేముడు తెలిపారు.

ధర్మవరం మండలాభివృద్ధి అధికారి శ్రీ తంగవేలు పదవీవిరమణ సందర్భంగా ఆయనను పూలమాలలతో సత్కరించి జ్ఞాపికనందిస్తున్న మండల రెవెన్యూ అధికారి శ్రీ విశ్వనాథపిళ్ళై.

దాడితోటలో నాగప్రతిష్ఠ

ధర్మవరం, ఫిబ్రవరి 9:(నవవార్త) తాడిపత్రి మండలం దాడితోట గ్రామంలో మాజీ మంత్రి, ప్రస్తుతం ధర్మవరం శాసనసభ్యులు శ్రీ గరుడమ్మగారి నాగిరెడ్డి, వారి తండ్రి శ్రీ వేణుగోపాలరెడ్డి కుటుంబం నాగప్రతిష్ఠ కార్యక్రమాన్ని వైభవంగా జరిపించారు. లేపాక్షి బ్రాహ్మణోత్తములు వేద మంత్రాలతో ప్రతిష్ఠను చేశారు. ఈ సందర్భంగా బడుగువర్గాల మహిళలకు వస్త్రదానం చేశారు. దాడితోట, నాయనపల్లి, తురకవారిపల్లి గ్రామాల ప్రజలు యీ కార్యక్రమంలో పాలుపంచుకొన్నారు. సుమారు 10 వేల మందికి అన్నదానం గావించారు.

అంతేగాక గతంలో అనంతపురంలో జరిగిన తెలుగుదేశం ర్యాలీకై వెళ్తున్న ట్రాక్టరు నుండి క్రిందపడి మరణించిన దాడితోటకు చెందిన కుళ్లాయప్ప కుటుంబానికి మాజీ మంత్రి శ్రీ నాగిరెడ్డి ఒక ఎకరాభూమిని ఉచితంగా యిచ్చారు. ఈ భూమిలో ఎస్.సి. కార్పొరేషన్ బోర్‌వెల్ వేసింది. సి.యం. రిలీఫ్‌ఫండ్ నుండి యిచ్చిన 5 వేలతో పంపుసెట్ ఏర్పాటు గావించి పట్టాను యీ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ జె. సత్యనారాయణచే కుళ్లాయప్ప కుటుంబానికందజేశారు.



డివిజన్ క్రీడోత్సవాల ముగింపుసభలో ప్రసంగిస్తున్న సూర్యాపేట ఎం.ఎల్.ఎ శ్రీ ఎ. సుదర్శన్.

క్రీడాభివృద్ధిలో నాకృషి ఎప్పుడూఉంటుంది

సూర్యాపేట, ఫిబ్రవరి 9: (నవవార్త) విద్యార్థులు క్రీడలలో పాల్గొనటానికి ఉత్సాహం చూపాలని, క్రీడలలో మంచి ప్రావీణ్యం సంపాదించి దేశానికి కీర్తి ప్రతిష్ఠలు ఆర్జించి పెట్టాలని స్థానిక శాసనసభ్యుడు శ్రీ ఎ. సుదర్శన్ కోరారు. పట్టణంలో క్రీడాస్థలం కోసం తాను ప్రయత్నిస్తానని ఆయన హామీ ఇచ్చారు. విద్యా డివిజన క్రీడల విజేతలకు బహుమతులు ప్రదానం చేసేందుకు స్థానిక జడ్.పి.పి. ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.

క్రీడలపట్ల విద్యార్థులు అత్యంత శ్రద్ధ చూపాలని, అందుకు ప్రభుత్వ సహాయం అవసరమని సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ కట్కూరి గన్నారెడ్డి తెలిపారు. విద్యార్థులు బాల్యం నుంచే క్రీడలలో పాల్గొనాలని, క్రమశిక్షణ అలవర్చుకోవాలని, యం.పి.పి. అధ్యక్షుడు శ్రీ పి. మదన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాను కూడా ఒక క్రీడాకారుడనేనని క్రీడలంటే ఇష్టమున్నందువల్లే పోలీసు స్టేషన్ ముందు మైదానాన్ని క్రీడలకు వుపయోగిస్తున్నారని, ప్రతిరోజు పోలీసులు స్థానిక యువకులు కలసి ఆడుకునేలా కృషి చేశామని, క్రీడలు నిర్వహించే వారికి తన సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటాయని స్థానిక సి.ఐ. శ్రీ ఆర్. మాధవరావు తెలిపారు.

డిగ్రీ కాలేజి ఎదురుగా వున్న ఖాళీ స్థలంలో స్టేడియం నిర్మించాలని నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు డైరెక్టరు శ్రీ పెద్దిరెడ్డి రాజా సూచించారు. సూర్యాపేట డివిజనులో క్రీడాకారుల కొరతలేదని ఆటస్థలంలేక క్రీడాకారులు రాణించలేక పోతున్నారని వెంటనే స్థలాన్ని కేటాయించాలని, స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు స్థానిక నాయకులకు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఆటలు నేర్చుకోవాలని జిల్లా మాజీ విద్యాధికారి శ్రీ టి. రంగారావు కోరారు.

ప్రభుత్వ నిధులు అందుబాటులో లేకున్నా, ఎన్నో ఇబ్బందులుపడి స్థానిక ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల నుంచి సేకరించిన విరాళాలతో క్రీడలు నిర్వహించామని క్రీడల కమిటీ కన్వీనర్ శ్రీ టి.యల్.నర్సింహారావు తెలిపారు. క్రీడలను భవిష్యత్తులో యింకా పెద్ద ఎత్తున నిర్వహించేందుకు సహకరించాలని క్రీడాభిమానులను క్రీడల కమిటీ కో-కన్వీనర్ శ్రీ వి.శేఖర్‌రెడ్డి కోరారు.

'అనంత'కు9.9కోట్ల రోజ్‌గార్ నిధులు

ధర్మవరం, ఫిబ్రవరి 9: (నవవార్త) జవహర్ రోజ్‌గార్ యోజన పథకం క్రింద అనంతపురం జిల్లాకు మొత్తం రు. 9.9 కోట్లు అందిందని జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ ఎల్లన్న విలేఖరులకు తెలిపారు.

ఈ పథకం క్రింద పూర్తి గ్రాంటు జిల్లా ప్రజాపరిషత్‌కందిందని, ప్రస్తుతం యిందులో 50 శాతం విడుదల చేసినట్లు, పనులు చురుకుగా జరుగుతున్న గ్రామాలకు తక్కిన 50 శాతం కూడా విడుదల చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

గతంలో ఎన్.ఆర్.ఇ.పి. మరియు ఆర్.ఎల్.ఇ.జి.పి. పథకాల క్రింద జిల్లా యందు కేవలం రు.3.5 కోట్ల ప్రోగ్రాం వుండేదని, ప్రస్తుతం రోజ్‌గార్ క్రింద రు.9 కోట్లు జిల్లాకందాయనీ, యీ పైకం డైరెక్టుగా సర్పంచులకే అందజేస్తున్నట్లు, యిందువల్ల ప్రతిగ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం కల్గిందని ఆయన అన్నారు.

ఈ పథకం క్రింద పలుగ్రామాలలో మహిళలకు లెట్రిన్లు, పంచాయతీ భవనాలు, ఇంటర్నల్‌రోడ్లు తదితర పనులు సాగుతున్నట్లు శ్రీ ఎల్లన్న చెప్పారు.

ఉ. 7.00	ఉదయంప్రసారాలు	
9.00	టెలిస్కూల్	
12.45, 4.00	ఉన్నతవిద్యా కార్యక్రమాలు	
మ. 1.45	మధ్యాహ్నప్రసారాలు	
5.00	బాలమందిరం	
5.30	తెలుగుచలనచిత్రం	
రా. 7.30	వార్తలు	
7.45	చలనచిత్రం తరువాయిభాగం	
7.55	హిందిబిందు-సీరియల్	
8.40	సమాచార్	
9.00	అలగ్-హిందీసీరియల్	
9.30	దిన్యూస్	
9.50	క్రికెట్ హైలైట్స్	
10.20	టుటు, టెలిఫిల్మ్	

కడపజిల్లా4వఅదనపు మున్సిఫ్‌వారికోర్టులో

O.S.No.511/89

సిండికేట్‌బ్యాంక్ మెయిన్‌బ్రాంచి, 7 రోడ్లు, కడప ...వాది

Vs

నాగర్లపాటి చిన్న సుబ్బనాయుడు, తండ్రి సుబ్బనాయుడు డోర్‌నెం.2/442, సాగరాజుపేట, కడపటవున్, కడప ...ప్రతివాది

నోటీసు

వాదిమీపైన రు.2868-05 పైలు వసూలుకోరి పై దావా దాఖలు చేసియున్నారు. మీకేమైనా ఆక్షేపణలున్న యెడల 16-2-90న ఉదయం 10-30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేనంతట ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

ఎస్.హరీంద్రనాథ్
వాదితరపున్యాయవాది

కడపజిల్లా4వఅదనపు మున్సిఫ్‌వారికోర్టులో

O.S.No.601/89

సిండికేట్‌బ్యాంక్ మెయిన్‌బ్రాంచి, 7 రోడ్లు, కడప ...వాది

Vs

1. దేవరబాలమ్మ, భర్త దేవర ఓబన్న కొండూరుగ్రామం, కడప తాలూకా. ...ప్రతివాది

నోటీసు

వాది మీపైన రు.10,710-40 పైలు వసూలు కోరి పై దావా దాఖలు చేసియున్నారు. మీకేమైనా ఆక్షేపణలున్న యెడల 3-3-90న ఉదయం 10-30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేనంతట ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

ఎస్.హరీంద్రనాథ్
వాదితరపున్యాయవాది

కడపప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మునసబ్‌గారికోర్టులో

O.S.No.840/89

కడపస్టేట్‌బ్యాంక్ మేనేజర్ ...వాది

VS

దుగ్గిరెడ్డి కృష్ణారెడ్డి, తండ్రి ఎరికల రెడ్డి, ఖాజీపేటసుంకేసులు ఖాజీపేట మండలం, కడప జిల్లా ...ప్రతివాది

నోటీసు

వాది మీపైన రూ. 4210-00 వసూలుకోరి పై దావా దాఖలు చేసియున్నారు. మీ కేమైనా ఆక్షేపణలున్నయెడల 15-2-90 న ఉదయం 10-30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనంతట మీ పరోక్షమున డిక్రీ యివ్వబడును.

హెచ్.మల్లికార్జునరావుబి.ఎ.బి.ఎల్
వాదిపరం అడ్వకేటు

కడపజిల్లా4వఅదనపు మున్సిఫ్‌కోర్టులో

O.S.No.505/89

సిండికేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచి 7 రోడ్లు, కడప —వాది.

VS

మేకలబోడెల్ల పెద్దవెంకటసుబ్బయ్య, తండ్రి బోడెల్ల పెద్ద వెంకటసుబ్బయ్య, బుసిరెడ్డి పల్లె గ్రామం గోపాలపురం పోస్టు, కడపజిలా —ప్రతివాది.

నోటీసు

వాది మీపైన రూ. 4210-00 వసూలుకోరి పై దావా దాఖలు చేసియున్నారు. మీ కేమైనా ఆక్షేపణలున్నయెడల 15-2-90 న ఉదయం 10-30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేనంతట మీ పరోక్షమున డిక్రీ యివ్వబడును.

హెచ్.మల్లికార్జునరావుబి.ఎ.బి.ఎల్
వాదిపరం అడ్వకేటు

కడపజిల్లా4వఅదనపు మున్సిఫ్‌వారికోర్టులో

O.S.No.741/89

సిండికేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచి 7 రోడ్లు, కడప ...వాది

Vs

1. మేకల చిన్న వెంకటసుబ్బయ్య భర్త కీ.శే.కె.సుబ్బనరసయ్య వయస్సు 35 సం.లు. బుసిరెడ్డిపల్లె గ్రామం, గోపాలపురం పోస్టు, కడప జిల్లా ...ప్రతివాది

నోటీసు

వాది మీపైన రు.4086-35 పైలు వసూలుకోరి పై దావా దాఖలు చేసియున్నారు. మీకేమైనా ఆక్షేపణలున్న యెడల 16-2-90న ఉదయం 10-30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేనంతట ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

ఎన్.హరీంద్రనాథ్
వాదితరపున్యాయవాది

కడపజిల్లా3వఅదనపు మున్సిఫ్‌వారికోర్టులో

I.A.No.295/89
O.S.No.537/88

ఆంధ్రాబ్యాంకు, కడప ...పిటిషనర్(వాది)

1. దాదినేని వెంకటసుబ్బయ్య తండ్రి వెంకటపతి, బాకరాపేట గ్రామం మరియు పోస్టు, సిద్దవటం తాలూకా, కడపజిల్లా ...రెస్పాండెంట్, (ప్రతివాది)

నోటీసు

పై నెంబర్‌లో పిటిషనర్ మొదటి రెస్పాండెంట్‌పైన ఫైనల్ డిక్రీ కోరుచూ పిటిషన్ దాఖలు చేసియున్నారు. మీకేమైనా ఆక్షేపణలున్న యెడల 28-2-90న ఉదయం 10-30 గంటలకు పై కోర్టులో స్వయంగాగాని లేక వకీలు ద్వారాకాని హాజరై తెలుపుకోవలెను. లేనంతట పరోక్షంగా తీర్మానించి, విచారింపబడును.

కడప
31-1-90

ఆర్.బాలయల్లారెడ్డిబిఎ,బిఎల్
పిటిషనర్‌వకీలు

బస్‌ఛార్జీలు పెంచకండి

సూర్యాపేట, ఫిబ్రవరి 9: (నవవార్త) పేదబాళ్ళకు ఆర్.టి.సి. బస్‌లు అందుబాటులో లేకుండా చేయడానికి ప్రభుత్వం ప్రతి సంవత్సరం బస్‌ఛార్జీలు పెంచుతున్నదని ఆంధ్రప్రదేశ్ రైతుకూలీసంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ అల్లబెల్లి వెంకటనర్సింహారెడ్డి, నల్గొండ జిల్లా రైతుకూలీసంఘం అధ్యక్షుడు శ్రీ బి. నర్సింహులు ఒక ప్రకటనలో విమర్శించారు. శ్రీ ఎన్టీఆర్ పాలనలో మూడు సార్లు బస్‌ఛార్జీలు పెంచినప్పుడు దానికి ప్రభుత్వ దివాళాకోరు ఆర్థిక విధానాలే కారణమని చెప్పిన కాంగ్రెస్, నేడు పరిపాలనలోకిరాగానే అన్నిరంగాలలో 'పెంచడమనే' కార్యక్రమాన్ని ఆచరణలో పెడుతోందని వారు విమర్శించారు. నీటి తిరువా పెంపులాంటివి ఇందుకు ఉదాహరణలని వారు ఆరోపించారు.

ఆర్.టి.సి. అవినీతి అధికారులు స్వార్థ ప్రయోజనాలకు పాల్పడి అక్రమ లెక్కలు చూపించి నష్టం వాటిల్లిందనే సాకుతో చివరకు ప్రయాణీకునిమీదనే భారం రుద్దడం జరుగుతోందని వారు తెలిపారు. కావున పేదవారైన ప్రయాణీకులను దృష్టిలో పెట్టుకుని బస్‌ఛార్జీలు పెంచే సూచన రద్దు చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. లేనిచో ప్రజలు ఆందోళన చేపడతారని వారు హెచ్చరించారు.

బహిరంగ వేలము

కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని వడ్డులు. వివరము : 5-1-90 దినపత్రిక 2వ పేజీ 1వ కాలములో 12వ అయిటమ్ జె.పి. గ్యాస్ బైవారి వేలము 18-1-89దిన పొరపాటుగా అచ్చువడినందున 25-1-90 అని సవరించుకోవలెను.

(2) కె. కృష్ణమూర్తి పాన్ బ్రోకర్, - బజారు వీధి, పీలేరువారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని వడ్డులు లోగడ ప్రకటించిన ప్రకారం 16-1-90తేదీన వేలము జరుగలేదు. కావున 19-2-90దిన ఉ. 10 గంటల నుండి బజారువారి వీధి, పీలేరులో పై అంగడిలో బహిరంగముగా వేలము జరుపబడును.

కె.వి. రామకృష్ణారావు,
ప్రభుత్వనిరుమించిన వేలముదారు.
11/268 సంతపేట, నెల్లూరు.

కడపజి

ప్రైవేటు రంగానికి ప్రాధాన్యం ఇవ్వాలి

మద్రాసు, ఫిబ్రవరి 9: రానున్న 5 ఏళ్లలో 12 శాతం పారిశ్రామికాభివృద్ధి లక్ష్యం సాధించేందుకుగాను లైసెన్సులు జారీచేసే విధానాన్ని సరళం చేయడం విదేశీయ ప్రైవేటు పెట్టుబడికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి చర్యలు తీసుకోవాలని భారత పారిశ్రామిక, వాణిజ్య మండలి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ రోనాక్‌సింగ్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సమర్థవంతమైన పారిశ్రామికాభివృద్ధి సాధనకు ఆంక్షల సడలింపు కార్యక్రమం కొనసాగాలని ఆయన అన్నారు. ఫ్రాంక్ మొరాయిస్ 19వ స్మారక ఉపన్యాసం ఇస్తూ ఆయన ఈ విధంగా విజ్ఞప్తి చేశారు. విదేశీయ ప్రైవేటు పెట్టుబడులవల్ల గ్రామీణ ప్రాంతాలలో మరింతగా అభివృద్ధి సాధించేందుకు అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు. పారిశ్రామిక లైసెన్సింగ్, ఎం.ఆర్.టి.పి. విదేశీ మారకద్రవ్య నియంత్రణ చట్టాలను అవసరమైన మేరకు సవరించి వ్యాపార, పారిశ్రామిక సంస్థలకు మరింత స్వేచ్ఛ ఇవ్వాలని ఆయన కోరారు. ప్రభుత్వం నిర్ధారించిన పరిమితులను దాటిన తరువాత మాత్రమే ప్రభుత్వం నుండి అనుమతి పొందడం అవసరమయ్యే విధంగా ఉండాలని ఆయన అన్నారు.

విదేశీయ పెట్టుబడి విధానాన్ని సరళం చేయాలనే ప్రభుత్వ ఆలోచనపట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ వైఖరి ఎంత సరళంగా ఉంటుందో విదేశాల నుండి నిధులు అంత ఎక్కువగా వస్తాయని ఆయన అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టేందుకు వస్తువుల ఎగుమతులకు విదేశీయ మారకం ఒక బలమైన సాధనమని ఆయన అన్నారు.

ప్రభుత్వ వ్యయం అదుపు లేకుండా పెరిగిపోవడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఖర్చు ప్రభుత్వ ఆదాయాన్ని మించి పెరిగిపోవడంతో మన ఆర్థిక వ్యవస్థకే నష్టంగా పరిణమించిందని ఆయన అన్నారు. తగిన ఆస్తులు లేనివారు కేవలం ఆదాయ వనరుల ద్వారా ప్రభుత్వ రుణ భారాన్ని తీర్చడం సాధ్యం కాదేమో అని ఆయన అన్నారు.

తూ.జర్మనీలో 'రష్యన్'కు చెల్లుచీటీ

బూర్సువెర్డెన్, ఫిబ్రవరి 9: ఎన్నో నేటి కాలం అనంతరం తూర్పు జర్మన్ బాలలు ఇక ఎంతో కాలం రష్యన్ భాషను నేర్చుకోవరు. రష్యన్ భాష నిర్బంధం, ఇతర భాషలు అభిమానం మేరకు బదులుగా స్కూలు విద్యార్థినీ విద్యార్థులు ఒకే ఒక విదేశీ భాషను నేర్చుకోవలసి ఉంటుందని ఆ దేశ డిప్యూటీ విద్యా మంత్రి శ్రీ ఓల్కర్ అబెండ్ బుధవారంనాడు చెప్పారు. తమ స్కూలులో ఏ భాష బోధిస్తున్నారో రష్యన్‌తో సహా ఎంపికచేసుకోవడం అనేది అధారపడుతుందని ఆయన చెప్పారు. సోవియట్ యూనియన్‌తో తూర్పుజర్మనీ ఆర్థిక, క్షామ సంబంధాలను ప్రోత్సహించడానికి నిర్బంధ రష్యన్ భాషను ప్రవేశపెట్టారు. ఎక్కువ జర్మనీలోని ఎక్కువ భాగం స్కూళ్లలో ఇప్పటికి నిర్బంధ విద్యగా ఉన్నది.

'ALL INDIA RADIO: HYDERABAD

'Applications are invited by the Station Director, All India Radio, Hyderabad for appointment of Announcer Grade-IV (Telugu), Artist, at All India Radio, Nizamabad.

Name of the Post	No. of Posts	Un-Reserved	Reserved for Scheduled Caste
Announcer/Compere Grade-IV (Telugu), "Artist"	3 (Three)	2 (Two)	1 (One)

I. JOB REQUIREMENTS FOR THE POST: The job requirements will broadly include writing of announcements and broadcasting them, writing of presentation scripts and presentation programmes for special audience of different types like 'Women's Programme', 'Childrens Programme', Rural Programme', 'Industrial Programme' etc. and to play back recording of music and other programmes while announcing or presenting them, writing presentation scripts for special programmes of music including the selection of records etc. helping in the production of special audience programmes of all kinds, replying to listener's letters, filling in of fault reports, log books etc. for the transmission in which they are on duty, maintenance of registers and index relating to the special programmes activity, taking part in programmes as and when required, reading of scripts, commentaries and short stories etc. as and when required and to attend to any other duties which may be assigned from time to time

PARTICULARS REGARDING EDUCATIONAL QUALIFICATIONS: AGE: FEE: SCALE FOR THE POSTS OF ANNOUNCER GRADE-IV (TELUGU) ARTIST.

A. ESSENTIAL EDUCATIONAL QUALIFICATIONS: (i) A Degree from a recognised University, Candidates possessing higher qualifications would be preferred. (ii) Knowledge of Telugu, should be able to read, write and speak. (iii) Voice suited to broadcasting with good pronounciation and accent. (iv) Acquaintance with Music, Drama and Literature of the area concerned. (v) Acquaintance with National & International afairs.

B. DESIRABLE: Knowledge of the area and one other Indian Language.

C. AGE: Between 18 and 35 years as on: 10-4-1990 (Relaxable for Artists of All India Radio and SC/ST candidates as per rules).

D. FEE SCALE: Rs. 1400/- per month in the Fee Scale of Rs. 1400-40-1600-50-2300-EB-60-2600 plus allowances as admissible to Artists of All India Radio from time to time.

The candidates satisfying the above conditions should forward their applications neatly written in their own handwriting on full-scape size paper in the format given at the end along with Two Passport size Photographs.

Applications complete in all respects together with a non-refundable fee of Rs. 5/- (Rupees five only) (No fee for SC candidates) by Crossed Demand Draft or Indian Postal Order drawn in favour of Station Director, All India Radio, Hyderabad payable at Hyderabad, should be forwarded in a cover superscribed "Application for the post of Announcer Grade-IV (Telugu)" and addressed to **the Station Director, All India Radio, Hyderabad to reach on or before 10-4-1990.** Applications not accompanied by the prescribed fee will not be entertained.

The candidates will have to appear for a written test/voice test/Interview at All India Radio, Nizamabad at their own expenses on a date which will be intimated later. SC/ST candidates will be paid travelling allowances as per rules. The candidates who are already in Government service should send their applications through proper channel.

Selected candidates are liable to be transferred to any Station of All India Radio.

Selected candidates will be appointed as 'Artist' in the prescribed fee scale on a five year renewable contract with Two years of probation.

PROFORMA

1. Name (in Capital Letters) :
2. Father's/Husband's Name :
3. Present Postal Address : (in Capital Letters)
4. Permanent Address :
5. Date of Birth (in Christian era) an attested copy of documentary evidence should be furnished.
6. Place/State of Birth :
7. Post applied for :
8. Whether married : YES/NO
9. Exact age as on 10-4-90 : Years Months Days
10. Whether you belongs to SC/ST :
11. Nationality :
12. a) Mother Tongue : b) Language which was the medium of study : i) At School : ii) At College :
13. Languages in which proficient with particulars of examination passed, if any, in each: a) Read only : b) Speak only : c) Read, Write & Speak : d) Examination passed : (commencing with Matriculation or equivalent examination)
14. To what extent are you actively interested and what evidence can you produce of such interest : a) Broadcasting : b) Journalism : c) Any literary activities Cultural or Social activity. Give details :
15. Educational & Professional qualifications, experience etc. (attach attested copies).
16. Any additional information :

PHOTOGRAPH

I, certify that the foregoing information is correct and complete to the best of my knowledge and belief. I am not aware of any circumstances which might impair my fitness for employment under government.

Date : Place : Signature of Applicant

NOTE: Applications received after the prescribed date will not be accepted under any circumstances. While calling candidates for test, interview preference will be given to the candidates having higher qualifications and greater experience.

davp 89/1068

రాజశేఖర్ పుట్టినరోజు వెడుక!

గత నవంబర్ మాసంలో "మగాడు" చిత్రంలో ప్రమాదానికి గురైన నటుడు డా. రాజశేఖర్ తెరుకుంటున్న విషయం పాఠకులకు తెల్సిందే.

"అంకుశం" తెలుగు, తమిళ భాషల అఖండ విజయం తాలూకు ఆనందాన్ని గుండెల నిండా నింపుకున్న రాజశేఖర్ తన పుట్టిన రోజును ఫిబ్రవరి 4వ తేదీన వైభవంగా జరుపుకున్నారు. గత సంవత్సరం ఇదే రోజు రాజశేఖర్ తెలుగు నటుడు మాత్రమే. ఈ సంవత్సరం రాజశేఖర్ తెలుగు, తమిళ భాషల్లో సమాన ఖ్యాతి ఉన్న నటుడు. అందుకే ఈసారి తన జన్మదినోత్సవాన్ని తెలుగు, తమిళ ప్రముఖులతోనే జరుపుకున్నారు.

ఏప్రిల్ 1 నుండి రాజశేఖర్ తిరిగి షూటింగ్‌ల్లో పాల్గొనబోతున్నారు. ప్రమాదం జరిగి పునర్జన్మ పొందాక ఇదే తొలి పుట్టిన రోజు అన్నారు రాజశేఖర్ ఉన్న నటి జీవితను వివాహం చేసుకోనున్నట్లు ఆరోజు డా. రాజశేఖర్ ప్రకటించారు. ఇన్నాళ్లూ తన తల్లిదండ్రుల అనుమతి కోసం ఎదురు చూసినట్లు, ఇప్పుడు కాలు పూర్తిగా బాగయిన తర్వాత వివాహం చేసుకోనున్నట్లు డా. రాజశేఖర్ చెప్పారు.

ప్రమాదం నుండి పూర్తిగా తేరుకోగానే ఆయన నటించబోయే నూతన చిత్రాలు ఇవి. వినిశెట్టి రవి రాజా దర్శకత్వంలో కె. ఇ. ప్రసాద్ నిర్మించబోయే చిత్రం బుల్లి సుబ్బారావు సారధ్యంలో చిత్రం, దర్శకరత్న డా. దాసరి దర్శకత్వంలో తయారయ్యే చిత్రం రాజశేఖర్ అంగీకరించారు. రెండు తెలుగు చిత్రాలకు ఒక తమిళ చిత్రంలో కూడా నటించాలని డా. రాజశేఖర్ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.

'జీవితే' జీవితం

ఇన్నాళ్లూ స్నేహితురాలుగా మాత్రమే - కె. ఉమామహేశ్వరరావు

సుంకర సినీ క్రియేషన్స్ భారీ సినిమా స్కోప్ చిత్రం

ఫిబ్రవరి 4వ తేదీ ఉదయం 11 గంటలకు మద్రాసు టి.నగర్‌లోని వెంకట్రామ స్ట్రీట్‌లో సుంకర సినీ క్రియేషన్స్ సంస్థ కార్యాలయాన్ని యంగ్ హీరో డా. రాజశేఖర్ ప్రారంభించారు. పూజా కార్యక్రమం పూర్తయిన వెంటనే నిర్మాత సుంకర అంజయ్య నాయుడు దర్శకుడు పి. చంద్రశేఖరరెడ్డిల ఆధ్వర్యంలో రాజశేఖర్ జన్మదినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జన్మదిన కానుకగా నిర్మాత ఎన్. అంజయ్యనాయుడు చైనా నుండి తీసుకొచ్చిన గన్‌ను రాజశేఖర్‌కు అందజేసారు. అనంతరం జరిగిన ప్రెస్ మీట్‌లో డా. రాజశేఖర్ మాట్లాడుతూ, దర్శకులు పి.సి. రెడ్డి గారంటే నాకు ఎంతో గౌరవ భావన వుంది. పి.సి. రెడ్డి గారి కోసం ఈ చిత్రం చేస్తున్నాను. సబ్జెక్టు రెడీ అయిన వెంటనే షూటింగ్ ప్రారంభం అవుతుంది. నిర్మాత అంజయ్య నాయుడుగారు కాంప్రమైజ్ అవ్వకుండా కాస్ట్లీగా ఈ చిత్రానికి రూపొందించబోతున్నట్లు చెప్పారు. తప్పకుండా ఇది ఓ వైరైటీ చిత్రం అవుతుంది"అన్నారు.

దర్శకుడు పి. చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ "రాజశేఖర్‌తో నాకు ఇది తొలిచిత్రం. ప్రజలు, పత్రికలు ప్రశంసించేలా ఈ చిత్రం రూపొందిస్తాను. తమిళ్ల భరణి సంభాషణలు వ్రాస్తున్నారు. మిగతా వివరాలు త్వరలో తెలియజేస్తాను" అన్నారు.

నిర్మాత అంజయ్యనాయుడు మాట్లాడుతూ నేను బొంబాయిలో బిజినెస్ చేస్తూ అక్కడ సెటిల్ అయ్యాను. అన్ని వ్యాపారాలతో పాటు చిత్రరంగంలో కూడా రాణించాలన్న ఉద్దేశ్యంతో ఈ చిత్రం ప్రారంభిస్తున్నాను. మోడరన్ ట్రెండ్‌ని దృష్టిలో పెట్టుకొని...భారీ చిత్రంగా రాజశేఖర్ చిత్రాలలో మరో సెన్సేషనల్ చిత్రంగా విజయమే విధంగా తియ్యాలని ప్రయత్నం చేస్తున్నాం. రాజశేఖర్ పుట్టిన రోజున మా ఆఫీస్ ప్రారంభోత్సవానికి విచ్చేయడం చాలా ఆనందంగా ఉంది" అన్నారు.

-బి.ఎ. రాజు

సినిమా

టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్ ప్రారంభోత్సవాలు

బళ్ళారి, ఫిబ్రవరి 9: దినదినాభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానము గ్రామీణ ప్రాంతాలకు చేరడం అవసరమని బళ్ళారి జిల్లా ఎస్.పి. శ్రీ కె.సి. రామమూర్తి అన్నారు. ఇక్కడికి సమీపంలో గల దమ్మూరు గ్రామంలో గత నెల 30వ తేదిన 25 లైన్లు సామర్థ్యంగల టెలిఫోను ఎక్స్‌ఛేంజి కేంద్రాన్ని ప్రారంభిస్తూ ఆయన ప్రసంగించారు. ఈ కేంద్ర ప్రయోజనాన్ని పొందుతూ సామాజిక, ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచుకోవాలని కోరారు. అన్నాటి సభలో ఎం.ఎల్.ఎ. శ్రీ శంకర రెడ్డి (సిరుగుప్ప) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టెలికాం విభాగాధికారి శ్రీ వై. కిరణ్‌కుమార్ అధ్యక్షత వహించారు.

అదే రోజున ఎత్తిన బూదిపాడ్ గ్రామంలో కూడ 25 లైన్ల సామార్థ్యం గల టెలిఫోను ఎక్స్‌ఛేంజ్‌ను కురుగోడు ఎం.ఎల్.ఎ. శ్రీ అల్లం వీరభద్రప్ప ప్రారంభోత్సవం చేశారు. బళ్ళారి ఎం.ఎల్.ఎ శ్రీ ఎం. రామప్ప ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభకు టెలికాం విభాగాధికారి శ్రీ కిరణ్‌కుమార్ అధ్యక్షతవహించారు.

ఆకాశవాణి 10-2-1990 శనివారం

హైదరాబాద్ 'ఎ'		హైదరాబాద్ 'బి'	
		8.00	చిత్రసీమ
		8.30	విజ్ఞానవేదిక
		9.30	జాతీయసంగీత కార్యక్రమం
		11.10	వాతావరణసూచన
ఉ. 5.55	వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తి గేయం	ఉ. 6.30	వందేమాతరం, మంగళధ్వని
6.10	భక్తిరంజని	7.05	రైల్వేసమాచారం
7.15	ఉదయతరంగిణి	7.15	ప్రకాశకిరణ్
7.45	ప్రసారతరంగిణి	8.00	యువవాణి(తెలుగు)
8.30	ఆర్.మృదుల-వీణావాద్యం	8.25	యువవాణి(హిందీ)
		7.05	రైల్వేసమాచారం
		7.15	యువవాణి(తెలుగు)
11.4	చిత్రసీమ	రా. 8.20	రేడియోన్యూస్‌రీల్
మ. 1.30	సమత	9.30	రైల్వేసమాచారం, సఘారంగ్-ఉర్దూకార్యక్రమాలు
2.10	శాస్త్రీయసంగీతం		
2.30	బాలానందం		
రా. 7.45	వార్తావాహిని	10.30	వాతావరణసూచన

నడివీధిలో దారుణహత్య

జమ్మలమడుగు, ఫిబ్రవరి 9: జమ్మలమడుగు పట్టణంలో స్థానిక టి.ఎన్.ఆర్ సినిమాహాలు వద్ద సినిమా చూసి వస్తున్న ఒక వ్యక్తిని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో అతి దారుణంగా పొడిచి హత్యచేశారు. హతుడు ఎవరైంది ఇంకా గుర్తించలేదు. ఈ కేసును స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గిట్టుబాటుధరలేక ఎండిపోతున్న చెరకు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 9: మిర్యాలగూడ నిజాం చక్కెర కర్మాగారం పరిధిలో చెరుకుపంటలు ఎండిస్తే అదాయం అభిస్తుందని తీపికలలు కన్న రైతుల కలలు కల్లలయ్యాయి. పండించిన పంటను ఇంతవరకూ కొనేనాథుడు కరువయ్యాడు. పండిన పంట అంతా పొలాల్లో ఎండిపోతూ, బరువు బాగా తగ్గిపోతోంది. ఫ్యాక్టరీ అవరణలో కూడా చెరకు కుప్పలుతెప్పలుగా వుంది. కనుక ఫ్యాక్టరీవారు తక్షణం చెరకుపంటను గిట్టుబాటు ధరలకు కొనుగోలుచేసి, ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాల్సిందిగా రైతులు కోరుతున్నారు.

జనవరినెలకోటా డీలర్లుమింగేశారు!

మైలవరం, ఫిబ్రవరి 9: కడప జిల్లా మైలవరం మండలంలోని బెస్తవేముల, నవాబ్‌పేట, కల్లుట్ల గ్రామాలలోని చౌకడిపోడీలర్లు జనవరినెల నిత్యావసరవస్తువుల కోటాను అక్రమంగా అమ్ముకున్నట్లు తెలుస్తోంది. రెవెన్యూ అధికారులు దర్యాప్తు చేసి, డీలర్లు అక్రమానికి పాల్పడింది నిజమేనని నిర్ధారించి సమగ్రమైన విచారణ జరిపి, తమ నివేదికను కడప జిల్లా కలెక్టర్‌కు పంపించినట్లు ఎం.ఆర్.ఒ శ్రీ గఫూర్ తెలియజేశారు.

తమ్మీద ఇరాన్ వ్యతిరేక చర్యలు తీసుకోవాలి: అమెరికా

వాషింగ్టన్, ఫిబ్రవరి 9:: సోవియట్ యూనియన్‌లోను, తూర్పు ఐరోపాలోనూ, జరుగుతున్నపరిణామాల దృష్ట్యా రక్షణ రంగంలో వ్యయం తీవ్రంగా కోత విధించాలన్న ప్రజల డిమాండ్‌ను పక్కకు పెట్టి ప్రచ్ఛన్న యుద్ధశకానికే అమెరికా అధ్యక్షుడు శ్రీ జార్జి బుష్ కట్టుబడి వున్నట్లు కనిపిస్తున్నది.

గత రాత్రి ఉత్తర కాలిఫోర్నియాలోని ఒక అణుపరిశోధనాలయంలో శ్రీ బుష్ మాట్లాడుతూ స్టార్ వార్స్ (నక్షత్ర యుద్ధం) క్షిపణుల రక్షణ వ్యవస్థ కొనసాగింపునకు సూచనప్రాయంగా తెలిపారు. సోవియట్ నుంచి ఆ దేశరక్షణకు గాను అంతకుముందు ఈ 'నక్షత్ర యుద్ధ' పథకాన్ని రూపొందించారు. 1990 వ్యూహాత్మకరక్షణ అంతకుముందు లేనంతగా మరింత శ్రద్ధ చూపుతుందని ఆయన చెప్పారు. మాస్కోలో ఈ వారం పరిణామాల గురించి వివరించే శాన్‌ఫ్రాన్సిస్కో క్లబ్‌లో జాతీయ భద్రతపై తన ప్రసంగాన్ని సవరించాలన్న సిబ్బంది సూచనను అధ్యక్షుడు శ్రీ బుష్ తిరస్కరించారు. అందుకు భిన్నంగా ప్రచ్ఛన్న యుద్ధం ఇంకా అంతం కాలేదని శ్రీ బుష్ చెప్పారు.

లిబియా, గ్రెనడా, పనామాల నుంచి ఇటీవల అమెరికాకు ఎదురవుతున్న సైనిక సవాళ్లకు పేర్కొంటూ దురాక్రమణను త్రిప్పికొట్టేందుకు, క్షీపణులను ఎదుర్కొనేందుకు భవిష్యత్తులో అదనపు దళాలు అవసరం అవుతాయని శ్రీ బుష్ వివరించారు. అన్ని పరిస్థితులకు సరితూగగల్గే దళాలు మనకు అవసరం అని ఆయన అన్నారు.

సోవియట్ బ్లాక్‌లో పరిణామాలకు రిపబ్లికన్, డెమోక్రటిక్ పార్టిలలోని మితవాదులు పార్లిందినప్పటికీ, కమ్యూనిస్టు ప్రపంచంలో మార్పులకు ప్రతిస్పందించడంలో జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు.

టిబెట్‌పై కలవరం

వాషింగ్టన్, ఫిబ్రవరి 8 : తియనాన్మెన్ స్క్వేర్‌లో చైనా విద్యార్థుల ఊచకోత దరిమిలా చెడిపోయిన అమెరికా, చైనా సంబంధాలను మెలుగుపరచుకొనాలనే తీవ్ర ఆకాంక్షతోవున్న బుష్ ప్రభుత్వం, ప్రస్తుతం సైనిక శాసనం క్రింద వున్న టిబెట్‌లోని పరిస్థితి తీవ్రతను సృష్టించగా గుర్తిస్తున్నది. "టిబెట్టులో సైనిక శాసనం ఎత్తివేయబడుతుందని చెప్పేందుకుహేతువు, ఆధారం ఏమీ కనిపించటంలేదని, నిన్న సెనేట్ విదేశీ సంబంధాల కమిటీ సమావేశంలో, విదేశాంగ ఉపమంత్రి శ్రీ లారెన్స్ ఈగిల్‌బర్గర్ పేర్కొన్నారు. "టిబెట్టులో మా నిర్ధారణ ప్రకారం పరిస్థితి అసంతృప్తికరంగా వుంది. ఈ విషయం చైనా ప్రభుత్వానికి చాలా సార్లు తెలియచేశాం. కాని, వాస్తవమైన మార్పులు ఏమీ జరుగుతాయని అనుకోవడ్డు" అని, ఆయన పేర్కొన్నారు. అమెరికా అనుసరించే చైనా విధానంపై విచారణ జరిపిన ఆ సమావేశానికి అధ్యక్షత వహించిన సెనేటర్, క్లైబార్న్‌పెల్, శ్రీ ఈగిల్‌బర్గర్ సమాధానంతో అసంతృప్తి చెందినట్లు కనిపించారు.

టిబెట్‌లో "అసంతృప్తి జనక పరిస్థితి" గురించి అమెరికా ప్రభుత్వ కలవరాన్ని జీజింగ్‌కు ఏ రీతిగా తెలియచేశారో స్పష్టంగా తెల్పవలసిందిగా; ఆయన శ్రీ ఈగిల్‌బర్గర్‌ను కోరారు.

1989 'ఎల్సిస్టా' అవార్డులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: ఎగుమతులు, దిగుమతికి ప్రత్యామ్నాయాలు, పరిశోధన అభివృద్ధి నిమిత్తం 1989 'ఎల్సిస్టా' అవార్డులు-ఎలక్ట్రానిక్ కాంపొనెంట్ ఇండస్ట్రీస్ అసోసియేషన్-ఐటా ఏడాది ఏప్రిల్‌లో ప్రదానం చేస్తారు. ఈ నెల 28లోగా ఎంట్రీలు అందాలి. 1976లో ఏర్పాటైన కేవలం సభ్యులకే యిస్తూ వచ్చిన ఆ అవార్డులు ఇప్పుడు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో వున్న వారందరికీ యిస్తున్నారు.

సీనియర్ హిందీపండిత శిక్షణపరీక్షలు

హిందీపండిత శిక్షణ పరీక్షలు యీ నెల 12 నుంచి 16వరకు నిర్ణీత టైంటేబిల్ ప్రకారం జరుగుతాయన్ని ప్రభుత్వ పరీక్షల కమీషనర్ తెలిపారు. అయితే ఇంతకుముందు తప్పిన అభ్యర్థులు మాత్రమే హాజరవాలి.

విద్యార్థులు క్లాసులబహిష్కరణ

రైల్వేకోడూరు, ఫిబ్రవరి 9: (నవవార్త) అఖిలభారత విద్యార్థి సమ్మాళ్య రాష్ట్ర విభాగం పిలుపు మేరకు కోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. నూతన ఇంటర్‌మీడియట్ మోడల్ పేపర్‌కు రద్దు చేయాలని, విద్యార్థులు కోరారు.

UPSC

Advt. No. 3

Applications on prescribed form are invited by the 12th March, 1990 (26th March, 1990 for applicants from abroad and to those posting applications from Andaman & Nicobar Islands, Lakshadweep, States/Union Territories in the North Eastern region, Ladakh division of J&K State, Sikkim, Pangi sub division of Chamba, Lahaul & Spiti districts of Himachal Pradesh). Pay Scale (Approx Total Emoluments excluding HRA & CCA) & Upper age limits immediately follow the name of the post.

AGRICULTURE MINISTRY

1. One Dy Dir (Chemistry), Dte of Plant Protection, Quarantine & Storage, Deptt of Agri & Coop. Rs. 3000-5000 (T.E. Rs. 4020). 45 yrs. EQ : (i) M.Sc. deg in Chemistry or Agril Chemistry or eqv. (ii) 7 yrs pract exp in chemical analysis of pesticides formulation and residues, incl adequate exp of res in the field as evidenced by published papers. (iii) 3 yrs exp of teaching post grad classes in Chemistry.

COMMERCE MINISTRY

2. One Asstt Dir (Electrical), National Test House, Deptt of Supply. Rs. 2200-4000 (T.E. Rs. 2948). 35 yrs. EQ : (i) Master's deg in Applied Physics or deg in Electrical Engg or eqv. (ii) 3 yrs pract exp in the testing of stores in a recog Lab or Instn in one or more of the following branches: (a) in electrical stores, measuring instruments or equipment and photometry of lamps and illumination technology; or (b) in high voltage testing Lab dealing with high voltage testing of electrical materials or accessories; or (c) in electrical communication Engg materials and equipment or components or res work in this field; or (d) in secondary batteries and similar power supply components or equipments; or (e) in room air-conditioner, desert coolers, water coolers, refrigerators with auxiliary components.

FOOD & CIVIL SUPPLIES MINISTRY

3. One Prof of Bio Chemistry, National Sugar Instt, Deptt of Food. Rs. 4500-5700 (T.E. Rs. 5690). 50 yrs. EQ : (i) M.Sc. deg in Bio Chemistry or Bio Chemical Engg or Microbiology or Botany with Mycology or Chemistry or eqv. (ii) About 7 yrs res exp in Bio Chemistry preferably in the field of Microbiology/ Mycology of moulds, yeasts and bacteria employed in Fermentation Industries.

4. One Asstt Prof of Sugar Chemistry, National Sugar Instt, Deptt of Food. Rs. 3000-5000 (T.E. Rs. 4020). 45 yrs. EQ : (i) M.Sc. deg in Chemistry or eqv. (ii) About 5 yrs res/pract exp in Sugar Chemistry.

5. One Inspecting Offcr (Sugar), Dte of Sugar, Deptt of Food. Rs. 2000-3500 (T.E. Rs. 2680). 30 yrs. EQ : (i) Deg or eqv. (ii) 3 yrs exp in a supervisory capacity of work connected with sugar industry or trade or in a Govt Orgn dealing with sugar or food controls.

6. Two Engrs (Electronics & Instrumentation), Security Paper Mill, Deptt of Economic Affairs. *(1 post resvd for SC).* Rs. 2200-4000 (T.E. Rs. 2948). 35 yrs. EQ : Atleast a Bachelor's deg in Instrument Technology or Electronics/ Telecommunication Engg or Electrical Engg with Electronics as one of the subjects or eqv. OR Atleast a dip in Instrument Technology or Electronics followed by 3 yrs exp in the repairs and maintenance of instruments used in Paper Mills.

HUMAN RESOURCE DEV MINISTRY

7. One Dy Educational Adviser (Technical), Deptt of Education. Rs. 3700-5000 (T.E. Rs. 4890). 45 yrs. EQ : (i) Deg in Engg/ Technology or Master's deg in Science or eqv. (ii) 10 yrs exp in any two or more of the following fields : (a) Teaching (b) Educational Admn (c) Industry and (d) Res.

8. One Human Ecologist, Anthropological Survey of India, Deptt of Culture. *(Resvd for SC).* Rs. 2200-4000 (T.E. Rs. 2948). 40 yrs. EQ : (i) Master's deg in Geography of a recog Univ with evidence of specialisation in Human or Cultural Geography. (ii) About two yrs res exp in the field of Ecology.

HOME MINISTRY

9. Seventeen Asstt Dirs, Deptt of Official Language. *(3 & 2 posts resvd for SC & ST respectively).* Rs. 2000-3500 (T.E. Rs. 2680). 35 yrs. EQ : (i) Master's deg or eqv in Hindi with English as a subject at the deg level. OR Master's deg or eqv in English with Hindi as a subject at the deg level. OR Master's deg or eqv in any subject with Hindi and English as subjects at the deg level. OR Master's deg or eqv in any subject with Hindi medium and English as a subject at the deg level. OR Master's deg or eqv in any subject with English medium and Hindi as a subject at the deg level. (ii) 5 yrs exp of terminological work in Hindi and/or translation work from English to Hindi or vice versa preferably of technical or scientific literature. OR 5 yrs exp of teaching, res, writing or journalism in Hindi.

HEALTH & F.W. MINISTRY

10. Twelve Specialists, Radio Diagnosis, Deptt of Health. *(2 posts resvd for SC).* Rs. 3000-5000 plus NPA (T.E. Rs. 5040). 45 yrs. EQ : (i) A recog medical qual. (ii) Post Grad deg qual in Radio Diagnosis. (iii) 3/5 yrs exp in the speciality of Radio Diagnosis in the case of post grad deg/dip holders respectively. NOTE : Persons who have done their MD in Radiology or Dip in Radiology before 1985 will also be eligible to apply for the posts.

11. Eight Asstt Profs of Radio Diagnosis, Deptt of Health. *(2 posts resvd for SC).* Rs. 3000-5000 + NPA (T.E. Rs. 5040). 45 yrs. EQ : (i) A recog medical qual. (ii) Post Grad quals in the speciality. (iii) Atleast 3 yrs teaching exp in the speciality of Radio Diagnosis as Lecturer/Tutor/Demonstrator/ Registrar/Sr Resident after the Post Grad deg quals. NOTE I : The persons who have done their MD or Dip in Radiology before 1985 will also be eligible to apply for the posts. NOTE II : Teaching exp in any other posts like the post of GDMO/MO shall not be considered for eligibility purposes for rectt to teaching posts

INDUSTRY & C.A. MINISTRY

12. One Dy Registrar of Trade Marks, Trade Marks Registry, Deptt of Industrial Dev. Rs. 3700-5000 (T.E. Rs. 4890). 45 yrs. EQ : (i) Deg in Law or eqv. (ii) 8 yrs practice in a High Court in India or 8 yrs exp in State Judicial Service or in a superior post in the legal deptt of a State or 8 yrs exp in legal affairs in a post in the Central Govt or 8 yrs exp in the Trade Marks Registry or 8 yrs exp in teaching law. OR Master's deg in Law or eqv with 6 yrs exp in teaching and/or res in Law.

13. One Asstt Dir (Gr I) (Glass/Ceramics), S.I.D.O., Deptt of Industrial Dev. (Resvd for ST). Rs. 2200-4000 (T.E. Rs. 2948). 40 yrs. EQ : (i) Deg in Glass/Ceramics Technology from a recog Univ/Instt or eqv. (ii) About 3 yrs exp in a respons capacity in a technical Orgn or Industrial concern of repute in the manufacture of Glass Ceramics, Glass Wares and scientific apparatus, table blown wares and allied articles.

14. One Sr Economic Investigator, O/o Economic Adviser, Deptt of Industrial Dev. Rs. 1640-2900 (T.E. Rs. 2198). 30 yrs. EQ : (i) Master's deg in Economics or Commerce or eqv. (ii) 2 yrs exp of economic res/ investigation.

INFORMATION & BROADCASTING MINISTRY

15. Forty Nine Sr Grade Posts (Marathi-6; Kannada-4; Gorkhali-1; Telugu-1; Bengali-4; Gujarati-1; Tamil-2; Assamese-3; Nagamase-Oriya-2; Tripuri-1; Ladakhi-1; Khasi-1; Kashmiri-2; Dogri-1; Urdu-2; Malayalam-1; Hindi-15) In Indian Information Service. *(8 & posts resvd for SC & ST respectively).* NOTE The posts are earmarked language-wise. Candidates shd specify clearly in the application form the language for which they wish to be considered. In case a candidate wishes to be considered for more than one language, he shd submit separate application for each language. NOTE II : If considered necessary the Commission may hold a Screening Test for summoning candidates for interview. Rs. 2000-3500 (T.E. Rs. 2680). 30 yrs EQ : (i) Deg or eqv. (ii) Dip in Journalism from recog Univ/Instn or eqv. (iii) 3 yrs exp of journalistic, publicity or public relation work in a Govt Deptt or any Newspapers/ News agency.

LABOUR MINISTRY

16. Two Rehabilitation Offcrs, Vocational Rehabilitation Centres for Handicapped, D.G.E. & T. Rs. 2000-3500 (T.E. Rs. 2680). 35 yrs. EQ : (i) Deg or eqv. (ii) About 3 yrs exp in work relating to rehabilitation or placement or evaluation or trg of physically handicapped persons.

RAILWAYS MINISTRY

17. One Specialist Surgeon (Cardio Vascular) Indian Railways, Railway Board. Rs. 3700-5000 + NPA (T.E. Rs. 4890 excl NPA). 50 yrs. EQ : (i) A recog medical qual. (ii) Post Grad qual in General Surgery. (iii) CNBE in Cardiac Surgery or eqv from a recog Univ/Instn. (iv) 7 yrs standing in a respons position in connection with the Cardio Vascular Surgery. (v) Pract exp in organising and running a specialised Unit in the Cardio Vascular Surgery. SPECIAL CONCESSIONS : Free Railway Passes.

URBAN DEV MINISTRY

18. One Sr Modellor, Town & Country Planning Orgn. *(Resvd for ST).* Rs. 1640-2900 (T.E. Rs. 2198). 40 yrs. EQ : (i) Deg or eqv dip Commercial Art or Modelling of a recog Univ/Instn. (ii) About 3 yrs pract exp in fabrication of models in clay, wood, metal plaster etc (in a well established model manufacturing firm or a technical workshop or a display agency) or in a Town Planning

భరతనాట్య ఆలయప్రవేశం?

మద్రాస్, ఫిబ్రవరి 9: తమిళనాడులో ఈ శతాబ్ది ప్రారంభం వరకు ఆలయార్చనలో భాగంగా ఉన్న భరతనాట్యం తిరిగి ఆలయాలలోకి ప్రవేశిస్తుందా అనేది ప్రశ్నగా ఉంది.

ఆలయాలలో భరతనాట్య ప్రదర్శనకు అనుమతినిచ్చే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం.కరుణానిధి ప్రకటించడంతో భరతనాట్యం ఆలయ పునః ప్రవేశంపై ఆశలు తలెత్తుతున్నాయి. దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని దీనిపై ఒక చర్చ జరగాలని ఆయన తరువాత చెప్పారు.

ద్రవిడ కజగం ప్రధానకార్యదర్శి కె.వీరమణితో సహా పలువురు ప్రతిపక్ష నాయకులు దీనిని విమర్శించారు. ప్రఖ్యాత భరతనాట్య గురువులు, కళకారులు ఇందుకు హర్షం ప్రకటించారు. భరతనాట్యం ఒక పూజా విధానమని శాస్త్రాలు చెపుతున్నాయి. 16 ఆలయ కర్మలలో ఇది ఒకటి అని షోటనోవచారం చెపుతోంది.

శివభగవానుడు భరతునికి ఈ నాట్యాన్ని ప్రసాదించగా ఆయన నాట్యశాస్త్రాన్ని వ్రాసినట్లు చెపుతాయి. తంజావూరులోని చిన్నయ్య, పున్నయ్య, వడివేలు శివానందం తమిళంలో భరతనాట్యాన్ని వ్రాశారు. ప్రాచీన తమిళ శాస్త్రం శిలా పతకం ఈ కళను వివులీకరించి చెప్పింది.

భక్తి ప్రధాన నాట్యం భరతనాట్యం. భక్తిలో శృంగారభక్తికి ప్రాధాన్యం ఎక్కువ. దేవదాసీ కుటుంబాలు దేవాలయాలలో ఈ నాట్యాన్ని తరతరాలుగా ఆచారంలా ప్రదర్శిస్తుండేవి. యుక్తవయస్సు రాకైన బాలికమెడలో తాళికట్టి దేవునికి అంకితమిచ్చేవారు. ఇది వ్యభిచారానికి మరోపేరుగా ఉందని విమర్శలు వచ్చాయి. డాక్టర్ ముత్తులక్ష్మీ రెడ్డి నాయకత్వంలో బయలుదేరిన వ్యభిచార వ్యతిరేక ఉద్యమం కారణంగా 1930లో దేవదాసీ విధానం నిర్మూలించబడింది. దేవదాసీ విధానం అంతరించిపోగా భరతనాట్యం నత్తువనార్ గురువుల కృషితో నాట్యకళగా స్థిరపడింది. రుక్మిణీదేవి అరండేల్ మద్రాసు సంగీత అకాడమీ విశేషకృషితో భరతనాట్యానికి గౌరవస్థానం లభించింది. దేవదాసీ దురాచారం అంతరించడంతో బ్రాహ్మణులతో సహా ఉన్నత కులాల బాలికలు కూడా ఈ నాట్యాన్ని నేర్చుకుంటున్నారు.

శ్రీ వీరమణి, తమిళనాడు మేధావుల ఫోరమ్ అధ్యక్షుడు శ్రీ పి.వేణుగోపాల్, డాక్టర్ కృష్ణమూర్తి, కేన్సర్ సంస్థ వైస్ చైర్మన్ డాక్టర్ కృష్ణమూర్తి అలయాలలో భరతనాట్యం పునఃప్రవేశాన్ని విమర్శించగా, ప్రఖ్యాత కళాకారులు ధనంజయన్, శాంతాధనంజయన్, చిత్రా విశ్వేశ్వరన్, సుధారాణి రఘుపతి, అడయార్ లక్ష్మణ్, నాట్య గురువు పజవూన్ సామరాజ్ ఈ ప్రతిపాదనపట్ల హర్షం ప్రకటించారు. దేవదాసీ కుటుంబంనుండే వచ్చిన నాట్యగురువు ఇందిరారాజన్, నట్టువన కులానికి చెందిన నాట్యగురువు రాజరత్నం పిళ్ళై కూడా ఇందుకు అనుకూలంగా ఉన్నారు.

భరతనాట్యాన్ని ఆలయాలలో ప్రదర్శించడాన్ని ప్రజలు అభ్యంతరం చెప్పరని నాట్యజంటలు వి.పి. ధనంజయన్, శాంతా ధనంజయన్ చెప్పారు.

ఆలయాలలో భరతనాట్య ప్రదర్శన అర్థం లేనిదని అడయార్ లక్ష్మణ్ చెప్పారు. ఆలయం చుట్టూ ప్రాకారం ఉంది. రంగస్థలం కం ఆలయాలలోనే భరతనాట్య ప్రదర్శనను అనుమతించాలని సుధారాణి రఘుపతి చెప్పారు. పండుగల సందర్భంగానే వీటికి అనుమతి ఇవ్వాలని సుధారాణి చెప్పారు. సభల్లో భరతనాట్య ప్రదర్శనను కొన్ని వందలమంది సంప్రదాయశీలురు చూడగలరు. అదే ఆలయాలలో అయితే కనీసం 3,000 మంది చూడగలరని ఆలయాలలో భరతనాట్య నిషేధాన్ని ఎత్తివేయాలని వజవూర్ సమరజ్ చెప్పారు.

అయితే ఆలయాలలో నాట్యాన్ని అనుమతించడంవల్ల ప్రమాదకరమైన పరిణామాలు సంభవిస్తాయని కె.వీరమణి అన్నారు. దీనివల్ల దేవదాసీ విధానం తలెత్తుతుందని ఆయన అన్నారు. "కళ మనుగుడలో దేవదాసీ ఆచార పునరుద్ధరణ మేము కోరుకోము" అని ఆయన అన్నారు.

ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ డాక్టర్ కృష్ణమూర్తి నిషేధచట్టాన్ని మార్చవలసిన అవసరం లేదని అన్నారు. "సభల్లో భరతనాట్యాన్ని ప్రదర్శించాలి. ఆలయాలలో వీటిని అనుమతిస్తే 'కేబరే' స్థాయికి దిగజారుతుంది" అని ఆయన హెచ్చరించారు.

కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటుచేయాలి

అనంతపురం, ఫిబ్రవరి 9: అనంతపురం మునిసిపాలిటీకి వచ్చిన జవహర్ రోజ్‌గార్ నిధులను సక్రమంగా ప్రజాసంక్షేమానికి ఉపయోగపడేలా చూడాలని జిల్లా జనతాదల్ అధ్యక్షుడు శ్రీ గోవిందరాజులు ఒక ప్రకటనలో మునిసిపల్ చైర్మన్, కమీషనర్‌లకు విజ్ఞప్తి చేశారు.

కేంద్రం విడుదల చేసిన జవహర్‌రోజ్‌గార్ నిధులను చేతివృత్తుల వారికి, వికలాంగులకు, చిన్న చిన్న వ్యాపారస్థులకు రుణాలు ఇస్తున్నందువల్ల ఈ పథకంవల్ల వారికి తాత్కాలిక ప్రయోజనం చేకూరుతుందని అందువల్ల ఈ నిధులను సక్రమంగా అమలుచేయాలని ఆయన కోరారు.

మునిసిపల్ చైర్మన్, కౌన్సిలర్లు దరఖాస్తు ఫారాలను ముందు తమకు కావలసిన వారికి ఇస్తున్నారనే వదంతి ఉన్నదని, ఇదే నిజమైతే ఈ పథకం దుర్వినియోగమయ్యే అవకాశమున్నదని తెలిపారు. జిల్లా కలెక్టరు అధ్యక్షతన చైర్మన్, వైస్‌చైర్మన్, కౌన్సిల్ ప్రతిపక్ష నాయకులతో ఒక కమిటీ వేసి అమలుచేస్తే పేదలకు న్యాయం జరుగుతుందని శ్రీ గోవిందరాజులు తన ప్రకటనలో తెలిపారు.

నూతనకార్యవర్గం

అనంతపురంలోని "హౌసింగ్ బోర్డు అలాట్స్" వారు తమ ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు అలాట్స్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ఈ సంఘానికి శ్రీ జి.రాధాకృష్ణయ్య అధ్యక్షుడిగా, బి.శేషన్న ఉపాధ్యక్షునిగా, పి.మల్లయ్య కార్యదర్శిగా, టి.రామ్‌శేఖర్ సహాయకార్యదర్శిగా, శ్రీ మహమ్మద్ ముక్తార్ కోశాధికారిగా, 18 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

కె.వి.రెడ్డిడైరెక్టర్ అవార్డుప్రదానోత్సవం 13కు వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 9: అశోకాప్యాన్స్ తయారీదారుల సౌజన్యంతో యువకళావాహిని నిర్వహించే కె.వి.రెడ్డి డైరెక్టర్ అవార్డు ప్రదానోత్సవం ఈ నెల 12కు బదులు 13వ తేదీన ఆర్.టి.సి క్రాస్‌రోడ్స్‌లో సంగం సినిమా ఆడిటోరియంలో జరుగుతుందని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు.

నేడే చూడండి! నేడే చూడండి!!

నేడు, రేపు రోజూ 4 ఆటలు

సుదర్శన్-35ఎంఎం ఎ/సి, హైదరాబాద్, యాదగిరి-70ఎంఎం ఎ/సి, సంతోష్‌నగర్, షాధియేటర్ ఎ/సి, హెచ్.ఎం.టి.రోడ్, 11.00, 2.00, 6.00, 9.00 సుష్మ-70ఎంఎం ఎ/సి, వనస్థలిపురం, 12.00, 3.00, 7.00, 10.00,నటరాజ్-70ఎంఎం ఎ/సి, సికిందరాబాద్ (ఉదయం 11గం.లకు) మహేశ్వరి-70ఎంఎం ఎ/సి, హైదరాబాద్ (ఉదయం 11గం.లకు) గీతా ఎ/సి, రామచంద్రాపురం, 12.15, 3.15, 7.15, 10.15, రామయ్యచిత్రమందిర్ ఎ/సి, వరంగల్, అశోక్ ఎ/సి హన్మకొండ — లక్ష్మీనరసింహా ఫిలింస్ ప్రై. లిమిటెడ్

రేసుల ఎంపికలు

హైదరాబాద్, ఫిబ్రవరి 9: శనివారం (10.2.1990) నాడు జరిగే హైదరాబాద్ రేసుల ఎంపికలు.

1 వ రేసు: 1.డ్రీమ్‌రేసర్ 2.ప్రిమ్‌సన్‌గ్లోరి
2 వ రేసు: 1.కలామారిస్ 2.ట్రాక్ బ్లేజర్
3 వ రేసు: 1.గ్రాండ్ ఎవార్డ్ 2.మాడ్ మెషిన్ 3.జంగిల్ గోల్డ్
4 వ రేసు: 1.జులు ప్రిన్స్ 2.స్పారో హాక్ 3.కంప్యుట్రాక్
5 వ రేసు: 1.తుడోర్ రాయల్ 2.రెచిక్కా 3.ఎమోరినో
6 వ రేసు: 1.న్యూజనరేషన్ 2.బేరర్ చెక్ 3.రెడ్ స్క్వేర్

డేస్ బెస్ట్: కలామారిస్

జాక్‌పాట్ : 2,3,4,5,6
ట్రిబుల్ : 4,5,6
తనాలా : 3,5,6

ఉపాధ్యాయుల క్రీడోత్సవాల జట్ల ఎంపిక వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 9: కొన్ని అనివార్య కారణాల వల్ల ఈనెల 10వ తేదీన వి.ఎం.హోం.నరూర్‌నగర్‌లో జరుగవలసిన క్రీడాకారుల ఎంపిక నిరవధికంగా వాయిదా వేసినట్లు రంగారెడ్డి జిల్లా సెంచాయతీరాజ్ టీచర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.ముకుందరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

చైనాతోస్నేహానికి అమెరికాఆసక్తి

వాషింగ్టన్, ఫిబ్రవరి 9: తియాన్మన్‌స్క్వేర్ ఊచకోత తరువాత కుంటుపడిన చైనా-అమెరికా సంబంధాల మెరుగుదలకు అమెరికాప్రభుత్వం కృషిచేస్తున్నది. సైనికపాలన క్రింద వున్న టిబెట్‌లోని పరిస్థితిని కూడా పరిశీలిస్తున్నది.

టిబెట్‌లోని సైనికపాలనని ఎత్తివేస్తారని తనకి ఏమాత్రం నమ్మకం లేదని సెనెట్ విదేశీ సంబంధాల కమిటీతో అమెరికా సహాయకార్యదర్శి లారెన్స్ ఎగ్లబర్గర్ నిన్న పేర్కొన్నారు.

కొంతకాలం మాత్రమే అక్కడ సైనిక పాల వుండటం సమంజసమని తాము అభిప్రాయపడుతున్నట్లు ఆయన అన్నారు. చైనా ప్రభుత్వానితో అనేక సందర్భాలలో తాము ఈ విషయం ప్రస్తావించినా వాళ్ళు అక్కడ ఎలాంటి మార్పులూ తీసుకురాలేదని ఎగ్లబర్గర్ పేర్కొన్నారు.

వివాదాస్పదమైన చైనా విధానాలమీద జరిగిన ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన క్లైబోర్న్‌పెల్ టిబెట్‌లోని పరిస్థితికి అమెరికా ఆందోళన గురించి బీజింగ్ ప్రభుత్వాన్ని ఎక్కువసార్లు హెచ్చరించవలసినదిగా ఎగ్లబర్గర్‌ని కోరారు.

అమెరికా జాతీయభద్రతా దళాల సలహాదారు టిబెట్‌లోని పరిస్థితిని చైనా ప్రభుత్వంతో చర్చించటానికి రెండుసార్లు రహస్యంగా బీజింగ్ సందర్శించారని ఆయన అన్నారు.

ఉన్నతస్థాయి నాయకులకు సంబంధం లేకుండానే జూన్‌లో జరిగిన హింసాకాండ, తరువాత జూలైలో ఒకసారీ, డిసెంబర్‌లో రెండోసారి చైనా పర్యటించి చర్చించినా బీజింగ్ దృక్పథంలో మార్పురాలేదని ఆయన అన్నారు.

బీజింగ్‌లోని అమెరికా రాయబారి కూడా చాలాసార్లు చైనా ప్రభుత్వానికి తెలియచేశాడని ఆయన పేర్కొన్నారు.

ఒక రిపబ్లిక్ సెనేటర్ జీన్ కాల్క్ మాట్లాడుతూ మేము అందరమూ ఒకసారి దలైలామాను కలుసుకున్నామనీ, అక్కడిపరిస్థితికి ఆందోళన చెందామని ఆయన అన్నారు.

చైనా విధానాలమీద బుష్ వైఖరికి ఈ సమావేశంలో నిరసన వ్యక్తమైంది. జూన్ సంఘటనలు తరువాత వాషింగ్టన్‌లో ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దని సభ్యులు చెప్పారు.

పోస్టాఫీస్ఎత్తివేస్తేఆందోళన:బి.జె.పి.

జోగిపేట, ఫిబ్రవరి 9: (నవవార్త) జోగిపేటలోని క్లాక్‌టవర్‌గంజ్‌లో ఉన్న సబ్‌పోస్టాఫీస్‌ను ఎత్తి వేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ పోస్టాఫీస్‌ను 1981 అక్టోబర్‌లో ప్రజలు, వ్యాపారుల విజ్ఞప్తిమేరకు అప్పటి కమ్యూనికేషన్ల డైరెక్టర్ వర్గీయ పైదులు వ్యాపారస్థుల బాధలు స్వయంగా తెలుసుకొని ఆయన పోస్టాఫీస్‌ను ప్రారంభించారు. 9 సంవత్సరాలుగా ప్రజలకు సేవచేసి ప్రజల మన్ననలను పొందిన పోస్టాఫీస్‌ను ఎత్తివేస్తే తీవ్ర ఆందోళన చేసి పోస్టల్ సూపరింటెండెంట్ ఆఫీసు ముందు ధర్నాచేస్తామని రాష్ట్ర భారతీయ జనతాయువమోర్చ కార్యవర్గ సభ్యుడు శ్రీ డి. వీరభద్రరావు, మెదక్ జిల్లా బి.జె.వై.ఎం. ఉపాధ్యక్షుడు శ్రీ డి. దుర్వాసులు సంయుక్త ప్రకటనలో హెచ్చరించారు.

ప్రజలసేవకు ఉపయోగపడే పోస్టాఫీస్‌ను వ్యాపారసంస్థగా భావించి పనిలేదని తీసివేయాలని అధికారులు యోచించడం శోచనీయమని వారన్నారు. జోగిపేటలో మూడువంతుల జనభాకు తన సేవలను అందించుచున్న ఈ పోస్టాఫీస్‌ను ఎత్తివేస్తే ఊరుకోమని ఈ పోస్టాఫీస్ ఎత్తివేయడం వలన ప్రజలు, వ్యాపారస్తులు ఒక కిలోమీటరు దూరం వెళ్లాల్సి ఉంటుందని వారు వివరించారు.

ఈ విషయంలో సంబంధిత పై అధికారులు పునఃపరిశీలించి ఎత్తివేయడం ఆలోచన చేయకుండా దినదినం పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని ప్రజల, వ్యాపారస్తుల, ఉద్యోగుల సౌకర్యార్థం మరికొన్ని పోస్టాఫీసులను అందోలు, జోగిపేటలలో ప్రారంభించాలని శ్రీ డి. వీరభద్రరావు, శ్రీ డి. దుర్వాసులు రాష్ట్ర పోస్ట్‌మాష్టర్ జనరల్‌కు, జిల్లా సూపరింటెండెంట్‌కు పంపిన విజ్ఞాపనపత్రంలో పేర్కొన్నట్లు వారు చెప్పారు.

కృత్రిమఊపిరితిత్తి ప్రాణంతీసింది!

సాల్ట్‌లేక్‌సిటీ, ఫిబ్రవరి 9: ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా కృత్రిమ ఊపిరితిత్తిని అమర్చిన యువతి నిన్న ఇక్కడ మరణించింది. ఆ యువతికి 4 రోజుల క్రితం ఊపిరితిత్తిని అమర్చారు. చివరిదశలో శరీరంలోకి ప్రాణవాయువును పంపించినా ఉపయోగం లేకుండాపోయింది. వారంరోజుల క్రితం ఊపిరితిత్తులు చెడిపోవటంతో ఆ యువతిని ఆస్పత్రిలో చేర్చారు.

నేడే చూడండి! నేడే చూడండి!!

ప్రముఖ తారలు నటించిన గొప్ప కుటుంబకథాచిత్రం

దేవి 70ఎంఎం (ఆర్.టి.సి క్రాస్‌రోడ్) రోజూ ఉదయం ఆటలు గం.10-45;	పరమేశ్వరి 35ఎంఎం (కాచిగూడా) రోజూ ఒక ఆట 10-45 గం.లు;

నేడు, రేపు రోజూ 4 ఆటలు

వెంకటేశ (నారాయణగూడా) మీరాడీలక్స్(ఖైరతాబాద్) 11-15, 2-00, 6-00, 9-00; శ్రీరమణ (అంబర్‌పేట్) 11-45, 2-45, 6-45, 9-45; 1-15, 2-00, 6-00, 9-00; నవరంగ్ (జాంబాగ్) 12-00, 2-45, 6-45, 9-45; మేనక థియేటర్ (లాల్‌దర్వాజా) 11-00, 2-00, 6-00, 9-00; కోణార్క్ (దిల్‌సుక్‌నగర్) 12-00, 3-00, 6-45, 9-45; అంజలి (సికిందరాబాద్) 10-45, 1-45, 5-45, 8-45; రామచంద్ర (మల్కాజ్‌గిరి) 11-15, 2-15, 6-15, 9-15; శ్రీదేవి (చిలకలగూడా) 12-00, 3-00, 6-45, 9-45; శోభన (బాలానగర్) 11-00, 2-00, 6-00, 9-00; జ్యోతి (రామచంద్రాపురం) 12-00, 3-00, 6-45, 9-45; సీతారామథియేటర్ (వరంగల్); సుహీల్ (వరంగల్) (రోజూ ఉదయం ఆట); శ్రీదేవి (హనుమకొండ); కిన్నెరసాని థియేటర్ (ఖమ్మం).

మె.శ్రీ రాజ్యలక్ష్మీఫిల్మ్స్(సికిందరాబాద్)వారి విడుదల

నేడే చూడండి! నేడే చూడండి!!

నేటి రాత్రి హైదరాబాద్ దూరదర్శన్ వారి "చిత్రలహరి" నందు ఈ చిత్రంలోని పాటను చూడగలరు.

నేడు, రేపు రోజూ 4 ఆటలు

సుదర్శన్ 70ఎంఎం, హైదరాబాద్, 11.15,2.00, 6.00, 9.00, రాజేశ్వర్ ఎ/సి-సికిందరాబాద్,మీరాథియోటర్ ఎ/సి ఖైరతాబాద్-11.00, 2.00, 6.00, 9.00, శ్రీ ద్వారకామాయి ఎ/సి,మల్కాజ్‌గిరిసత్యం-70ఎంఎం ఎ/సి, అమీర్‌పేట-11.45, 2.45, 6.45, 9.45,రాజధాని-70ఎంఎం ఎ/సి, దిల్‌సుఖ్‌నగర్-12.00; 2.45, 6.45, 9.45, దీపక్‌మహల్ ఎ/సి, నారాయణగూడ ఉ. 10.45గం. కాకతీయ-70ఎంఎం ఎ/సి,వరంగల్, విజయ ఎ/సి, హన్మకొండ, రాఘవమహల్-ఖమ్మం, వెంకట్రామకళామందిర్ వరంగల్ (ఉ. ఆటలు)

—దీప్తి పిక్చర్స్

వృధాను అరికట్టండి మెళుకువలనెరిగి వాడండి



దమ్ములో సిఫార్సు చేసిన మొత్తం భాస్వరం, పొటాష్‌లతో సగం లేదా మూడవ భాగం యూరియా మాత్రమే వేయండి.



మిగతా యూరియాలో సగం నాట్టిన 20-25 రోజులకు వేయండి.

మిగిలిన సగం చిరుపొట్ట దశలో అంటే 45-50 రోజులకు చల్లండి.

నత్రజని వృధా కాకుండా యూరియా వేసే సప్పుడల్లా ప్రతి 5 కిలోల యూరియాతో 1 కిలో వేపపిండిని బాగా కలిపి వాడండి.

నత్రజని పైరు పెరుగుదలకు, అధిక దిగుబడులకు కీలకమైన పోషక పదార్థం నత్రజని. ఎరువులను మెళుకువల నెరిగి వాడాలి. ఎంత ఎరువును వేస్తున్నాం అని కాదు, ఎట్లా వేస్తున్నాం అనేది ముఖ్యం.

ముఖ్యంగా వరిసాగులో వుపయోగించే నత్రజనిలో 40 శాతం మాత్రమే పైరు మొక్కలు వినియోగించుకోగల్గుతున్నాయి. మిగతా 60 శాతం నీటితో కొట్టుకొనిపోయి లేదా యితరత్రా వృధా అయిపోతుంది. అందుకే వృధాను అరికట్టండి.

మొక్కలకు దగ్గరగా పడేటట్లు వేయండి.

నీరు ఎక్కువ లేకుండా బురదగా వున్న పొలంలోనే యూరియా చల్లండి.



యూరియా చల్లిన 36-48 గంటల తర్వాత నీరు కట్టండి.



యూరియా వేసిన తరువాత కుదుళ్ళ దగ్గర వేళ్ళతో కదపండి.

నాగార్జున యూరియ

జల జల రాలే గుళికలతో
ఖచ్చితమైన తూకంలో
చూడముచ్చటైన బస్తాలలో
అన్నివేళ్ల, అన్ని వేళల
లభిస్తుంది నాగార్జున యూరియా.

NFCL

నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్

నాగార్జున హిల్స్ హైదరాబాదు-500 482.

పైరుకు పసిమి-రైతుకు కళిమి

Imageads/NFCL/89